జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 30 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 114 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాఢ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:55 AM , సూర్యాస్తమయం : 06:50 PM. దిన ఆనందాది యోగము : ధ్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL  http://www.prajajyothinews.com  Mail: prajajyothidaily@gmail.com


## వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి జనగణన

- రెండు దశల్లో నిర్వహించే అవకాశం
- అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు సెన్సస్ కమిషనర్ లేఖ
- డిసెంబరు 31 నాటికి సరిహద్దులకు తుదిగడువు

జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. దీనిని రెండు దశల్లో

మిగతా 12లో..

## హిందీ తప్పనిసరి నిర్ణయం రద్దు!

భాషా వివాదంపై వెనక్కి తగ్గిన మహారాష్ట్ర

మహారాష్ట్రలో హిందీ భాషను తప్పనిసరి చేయాలనే నిర్ణయాన్ని ప్రస్తుతానికి నిలిపివేశారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఆదివారం ఈ మేరకు ప్రకటన చేశారు. శివసేన (ఉద్ధవ్ థాకరే), రాజ్ థాకరే పార్టీ

మిగతా 2లో..



“తెలంగాణలో బీఆర్ఎస్ పోయింది కానీ, అవినీతి మాత్రం పోలేదు. అధికారం మారింది, కానీ దోపిడీ తీరు మారలేదు!”.. ఇది నిజామాబాద్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ఘాటైన వ్యాఖ్య. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, తెలంగాణను ఢిల్లీ పెద్దల ఏటీఎంగా మార్చిందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# విశ్వ వ్యాప్తంగా ఇందూరు పసుపు..

## అన్ని కేంద్రాలను ఏర్పాటు చేస్తాం

- పాకిస్తాన్ కు తగిన పాఠం చెప్పాము
- ఢిల్లీకి పెద్దలకు తెలంగాణ ఏటీఎం
- బిఆర్ఎస్ ది అవినీతి పాలన

### కిసాన్ సమ్మాన్ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా




- పసుపు పంటకు రాజధాని నిజామాబాదు
- నెరవేరిన నాలుగు దశాబ్దాల పసుపు రైతుల కల
- పసుపు బోర్డుపై ఇచ్చి మాట నిలబెట్టుకున్నాం
- ఇక్కడి వ్యక్తినే బోర్డు చైర్మన్ గా నియమించాం
- తెలంగాణలో నాణ్యమైన పసుపు పండుతుంది
- మన పసుపు పంటకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు
- బీజేపీకి ఒకసారి అవకాశం ఇవ్వండి: బండి
- జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం

నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 29: ఇక మీదట ఇందూరు పసుపు విశ్వవ్యాప్తం అవుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభించిన అనంతరం పాలిటెక్నిక్ గ్రౌండ్లో జరిగిన కిసాన్ సమ్మాన్ బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడారు. నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రధాని మోదీ గత ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారన్నారు. మోదీ మాట ఇచ్చారంటే తప్పకుండా నెరవేరుస్తామని చెప్పారు. బోర్డు ఏర్పాటుతో ఇక ఎప్పటికీ పసుపు రేటు పడిపోదని అమిత్ షా పసుపు రైతులకు భరోసా ఇచ్చారు. అలాగే పసుపు ఎగుమతుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. పసుపు బోర్డు ద్వారా మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగు పరుస్తామన్నారు. పసుపు మార్కెటింగ్, ఎగుమతు కోసం కొత్త వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మూడు నాలుగు సంవత్సరాల్లోనే నిజామాబాద్ పసుపు ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి అవుతుందని చెప్పారు. ఆర్గానిక్ పసుపు ఉత్పత్తితో పాటు మార్కెటింగ్కు కేంద్రం కృషి చేస్తోందన్నారు. భారత్ ఆర్గానిక్ కో ఆపరేటివ్ లిమిటెడ్ శాఖలు నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేస్తామన్నారు. వీటి ద్వారా పసుపు ఎగుమతులు పెంచుతామని అమిత్ షా పేర్కొన్నారు. ఉరి, పుల్వామా, పహల్గామ్ దాడులకు దీటైన బదులు ఇచ్చామని అమిత్ షా తెలిపారు. పదేళ్లలో మూడు సార్లు పాకిస్తాన్ పై భారత్ దాడి చేసిందని చెప్పారు. సర్జికల్ స్ట్రైక్, ఎయిర్ స్ట్రైక్ చేశామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్తాన్ గడ్డపైకి వెళ్లివారిపై దాడి చేశామన్నారు. పాకిస్తాన్లోని ఉగ్రవాదుల హెడ్ క్వార్టర్లను భారత సైన్యం ధ్వంసం చేసిందన్నారు.

మిగతా 2 లో..

## ఇన్వెంట్ ఇన్ తెలంగాణ

### ‘మేకిన్ ఇండియా’ కాదు..

- ఇన్నోవేషన్ హబ్ గా మార్చేందుకు చర్యలు
- ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ కేంద్రాలుగా ప్రత్యేక జోన్లు
- మా ఆలోచనలు భవిష్యత్తు తరాల కోసం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖమంత్రి శ్రీధర్ బాబు




మేకిన్ ఇండియా’ కాదు... ‘ఇన్వెంట్ ఇన్ తెలంగాణ’ అన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వ నినాదం, లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోంది. తెలంగాణను ఇన్నోవేషన్ హబ్ గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. హైటెక్స్ లో ‘ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ ఆప్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్ టీసీసీఐ)’ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ‘ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఎక్స్ పో(ఐఐటీఈఎక్స్) %-% 2025’ ముగింపు వేడుకలకు మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ‘ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో తెలంగాణ ఇండెక్స్ ఆఫ్ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ కంపౌండ్ మంత్లీ గ్రోత్ రేటు 2.9 శాతం. అదే సమయంలో జాతీయ సగటు 0.52 శాతం మాత్రమే. జాతీయ సగటు కన్నా 6 రేట్లు తెలంగాణలో అధికంగా నమోదయింది. 2024-25లో ఇండస్ట్రియల్ గ్రాస్ స్టేట్ వాల్యూ యాడెడ్ రూ.2.77 లక్షల కోట్లకు చేరింది. ఇంధన వినియోగంలో 15.6 శాతం, జీఎస్టీ వసూళ్లలో 9.8, పే రోల్ ఎన్ రోల్ మెంట్స్ లో 13.9 శాతం వృద్ధి రేటు నమోదైనట్లు’ మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వివరించారు. ‘తెలంగాణ నుంచి పరిశ్రమలు తరలిపోతున్నాయంటూ కొందరూ దుష్ప్రచారం చేస్తున్నారు. ఏడాదిన్నర కాలంలో తమ ప్రభుత్వం రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తెలంగాణకు తీసుకొచ్చింది. ఒక్క లైఫ్ సైన్సెస్ రంగంలోనే రూ.40వేల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. కొత్తగా 150 కొత్త ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి. 51వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో 1.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ , ఏఐ సిటీ, లైఫ్ సైన్సెస్ సిటీ, గ్రీన్ ఇండస్ట్రియల్ కారిడార్స్ డెవలప్ చేస్తున్నాం. పారిశ్రామికాభివృద్ధి వికేంద్రీకరణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

మిగతా 2 లో..

## వైద్య విద్యార్థుల జీతం 15 శాతం పెంపు

- వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు జారీ
- ప్రభుత్వంతో జూనియర్ డాక్టర్ల చర్చలు సఫలం

ఉద్యోగులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖలో పని చేస్తున్న వారికి భారీగా వేతనాలు పెంచేసింది. 15 శాతం మేర జీతాలు పెంచుతూ ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

మిగతా 12 లో..



## ఉత్తరాఖండ్‌లో కుండపోత

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు
యాత్ర నిలిపివేత, పలు మార్గాలు మూసివేత

దేవభూమి ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానల కారణంగా జనజీవనం స్తంభించింది. ఈ నేపథ్యంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని చార్‌ధామ్ యాత్రను 24 గంటల పాటు తాత్కాలికంగా

మిగతా 12 లో..

## జొన్న బిస్కెట్లు లండన్ వరకు ఎగుమతి

భద్రాద్రి ఆదివాసి మహిళలకు ప్రధాని అభినందన..!
దేశంలో 64% మందికి పైగా సామాజిక భద్రత
ట్రాకోమా రహిత దేశంగా భారత్
మన్‌కీబాత్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్న తెలంగాణలోని భద్రాచలం ప్రాంత మహిళలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు.

మిగతా 12 లో..



## ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడి

### 477 డ్రోన్లు, డెకాయ్‌లు, 60 క్షిపణులతో దాడులు

ధ్వంసమైన ఎఫ్-16 యుద్ధ విమానం

ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడి జరిపింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ చరిత్రలోనే ఇది అతిపెద్ద దాడి అని అధికారులు తెలిపారు. 477 డ్రోన్లు, డెకాయ్‌లు, 60 క్షిపణులతో రష్యా విరుచుకుపడినట్టు చెప్పారు. అయితే వాటిలో చాలావాటిని కూల్చివేశామని తెలిపారు. ఇంత భారీ వైమానిక దాడి ఎప్పుడూ జరగలేదని ఉక్రెయిన్ వైమానిక దళ కమ్యూనికేషన్స్ హెడ్ యూరీ ఇన్నాట్ తెలిపారు. ఇస్తాంబుల్‌లో జరిగే ముఖాముఖీ శాంతి చర్చలకు రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించిన మరునాడే ఈ భారీ దాడి జరగడం గమనార్హం. తాజా దాడుల నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ అమెరికా మద్దతు, సహాయాన్ని కోరారు. ‘దురాక్రమణదారుడిపై ఒత్తిడి అవసరం. అలాగే రక్షణ కూడా అవసరం’ అని ఎక్స్‌లో పేర్కొన్నారు. మరోవైపు డొనాల్డ్ ట్రంప్ హమాస్‌తో ఒప్పందం కుదుర్చుకోమని ఇజ్రాయెల్ ను కోరారు. యుద్ధాన్ని ముగించి, సంధి కుదుర్చుకోవాలని అన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ట్రూత్‌లో పోస్ట్ పెట్టారు. గాజాలో ఒప్పందం చేసుకోండని, బందీలను వెనక్కి తీసుకురండని పేర్కొన్నారు. అయితే ట్రంప్ ఇప్పటికే కాల్పుల విరమణ ఒప్పందాన్ని ప్రతిపాదించారు. దాన్ని ఇప్పుడు ఆమోదించాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై ఆయన ఒత్తిడి తెచ్చినట్లైంది. అయితే గాజాలో వచ్చేవారం సంధి కుదురుతుందని తొలుత ట్రంప్ ప్రకటించారు. అక్కడికి కొన్ని గంటల్లోనే మరోసారి సోషల్ మీడియాలో ఒప్పందం కుదుర్చుకోమని పోస్ట్ పెట్టారు. అదే సమయంలో నెతన్యాహుపై కేసులను వదిలేయాలని ఇజ్రాయెల్ ప్రాసిక్యూటర్లను అభ్యర్థించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ పోస్టును పెట్టడం విశేషం. గత బుధవారం ట్రంప్, సోషల్ మీడియాలో స్పందిస్తూ ఇజ్రాయెల్ ప్రధానిపై కేసులు కేవలం వేధింపులు అనే అర్థం వచ్చేట్లు పోస్టు పెట్టారు. అక్టోబర్ 7వ తేదీ హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసి వందల మందిని హత్య చేసింది. 251 మందిని బందీలుగా పట్టుకుపోయింది. వీరిలో కొందరు ప్రాణాలు కోల్పోయారు. 49 మంది ఇప్పటికీ హమాస్ చెరలోనే ఉన్నట్లు సమాచారం.

## పూరీలో భారీ తొక్కిసలాట..

- ముగ్గురు దుర్మరణం
- 50 మందికి పైగా గాయాలు
- పూరీ కలెక్టర్, ఎస్పీలపై వేటు
- రూ.25 లక్షల నష్టపరిహారం



ఒడిశాలోని పూరీ జగన్నాథుని రథయాత్రలో విషాదం నెలకొంది. ఆదివారం తెల్లవారుజామున 4:30 గంటల ప్రాంతంలో శ్రీ గుండిచా ఆలయం ముందు భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకోవడానికి తరలిరావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు మరణించగా, 10 మందికి పైగా గాయపడినట్లు సమాచారం. గాయపడిన వారిని

మిగతా 12 లో..

## ఆధార్ అథెంటికేషన్ తప్పనిసరి

తత్కాల్ టికెట్ల బుకింగ్‌పై నిబంధనలు
రైల్వే మంత్రిత్వశాఖ కీలక నిర్ణయం
జులై 1 నుంచి నిబంధనలు అమల్లోకి
8గంటల ముందుగానే చార్ట్ సిద్ధం



దేశంలో ప్రతిరోజూ కోటి మంది వరకు రైళ్లలో ప్రయాణిస్తుంటారు. వీరిలో చాలా మంది రిజర్వేషన్లు చేసుకుని ఏ ఇబ్బంది లేకుండా జర్నీ చేయాలనుకుంటారు. .

మిగతా 2 లో..

# సంపాదకీయం

## శాస్త్రీయంగా ఆలోచించాలి

ధర్మో రక్షతి రక్షితః..ఇది భారతీయ సనాతన ధర్మం చెబుతోంది. ధర్మాన్ని మనం కాపాడితే అది మనలను రక్షిస్తుంది. అలాగే ప్రకృతిని మనం కాపాడుకుంటేనే మనకు మనుగడ ఉంటుంది. భారతీయ సనాతన ధర్మం అంతా ప్రకృతిని పూజించడం, జీవ వైవిధ్యం గురించి వివరించడం జరిగింది. గాలి,నీరు, భూమి, ఆకాశం, అగ్ని అని పంచభూతాలను పూజించాలన్నది అందుకే. అంటే ఇవి మనిషి మనుగడకు తోడ్పడుతాయి కనుక వాటిపట్ల మనం కృతజ్ఞతగా ఉండాలని భారతీయ సంస్కృతి చెబుతోంది. అంటే పూజించడమనే కాదు..రక్షించడం..కాపాడుకోవడం అన్న పరమార్థం ఉంది. చెట్టును, పుట్టను పూజించడం వెనక ఉన్న మర్మం కూడా ఇదే. జీవవైవిధ్యం అనగా భూమిపైగల వివిధ రకాల జీవజాతులను రక్షించుకోవడం. జీవవైవిధ్యం కానాడుకుంటేనే భవిష్యత్ తరాలకు అపారమైన విలువ కలిగిన ఆస్తిని కాపాడిన వారం అవుతాం. అందుకు ప్రధానంగా పంచభూతాలను రక్షించడం అలవాటు చేసుకోవాలి. ప్రకృతి విధ్వంసం మొదలైన తరవాతనే మానవాళికి ముప్పు ఏర్పడిందని గుర్తించాలి. కరోనాలాంటి వైరస్‌లు వచ్చినా తట్టుకునే స్థితిలో మనం లేమంటే..అందుకు మనం ప్రకృతిని నాశనం చేయడమేని తెలుసుకోవాలి. మానవ తప్పిదాల కారణంగా లేదా విధ్వంసం కారణంగా జీవజాతుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయి జీవవైవిధ్యం నశించిపోతోంది. జీవవైవిధ్యం ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, జీవవైవిధ్యంపై ప్రజలలో అవగాహనను పెంచటానికి ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా మే22 న 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని' జరుపు కోవాలని నిర్ణయించింది. మనం పూజా పునస్కారాలతో మన ప్రకృతిని కాపాడుకునే ప్రయత్నం చేశాం. దీనిని తరవాతి తరం వారు ఈ పూజలేంటని విస్మరిస్తూ వచ్చారు. అంటే మనకు జీవనాధారంగా ఉన్న ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతూ వస్తున్నాం. భారతీయ సంస్కృతిలో జీవవైవిధ్యాన్ని పూజించటం, దైవస్వరూపంగా భావించటం గొప్పవిషయం. అందులో భాగంగానే చెట్లు,చేమ, పశుపక్ష్యాదులను పూజించటం జరుగుతోంది. జీవవైవిధ్యంలోని జీవజాతులు వివిధ రకాల సేవలను, ప్రయోజనాలను మానవ జాతికి, పర్యావరణానికి అందిస్తాయి. ఉదాహరణకు మానవులు, ఇతర జీవజాతుల జీవనక్రియలో భూమిపై విడుదల అయ్యే వ్యర్థ పదార్థాలను భూమిలోని సూక్ష్మజీవులు కృశింపచేసి భూమిని సారవంతం చేయుటలో కీలకపాత్ర పోషిస్తాయి. ఈ పర్యావరణ సేవలను కేవలం సూక్ష్మజీవులు మాత్రమే నిర్వహించ గలవు. జామకాయ, ఆపిల్, ఉసిరి, కూరగాయలు వంటివి ఆహారంగా పనికి వస్తాయి. అదేవిధంగా వేప, తులసి మొదలగువాటిని ఔషధాలుగా ఉపయోగపడుతున్నాయి. వివిధ జీవజాతులు ఒక నిర్దిష్టమైన పనికి లేదా పర్యావరణ సేవలకు ఉపయోగపడతాయి. అదేవిధంగా కొన్ని నిర్దిష్టమైన జంతువులు మాత్రమే మానవులు ఆహారంగా తినటానికి అనువైనవి. ఉదాహరణకు కోడిమాంసం, గొర్రె, పొట్టేలు మాంసం, జలచరాలు అయిన చేపలు మొదలగునవి తినటానికి అనువైనవి. ఇవి ఆరోగ్యానికి మంచిది. మానవ ఆహారం 80 శాతానికి పైగా మొక్కల ద్వారా అందుతోంది. ఆవు పాల ఉత్పత్తులు మానవ ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. ఆయుర్వేద వైద్య విధానంలో ఆవుపాల ఉత్పత్తులకు విశిష్ట స్థానం కలదు. ముఖ్యంగా చిన్న పిల్లలకి ఆవుపాలు ఎంతో మేలుచేస్తాయి. ఆవు నెయ్యి మెరుగైన జీర్ణక్రియ, రోగనిరోధక శక్తిని పెంచటమే కాక ముఖ్యమైన విటమిన్లను కలిగి ఉంటుంది. ఆవు పాల ఉత్పత్తుల ను హిందూమత పూజా కార్యక్రమాలలో, శుభ కార్యక్రమాలలో విరివిగా వాడడానికి కారణం ఇదే. భారతీయ సంస్కృతిలో ఆవు ఒక భాగం. ఆవు జీవవైవిధ్యంలో అత్యంత ప్రయోజనకరమైన జంతువు. ఆవు పాలే కాదు దాని పేడ, మూత్రం కూడా ప్రకృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. జీవవైవిధ్యంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న ఆవును చంపి మాంసాహారంగా తీసుకోవడం వల్ల మన ప్రకృతిని మనమే ధ్వంసం చేస్తున్నాం. ఆవును పూజించాలన్న ఓ బృహత్తర కార్యక్రమం వెనక కేవలం జీవవైవిధ్య పాత్ర ఉందని చెప్పాలి. ఈ క్రమంలో పశుమాంసానికి అలావాటు పడడం వల్ల వాటి ఉత్పత్తి తగ్గిపోతోంది. పాలు ఇచ్చే సాధు జంతువులు అయిన గేదె,ఆవులు సంఖ్య తగ్గిపోవటం వలన డిమాండ్‌కు తగినవిధంగా పాల ఉత్పత్తి ఉండటం లేదు. జీవవైవిధ్యం నశిస్తే మానవ జాతి కూడా నశిస్తుంది. పర్యావరణ సేవలు, ఆరోగ్య ప్రయోజనాలు, గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్న పశువులను మాంసంగా వినియోగించరాదన్న డిమాండ్ వెనక ఉన్న పరామర్థాన్ని గుర్తించాలి. గోవును పూజించాలన్న పూర్వీకుల ఆచారం వెనక ఎంతటి పరిశోధన ఉందో గమరనించాలి. మాంసాహారం తప్పు కాదు. కానీ సమాజానికి అత్యంత అవసరమైన జంతువులను తినడం సరైనది కాదు. ప్రజలు జీవవైవిధ్యానికి ఏది ముఖ్యమో, ఆహారానికి ఏది అవసరమో శాస్త్రీయంగా ఆలోచించాలి. జీవవైవిధ్యం మనుగడ సాగించగలదు. తద్వారా మానవాళి భూమిపై ఆనందంగా జీవనం కొనసాగించగలదు. జీవవైవిధ్య విధ్వంసం వల్లనే కరోనా వైరస్, సార్స్, ఎబోలా వంటి వ్యాధులు జంతువుల నుంచి మానవులకు సంక్రమిస్తున్నాయి. జీవవైవిధ్యం కోల్పోతే లేదా విధ్వంసానికి గురయితే మానవులు ఆరోగ్యంతో సహా అన్నింటినీ కోల్పోతారు. కాబట్టి, జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలి. ప్రకృతి వనరులను కేవలం పారిశ్రామిక అవసరాలు తీర్చే వ్యాపార వస్తువులుగా చూడరాదు. మానవుని అనాలోచిత చర్యల వల్ల వాతావరణంలో కలుగుతున్న మార్పులు తోడయి, భూమ్మీద నివశిస్తున్న కోట్లాది జీవరాశుల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ప్రకృతి వనరులను విచ్చలవిడిగా వినియోగించుకుంటూ, కలుషితాలను తిరిగి ప్రకృతిలోకి విడుదలచేయటం జరుగుతున్నది. నిత్యం పెద్దయెత్తున్న వెదజల్లబడుతున్న కలుషితాలు, విడుదలవుతున్న కర్బన ఉద్గారాల వల్ల భూవాతావరణం గతంలో ఎన్నడూ లేనంతగా వేడెక్కుతుంది. పెరుగుతున్న భూతాపం, భూమ్మీద నివశిస్తున్న సకల జీవరాశుల మనుగడను తీవ్ర సంక్షోభానికి గురి చేస్తుంది. అందుకే మానవ మనుగడలో అత్యంత కీలకమైన పాత్రను పోషించిన జీవరాశలను రక్షించు కోవాల్సిన భాద్యత సమస్త మానవాళిపైన ఉంది. అభివృద్ధి పేరుతో మానవుడు సాగిస్తున్న పర్యావరణ వినాశకర కార్యక్రమాల వల్ల జీవవైవిధ్యం అత్యంత వేగంగా విధ్వంసానికి గురవుతున్నది. దీనికి మనమే రక్షకులుగా నిలవాలి. పర్యావరణాన్ని కాపాడాలి. ప్రకృతిని రక్షించుకోవాలి. అప్పుడే మానవమనుగడ సాగుతుంది.



# విశ్వ వ్యాప్తంగా ఇందూరు పసుపు..

మొదటిపేజీ తరువాయి..

అంతేకాకుండా కీలక టెర్రరిస్టులను మట్టుబెట్టిందని పేర్కొన్నారు. కానీ రాహుల్ గాంధీ బాబా ఆధారాలు అడుగుతున్నారన్నారు. పాకిస్తాన్ మాట రాహుల్ గాంధీ నోట వస్తోందన్నారు. మరోపక్క దేశంలో 2026 వరకు నక్సలిజాన్ని అంతం చేస్తామని అమిత్ షా స్పష్టం చేశారు. దశాబ్దాలుగా నక్సలిజం గిరిజన ప్రాంతల్లో అడ్డుకుంటోందన్నారు. మావోయిస్టులను అంతం చేయాలా వద్దా మీరే చెప్పండి అని ప్రేక్షకులను అడిగారు. మావోయిస్టులు వెంటనే హత్యాకాండ విడిచి తక్షణం లొంగిపోవాలని, ప్రజలలో కలిసి పని చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో ఎంతో అవినీతి జరిగిందని అమిత్ షా అన్నారు. ధరణి, కాళేశ్వరం, సింగరేణి నియామకాలు, టీఎస్పీఎస్సీ పేరిట కోట్లు కొల్లగొట్టిందని ఆరోపించారు. బీఆర్ఎస్ అవినీతి వద్దనుకొని ప్రజలు కాంగ్రెస్కు అధికారం అప్పగించారన్నారు. కానీ రేవంత్రెడ్డి ప్రభుత్వం బీఆర్ ఎస్ అవినీతిపై ఒక్క కేసు కూడా నమోదు చేయడం లేదన్నారు.



ప్రస్తుతం రేవంత్ సర్కారు కూడా అవినీతి మయంగా మారిందని విమర్శించారు. గతంలో తెలంగాణ బీఆర్ఎస్ కు ఏటీఎంగా ఉండేదని, ఇప్పుడు కాంగ్రెస్ ఢిల్లీకి ఏటీఎంగా మారిందన్నారు. రాష్ట్రంలో అధికారం మారినా అవినీతి మారలేదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని అన్నారు. ఈ కార్యమంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, ఎంపీలు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యేలు దంపాల్ సూర్య నారాయణ, రాకేష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని 8 రోజుల విదేశీ పర్యటన

### బ్రెజిల్ బ్రిక్స్ సదస్సులో పాల్గొనే అవకాశం

ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్నారు. ముందుగా బ్రెజిల్ లో జరిగే బ్రిక్స్ సమావేశంలో పాల్గొంటారు. ఆ తర్వాత మోదీ ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, నమీబియా దేశాల్లో పర్యటించనున్నారని విదేశాంగ శాఖ వెల్లడించింది. మొదటగా జూలై 2, 3వ తేదీల్లో ఆఫ్రికా దేశం ఘనా వెళ్తారు. ఆ దేశంలో ప్రధాని మోదీ మొట్టమొదటి సారిగా పర్యటించనున్నారు. కాగా, భారత్ ప్రధాని అక్కడ పర్యటించడం దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. ఘనా నుంచి ట్రినిడాడ్ అండ్ టొబాగోకు వెళ్తారు. అక్కడ జూలై 3, 4వ తేదీల్లో పర్యటించనున్నారు. 1999 తర్వాత భారత ప్రధాని ఒకరు అక్కడికెళ్లడం ఇదే మొదటిసారి. అనంతరం, జూలై 4, 5వ తేదీల్లో అర్జెంటినా వెళ్తారు. జూలై 5 నుంచి 8 వరకు జరిగే 17వ బ్రిక్స్ సమిట్‌లో పాల్గొంటారు. చివరగా ప్రధాని మోదీ నమీబియా చేరుకుంటారు. నరేంద్ర మోడీ నమీబియాలో పర్యటించే మూడో భారత ప్రధాని గా నిలువనున్నారు. మొత్తంగా ప్రధాని మంత్రి తన విదేశాంగ విధానంలో భాగంగా పలు దేశాల్లో పర్యటిస్తున్నారు. రీసెంట్ గా ప్రధాని మంత్రి జీ 7 సమావేశాల్లో భాగంగా కెనడా దేశానికి వెళ్లారు. అంతకు ముందు సైప్రస్ తో పాటు క్రొయేషియా దేశాలకు వెళ్లారు. మొత్తంగా ప్రధాని మంత్రి తన 11 యేళ్ల పాలనలో మన దేశ ప్రధాన మంత్రులు ఎవరు పర్యటించని ప్రదేశాలకు వెళ్లారు. దీంతో ఆయా దేశాలతో ద్వైపాక్షిక అంశాలకు సంబంధించిన అంశాలపై ఒప్పందాలను కుదుర్చుకున్నారు. అంతేకాదు పలు దేశాలతో చేసుకున్న ఒప్పందాల్లో వాణిజ్యంతో పాటు ఇరు దేశాల్లో నేరస్తుతల అప్పగింత కూడా ఉంది. ఇప్పటికే అమెరికాతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా 26/11 ముంబై ఉగ్రవాద దాడి సూత్రధారి తహవూర్ రాణాను మన దేశానికి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే కదా. త్వరలో మోహుల్ చోక్సీ తో పాటు నీరవ్ మోడీ, విజయ్ మాల్యా లను మన దేశానికి రప్పించే భాగంగా చర్చలు నడుస్తున్నాయి. ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్నారు. ముందుగా బ్రెజిల్ లో జరిగే బ్రిక్స్ సమావేశంలో పాల్గొంటారు. ఆ తర్వాత మోదీ ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, నమీబియా దేశాల్లో పర్యటించనున్నారని విదేశాంగ శాఖ వెల్లడించింది. మొదటగా జూలై 2, 3వ తేదీల్లో ఆఫ్రికా దేశం ఘనా వెళ్తారు. ఆ దేశంలో ప్రధాని మోదీ మొట్టమొదటి సారిగా పర్యటించనున్నారు. కాగా, భారత్ ప్రధాని అక్కడ పర్యటించడం దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. ఘనా నుంచి ట్రినిడాడ్ అండ్ టొబాగోకు వెళ్తారు. అక్కడ జూలై 3, 4వ తేదీల్లో పర్యటించనున్నారు. 1999 తర్వాత భారత ప్రధాని ఒకరు అక్కడికెళ్లడం ఇదే మొదటిసారి. అనంతరం, జూలై 4, 5వ తేదీల్లో అర్జెంటినా వెళ్తారు. జూలై 5 నుంచి 8 వరకు జరిగే 17వ బ్రిక్స్ సమిట్‌లో పాల్గొంటారు. చివరగా ప్రధాని మోదీ నమీబియా చేరుకుంటారు. నరేంద్ర మోడీ నమీబియాలో పర్యటించే మూడో భారత ప్రధాని గా నిలువనున్నారు. మొత్తంగా ప్రధాని మంత్రి తన విదేశాంగ విధానంలో భాగంగా పలు దేశాల్లో పర్యటిస్తున్నారు. రీసెంట్ గా ప్రధాని మంత్రి జీ 7 సమావేశాల్లో భాగంగా కెనడా దేశానికి వెళ్లారు. అంతకు ముందు సైప్రస్ తో పాటు క్రొయేషియా దేశాలకు వెళ్లారు. మొత్తంగా ప్రధాని మంత్రి తన 11 యేళ్ల పాలనలో మన దేశ ప్రధాన మంత్రులు ఎవరు పర్యటించని ప్రదేశాలకు వెళ్లారు. దీంతో ఆయా దేశాలతో ద్వైపాక్షిక అంశాలకు సంబంధించిన అంశాలపై ఒప్పందాలను కుదుర్చుకున్నారు. అంతేకాదు పలు దేశాలతో చేసుకున్న ఒప్పందాల్లో వాణిజ్యంతో పాటు ఇరు దేశాల్లో నేరస్తుతల అప్పగింత కూడా ఉంది. ఇప్పటికే అమెరికాతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా 26/11 ముంబై ఉగ్రవాద దాడి సూత్రధారి తహవూర్ రాణాను మన దేశానికి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే కదా.

# వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి జనగణన

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించనున్నారు. తొలిదశలో ఇళ్ల జాబితా, వాటి స్థితి, ఆస్తులు, సౌకర్యాలు వంటి వివరాలను సేకరిస్తారు. మలి దశలో జనాభా లెక్కలతో పాటు వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులు, సంస్కృతి, సంప్రదాయాలు సహా ఇతర వివరాలను సేకరిస్తారు. తొలిదశ 2026, ఏప్రిల్ 1న ప్రారంభం కానుండగా, రెండో దశ 2027, ఫిబ్రవరి 1న మొదలవనుంది. తొలిదశకు ముందే సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్ల నియామకంతోపాటు వారికి పని కేటాయింపు ప్రక్రియ కూడా పూర్తి చేయనున్నారు. ఈ మేరకు జన గణన విభాగం కమిషనర్, రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ పేర్కొన్నారు. ఆయా వివరాలతో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు లేఖ రాశారు. ఈ ప్రక్రియకు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు సహకరించాలని కోరారు. జన గణనతోపాటే కుల గణను కూడా చేపట్టనున్నట్టు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో దానిని కూడా మలిదశలో చేపట్టనున్నారు. కాగా, దేశంలో జనగణన చేపట్టడం ఇది 16వ సారి అయితే, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చేపడుతున్న 8వ జనగణనగా మృత్యుంజయ్ కుమార్ పేర్కొన్నారు. మొత్తం ప్రక్రియను మొబైల్ అప్లికేషన్ ద్వారా డిజిటల్ విధానంలో చేపట్టనున్నారు. జిల్లాలు, తాలూకాలు, పోలీసు స్టేషన్ల సరిహద్దుల నిర్ణయాన్ని ఈ ఏడాది డిసెంబరు 31 నాటికి ముగించాలని మృత్యుంజయ్ కుమార్ సూచించారు. డిసెంబరు 31నాటికి ఉన్న సరిహద్దులను జన గణనకు ప్రామాణికంగా తీసుకుంటామని వివరించారు. గ్రామాలు, పట్టణాలను ఏకరీతి గణన బ్లాకులా విభజించనున్నట్టు తెలిపారు. ఒక్కొక్క బ్లాకుకు ఒక ఎన్యూమరేటర్‌ను నియమించనున్నట్టు పేర్కొన్నారు.

# హిందీ తప్పనిసరి నిర్ణయం రద్దు!

మొదటిపేజీ తరువాయి..

ఎంఎన్ఎస్ జూలై 5న ఒకటవ తరగతి నుంచి హిందీని తప్పనిసరి చేయడాన్ని వ్యతిరేకిస్తూ భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. ఇంతలో మహారాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని రద్దు చేయాలని నిర్ణయించింది. మహారాష్ట్ర మంత్రివర్గంలోని శివసేన మంత్రులు గులబ్‌రావ్ పాటిల్, శంభురాజ్ దేశాయ్, దాదా భూసే హిందీ భాషను తప్పనిసరి చేయడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దీంతో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్టే ప్రకటించారు. త్రిసూత్రి భాషపై కమిటీ నివేదికను సిద్ధం చేస్తుందని, అప్పటి వరకు దానిని నిలిపివేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాజ్ ఠాక్రే, ఉద్ధవ్ ఠాక్రేలతో పాటు అధికార శివసేన నుండి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌పై ఒత్తిడి పెరుగుతోంది. దీని తరువాత, హిందీ భాషా వివాదంపై స్టే విధిస్తామని సీఎం ఫడ్నవీస్ శివసేన మంత్రులకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఫడ్నవీస్ విలేకరుల సమావేశం నిర్వహించి తప్పనిసరి హిందీ భాషపై స్టే విధిస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై ఒక కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యను నిర్ణయిస్తామని ప్రకటించారు. ఆ తర్వాత మూడు భాషా సూత్రాన్ని అమలు చేస్తామని తెలిపారు.హిందీ భాషా అంశాన్ని అమలు చేయాలనే నిర్ణయంపై చర్చించడానికి ఆదివారం ప్రత్యేక కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివరణాత్మక చర్చ తర్వాత, మూడు భాషా సూత్రం కింద హిందీ భాషను చేర్చడానికి సంబంధించిన రెండు %+=% లను ప్రభుత్వం రద్దు చేసింది. దేవేంద్ర ఫడ్నవీస్ విలేకరుల సమావేశంలో ఈ సమాచారాన్ని అందించారు.

కేబినెట్ సమావేశం తర్వాత దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ, మూడు భాషల సూత్రాలకు సంబంధించి, ఏ తరగతి నుండి మూడవ భాషను అమలు చేయాలి? దీన్ని ఎలా చేయాలి? పిల్లలకు ఏ ఎంపిక ఇవ్వాలి? దీనిపై నిర్ణయం తీసుకోవడానికి, రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ నరేంద్ర జాదవ్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేస్తుంది. నరేంద్ర జాదవ్ వైస్ ఛాన్సలర్, ఆయన ప్రణాళికా సంఘం సభ్యుడు. ఆయనను విద్యావేత్తగా మాకు తెలుసు. అందువల్ల, ఆయన నాయకత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేస్తారు. అందులో మరికొంత మంది సభ్యులు ఉంటారు. వారి పేర్లను కూడా త్వరలో ప్రకటిస్తామని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తెలిపారు.

# ఆధార్ అథెంటికేషన్ తప్పనిసరి

మొదటిపేజీ తరువాయి..

ఎందుకంటే రిజర్వ్ చేసుకున్న కోచ్‌లో ప్రయాణం చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. ఇందుకోసం ప్రయాణికులు కొన్ని రోజులు ముందుగానే ప్లాన్ చేసుకుని టిక్కెట్‌ను బుక్ చేసుకుంటారు. ప్రజలు రైల్వే టికెట్ కౌంటర్ల నుంచి నేరుగా ఆన్‌లైన్‌లో ఇంట్లో కూర్చుని టిక్కెట్‌లను బుక్ చేసుకోవచ్చు. అయితే జులై 1 నుంచి ఐఆర్‌సీటీసీ టికెట్ బుకింగ్ రూల్స్ మారుతున్నాయి. మనం అకస్మాత్తుగా ప్రయాణం చేయాల్సి వచ్చినప్పుడు, తత్కాల్ టిక్కెట్‌లను బుక్ చేసుకుంటారు. భారతీయ రైల్వే తత్కాల్ టికెట్ బుకింగ్‌కు సంబంధించి నిబంధనలను మార్చుతోంది. జూలై 1 నుంచి ఇంతకుముందులా ఈ వ్యక్తులు తత్కాల్ టిక్కెట్‌లను బుక్ చేసుకునే అవకాశం ఉండదు.




# 2027లోగా పోలవరం పూర్తి

మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ధ్వంసమైందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను వైసీపీ ప్రభుత్వం పక్కదారి పట్టించిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో వ్యవస్థలను గాడిలో పెడుతూ, టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పనితీరు బాలా లేకుంటే ఉపేక్షించేది లేదని.. ఇక వాళ్లకు గుడ్‌బై చెప్పాల్సి వస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఎన్ని సమస్యలు ఎదురైనా నిలదొక్కుకున్నామని.. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నారు. మళ్లీ తాయు అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తామని సీఎం అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం రాష్ట్ర సుపరిపాలనలో తొలి అడుగు వేశామని సీఎం అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ.. వారి సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. చేసిన పనిని ప్రజలకు చెప్పడం ముఖ్యమని.. భవిష్యత్తులో ఏం చేస్తామో కూడా ప్రజలకు స్పష్టంగా వివరించాలని చంద్రబాబు అన్నారు. కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. అందులో భాగంగానే బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు రూ.15వేల నిధులు కేటాయించారని తెలిపారు. పోలవంతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులకు కేంద్రం నిధులు కేటాయించిందని తెలిపారు. ఈ క్రమంలోనే ఏడాదిన్నరలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. 2027 లోగానే ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌కు కూడా కేంద్రం రూ.11,400 కోట్లు మంజూరు చేసిందని చంద్రబాబు తెలిపారు. తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి గైర్హాజరైన 15 మంది ఎమ్మెల్యేలు విదేశాల్లో ఉండటంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గాల్లో ప్రజలకు దూరంగా ఉండటం సరికాదని సమావేశం ముగింపు సందర్భంగా గట్టిగా హెచ్చరించారు. ఆహ్వానితుల్లో 56మంది గైర్హాజరయ్యారని సీఎం అసహనం వ్యక్తం చేశారు. ఉదయం ఎంత మంది వచ్చారు, సంతకాలు పెట్టి ఎంత మంది వెళ్లిపోయారు, సమావేశం చివరి వరకూ




ఎంత మంది ఉన్నారో అందరి లెక్కలు తన వద్ద ఉన్నాయన్నారు. ప్రజలతో మమేకమైతేనే భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. గైర్హాజరుకు కారణాలు అడిగితే కొందరు విదేశీ పర్యటనలు అన్నారు, ఇంకొంతమంది దైవ దర్శనాలు అని సమాధానం ఇచ్చారని నేతల గైర్హాజరుపై చంద్రబాబు చురకలు అంటించారు. పార్టీ కార్యక్రమాలకంటే ఇతరత్రా ఎక్కువయ్యాయా అని నిలదీశారు. దేవాలయ సందర్శనలు మరో రోజు పెట్టుకోవచ్చు కదా అని అభిప్రాయపడ్డారు. తరచూ విదేశీ పర్యటనలు పెట్టుకునేవారు ఇక ఫారిన్‌లోనే ఉండటం మంచిదని హితవు పలికారు. తానా, ఆటాలకు టిక్కెట్లు బుక్ చేసుకున్న వారి జాబితా కూడా తన వద్ద ఉందని నేతలతో సీఎం అన్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన తెలుగుదేశం విస్తృత స్థాయి సమావేశం సాయంత్రం 6.30 గంటల వరకు కొనసాగింది.

# ఇన్వెంట్ ఇన్ తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

అవుటర్ రింగ్ రోడ్డు లోపల టెక్నాలజీ, సర్వీసెస్ జోన్, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య మ్యానుఫాక్చరింగ్ జోన్, ఆర్ఆర్ఆర్ బయట వ్యవసాయ, గ్రామీణ ఇన్నోవేషన్ జోన్ ను ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నాం' అని శ్రీధర్ బాబు చెప్పారు. 'మేం అయిదేళ్ల కోసం ప్రణాళికలు రూపొందించడం లేదు. రాబోయే తరాల కోసం ఆలోచిస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2035 నాటికి ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ దిశగానే అడుగులు వేస్తున్నాం. తెలంగాణ రైజింగ్



2047 లక్ష్య సాధనలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకొచ్చిన టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ కు ధన్యవాదాలు. రాష్ట్రాభివృద్ధిలో కలిసొచ్చే వారందర్నీ కలుపుకుని ముందుకెళ్తాం' అని అన్నారు. 'సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ(%మీవీజు%)ల బలోపేతంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. గత 18 నెలల్లో కొత్తగా 15వేల ఎంఎస్ఎంఈలు ప్రారంభమయ్యాయి. మన జీఎస్ డీపీలో ఎంఎస్ ఎంఈల వాటాను 10 శాతానికి పెంచేలానే సంకల్పంతో గతేడాది ప్రత్యేక పాలసీకి రూపకల్పన చేశాం. ప్రతి జిల్లా కేంద్రాల్లోనూ ప్రత్యేకంగా ఎంఎస్ ఎంఈ పార్కులను అభివృద్ధి చేస్తున్నాం. వీటిల్లో మహిళలు, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రాధాన్యం ఇస్తాం' అని శ్రీధర్ బాబు చెప్పారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఐఐటీఈఎక్స్ 2025 కన్వీనర్ విమలేష్ గుప్తా, ఎఫ్ టీసీసీఐ అధ్యక్షుడు డా.సురేష్ కుమార్ సింఘాల్, సీనియర్ ఉపాధ్యక్షుడు ఆర్. రవి కుమార్, ఉపాధ్యక్షుడు కేకే మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా మెమోరియల్ ఉచిత మెగా వైద్య శిబిరం




**రామకృష్ణాపూర్, జూన్ 29,(ప్రజాజ్యోతి) :** రామకృష్ణాపూర్ పట్టణం లోని ఆర్కే సిఓఏ క్లబ్‌లో సీనియర్ జర్నలిస్టు మునీర్ మెమోరియల్ ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. క్యాతనపల్లి మున్సిపల్ రెండవ వార్డ్ మాజీ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరం కరీంనగర్‌లోని రెనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మంచిర్యాలలోని మెడి లైఫ్ సూపర్ స్పెషాలిటీ సహకారంతో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, ఎస్సై జి రాజశేఖర్, అతిథులుగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, సీనియర్ అడ్వకేట్ సందాని, గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, మెడిలైఫ్ హాస్పిటల్ డాక్టర్ కుమార్ స్వామి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు అబ్బాస్, మాజీ ఎంపిటిసిలు పుల్లూరు కళ్యాణ్, గోపు రాజం, మాజీ కౌన్సిలర్ పర్వత విజయ హాజరై రిబ్బన్ కట్ చేసి ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించారు. అనంతరం మునీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వైద్య శిబిరంలో పట్టణ ప్రజలు సుమారుగా 1050 వరకు వివిధ పరీక్షలు నిర్వహించుకొని, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుకున్నారు. ఈ క్యాంపులో రక్త పరీక్షలు, బిపి, ఈసీజీ, టుడి ఈకో పరీక్షలు నిర్వహించారు. జనరల్ ఫిజీషియన్, చెస్ట్ ఫిజీషియన్, కార్డియాలజీ, న్యూరాలజీ, జనరల్ సర్జన్, ఈ.ఎన్.టి, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్, మొదలగు సూపర్ స్పెషాలిటీ డాక్టర్లచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వహకుడు పుల్లూరి సుధాకర్ మాట్లాడుతూ మునీర్ పేరు చిరస్థాయిగా ఉండాలని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజు, ఎస్సై రాజశేఖర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అబ్దుల్ అజీజ్, టీబిజికేస్ అధ్యక్షుడు కెంగర్ల మల్లయ్య, సీనియర్ జర్నలిస్టు మునీర్ గురించి అతను ప్రజలకు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వైద్య శిబిరం ముగిసిన అనంతరం పాల్గొన్న డాక్టర్లకు, మెడికల్ సిబ్బందికి, సహకరించిన వారికీ మునీర్ సోదరుడు అడ్వకేట్ సంధాని, స్నేహితుడు యాదిరెడ్డి, అబ్బాస్‌ల చేతుల మీదుగా శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరగగా ఒక వెయ్యి 50 మంది క్యాంపుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, రామ్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మెను సింగరేణి కార్మికులు విజయవంతం చేయాలి

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్



**రామకృష్ణాపూర్, జూన్ 29,(ప్రజాజ్యోతి) :** బొగ్గు గని కార్మికుల హక్కుల కోసం కోల్ వర్కర్స్ ఫెడరేషన్ ఇచ్చిన నిర్ణయం మేరకు జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బొగ్గుగని కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా కోల్ వర్కర్ ఫెడరేషన్ ఆఫీస్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్, బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం రామకృష్ణపూర్ పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం లేబర్ కోడుల వలన జరుగు నష్టాన్ని వివరించే బుక్ లేటును సిఐటియుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మన పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ కర్ణాటకలతో పాటు బిజెపి పాలిత రాష్ట్రాలలో పని గంటలను పెంచే విధంగా కేబినెట్లను ఆమోదం చేసుకున్నారని భవిష్యత్తులో లేబర్ కోడులు అమలు అయితే పనిగంటలను పెంచి యత్నాలు చేస్తున్నారని విమర్శించారు. సంస్థ పరిరక్షణ కోసం కార్మిక సంఘాల మధ్య ఉన్న సిద్ధాంతాలను పక్కనపెట్టి కార్మికుల కోసం చట్టబద్ధమైన హక్కులను కాపాడుట కోసము అందరము ఏకమై జులై 9న సమ్మె చేయాలని నిర్ణయించినందున కార్మికులందరూ సమ్మెలో పాల్గొనే విజయవంతం చేయాలని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఆ రోజున ధర్నాలు నిరసన ర్యాలీలలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో వేతన ఒప్పందాలు ఉండవని సమ్మె హక్కు సైతం లేకుండా చేయాలని చూస్తున్నారని ఈ విషయమై కార్మికులందరూ ఆలోచించాలని, సమ్మె బుక్ లెట్ ను ప్రతి ఒక్క కార్మికుడు చదివి జరుగుతున్న విషయాలు తెలుసుకోవాలని ఈ యాజమాన్యం సైతం కార్మికులకు చెప్పడానికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రామగిరి.రామస్వామి వడ్లకొండ.ఐలయ్య, సెక్రటరీలు జడల ప్రవీణ్, బుద్ధ సురేష్, అంగడి రాజ్ కుమార్, పసునూటి శ్రీకాంత్, ధనిశెట్టి సురేష్, నాగవెల్లి శ్రీధర్, పంగ.మల్లేష్, తాజుద్దీన్, సయ్యద్ అమీన్ నామాని. సురేష్ లు పాల్గొన్నారు.

# చదువుతోనే మంచి భవిష్యత్తు

- ఉన్నత లక్ష్యాలతో ఉజ్వల భవిష్యత్తు
- అగ్ని వీరులు కండి దేశ సేవలో సాగండి
- విద్యతోనే విలువ
- శ్రమ సాధనతో సాధించలేనిది ఏదీ లేదు
- చదువే నన్ను ఎస్ఐని చేసింది
- సమాజంలో ఒక గుర్తింపును తెచ్చింది
- మీ ముందు మాట్లాడేలా చేసింది
- సామాజిక స్పృహ సేవలు సమాజానికి మంచివి
- కన్నవారి కలలను తీర్చేలా ప్రయత్నం చేయండి
- యువత మీరే దేశ భవిత
- బోథ్, సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్




**బోథ్, జూన్ 29 (ప్రజాజ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం మాసం వెల్ఫేర్ సొసైటీ సోల్జర్ గ్రూపుల ఆధ్వర్యంలో అగ్ని వీర్ మాక్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై ప్రవీణ్ హాజరయ్యారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ వందల సంఖ్యలో వచ్చిన అభ్యర్థులకు మొదటగా అభినందించారు. ముఖ్యంగా కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. సమాజంలో విద్యతోనే విలువ ఉంటుందని, శ్రమ సాధన చేస్తే సాధించలేనిది అంటూ ఏదీ లేదని అన్నారు. ఈరోజు నన్ను ఒక ఎస్సైగా మీ ముందు మాట్లాడేలా చేసింది చదువేనని తెలిపారు. అభ్యర్థులందరూ మంచి సాధన చేసి ఆర్మీ అగ్ని వీరులుగా కావాలని ఆకాంక్షించారు. అంతే కాకుండా యువత దేశ సేవకు మరింత మంది ముందుకు వచ్చి తరించాలని సూచించారు. యువతి దేశ భవిష్యత్తు అని తెలిపారు. ఏదేమైనా ఇటువంటి సామాజిక స్పృహ సేవా కార్యక్రమాలతో సచ్చేందర్ సంస్థలుగా మరింత ముందుకు సాగాలి రావాలని పిలుపునిచ్చారు. ఇటువంటి సేవలతో సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షల నిపుణులు, గౌడిసెల రమణ గౌడ్, అల్లం సాయి కృష్ణ, మాసం అనిల్ కుమార్, కృష్ణ చౌహాన్, ఎర్రోళ్ల సతీష్, కుశాల్ రెడ్డి, కాడెరుగుల రాజ శేఖర్, వినీల్, జాదవ్ శశి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇదే పట్టుదల అప్పట్లో ఉంటే.. సదర్ మాట్ బ్యారేజ్ నిర్మాణం



- నిర్మల్ తరలేది కాదేమే?
- నిజాం కాలం నాటి
- సదర్ మాట్ కెనాల్‌ను విస్మరించిన స్థానిక పాలకుల ప్రతిపక్షాలపాపం
- నేడు ఖానాపూర్ కడం - రైతాంగానికి శాపం



**ఖానాపూర్ జూన్ 29 (ప్రజాజ్యోతి) :** శతాబ్దాల చరిత గల నిర్మల్ జిల్లా ఖానాపూర్ పాత తాలూకా రైతాంగాన్ని పాడిపంటలతో షష్యశ్యామలంగా ఉంచి అన్నపూర్ణగా పేరుగాంచిన మండలంలోని మేడం పెల్లి గ్రామ శివారులో గల సదర్ మాట్ కెనాల్ కు గత ప్రభుత్వ పాలకుల ప్రతిపక్షాల పాపం నేడు ఖానాపూర్ కడం రైతాంగానికి శాపంలా మారింది నైజాం నాయకులు గోదావరికి అడ్డుకట్ట వేసి ఏ సదరక మాట హై అంటే ఇది అందర్నీ కలిపిన కాలువగా నామకరణం చేశారు అది సదరక సదర్ కా పోయి సదర్ మాట్ గా మారిందని పూర్వీకులు చెప్పారు అలాంటి చరిత్రను తలకిందులు చేసి పక్క నియోజకవర్గంలోని పొన్కల్ గ్రామంలో నిర్మించడం సిగ్గుచేటు ఈ తరలింపులో నాయకులకు కోట్లాది రూపాయల చేతివాటంతో పాటు ఖానాపూర్ కడం రైతాంగానికి మొండిచెయ్యి మామడ మండల రైతులకు లక్షలాది రూపాయల్లో నష్టపరిహారం చెల్లింపులు జరిగాయని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం యంగ్ ఇండియా ఇంటిగ్రేటర్ రెసిడెన్షియల్ స్కూల్ ఖానాపూర్ నియోజకవర్గ పేరా 200 కోట్లతో మంజూరి కాగా స్థల వివాద పరిష్కారంలో ఉట్నూరు ప్రాంతంలో నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తలపెట్టడం సమిష్టి సమన్వయ లోపంతో వివాదాస్పదంగా మారి నేడు ప్రతిపక్ష వామపక్షాల పార్టీలన్నీ కలిసి అఖిలపక్షం జేఏసీగా ఏర్పడి పోరాటానికి సిద్ధమయ్యారు ఇదే ఆరాటం అప్పట్లో ఖానాపూర్ ప్రాంతంలో గల సదర్ మాట్ బ్యారేజ్ నిర్మానం ఇక్కడే జరగాలని పట్టుబడితే జరిగి ఉండేదని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు సుమారు 1600 కోట్ల తో నిర్మించే దాన్ని ఏకంగా పక్క నియోజకవర్గమైన నిర్మల్ లోని మామడ మండలం పొన్కల్లో నిర్మించడం జరిగిపోయింది దీనికి పోరాట



**స్థానిక నాయకులే పొనకల్లోని..** ఒక అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి తో కలిసి బ్యారేజీ ప్రాంతంలోని విందులు వినోదాల్లో పాల్గొని శంకుస్థాపనకు పోయినట్లు స్థానికులు విమర్శిస్తున్నారు

వ్యవసాయానికి పనికిరాని పొనకాల్ ప్రాంత భూములను ఎకరా 50,వెలు కూడా పలకని భూములకు ఎకరాకు లక్షలాది చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం చే ఇప్పించడం కోసమెరుపు కోట్లాది రూపాయలు నాయకుల కాంట్రాక్టర్ల చేతులు మారాయని ఆరోపిస్తున్నారు ఇక్కడి ఖానాపూర్ కడెం ప్రాంత రైతులకు కనీసం 7 కిలోమీటర్ల ప్రత్యేక కాలువ నిర్మించలెని దుస్థితి ఏర్పడిం దని ఆవేదన చెందుతున్నారు ఇప్పుడు జేఏసీలో పోరాడుతున్న వాళ్లు సైతం అప్పట్లో ఉన్నారని ప్రజలు గుసగుసలు పెడుతున్నారు ఇప్పుడున్న ఇంటి గ్రేటర్ స్కూల్ పోరాట స్ఫూర్తి అప్పుడే చేసుంటే ఈ రైతాంగానికి అన్యాయం జరిగేది కాదేమోనని? స్థానికులు వ్యాఖ్యానిస్తు న్నారు ఖానాపూర్ నియోజకవర్గం ప్రత్యేకంగా ఏర్పడిన నుంచి ఈ పాత తాలూకాలో ప్రత్యేకంగా ఇది చేశాం అన్నది చెప్పుకోలేని పరిస్థితిలో స్థానిక నాయకులు పాలకులకు వత్తాసు పలికి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనిపించారు నిస్వార్థంతో అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన స్థానికులు కల్వకుంట్ల కమలాకర్ రావు అప్పటి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కల్వకుంట్ల జగన్నాథరావు సదర్ మాట్ కెనాల్కు 34గండ్లుపడితే అహర్నిశలు కష్టపడి నిర్మించి సదర్ మాట్ పునర్నిర్మాత గా ఇప్పటికీ పేరు తెచ్చుకున్నారు. అప్పటి సర్పంచ్లు బక్క శెట్టి రాములు విలాస్ రావు దేశ్పాండే అప్పటి ఎంపిటిసి పిస్పాటి నాగరాజు లాంటి వాళ్లు స్వర్గస్తులు కాగా ఇప్పుడున్న కొందరు నాయకులు స్థానికత్వంపై ఆరాటం ఉన్నదాంట్లో ఒకరు వందల కోట్లాది రూపాయల విలువగల భూమిని రైతుకు సంబంధించిన ఒక కార్యాలయానికి సాధించిన స్వార్థ రాజకీయాలు పెత్తందారితనం అహం సామాజిక వర్గాల పేరా వాళ్లను ప్రజాభివృద్ధి కార్యక్రమాల్లోకి రాకుండా తొక్కి పెడుతున్నారని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు ఒకనాటి సదర్ మాట్ పట్టే అన్నం పెట్టే అన్న నినాదాన్ని నేడు అన్నమో రామచంద్రగా స్థానిక నాయకత్వం మిగిల్చిందని ప్రజలు విమర్శిస్తున్నారు.



## బాధిత కుటుంబ సభ్యులను
# పరామర్శించిన జాన్సన్ నాయక్

**సిరికొండ, జూన్ 29, (ప్రజాజ్యోతి) :** సిరికొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు చౌహాన్ ఉత్త మ్ ఇటీవలే గుండె పోటు తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇం చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ బాధిత కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. ఆదివారం మండలం లోని చీమన్ గుడి గ్రామం లోని మృతుని నివా సానికి వెళ్లి చౌహాన్ ఉత్తమ్ మృతి పట్ల తన ప్రగాఢ సం తాపాన్ని వ్యక్త పరచి వారి కు టుంబసభ్యులను పరామర్శిం చారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొ న్నారు.

## నల్లబ్యాడ్జీలు దరించి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టిన జర్నలిస్టులు



**లక్సెట్టిపేట,జూన్ 29 (ప్రజాజ్యోతి) :** మహా న్యూస్ ఆఫీసుపై జరిగిన దాడిని నిరసిస్తూ మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట లో నిరసన చేపట్టిన జర్నలిస్టులు,నల్లబ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టిన అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి,దాడికి కారణం అయిన వారిని కఠినంగ శిక్షించాలని కోరుతూ పోలీస్టేషన్ లో పిర్యాదు చేసారు,ఈ సంధర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ మహాన్యూస్ ఆఫీస్ పై దాడి హేయమైన చర్య ఇలాంటి దాడులు ఇక మీదట జరుగకూడదంటే వెంటనే కారకులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, సమాజం కోసం పనిచేసే మీడియా పై దాడి చేయడం వారి చేతగాని తనానికి నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమం లో సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చింత అభినయ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు రాజేశ్వర్ కుమార్,రమేష్ సీనియర్ పాత్రికేయులు వై.శ్రీనివాస్, సత్యనారాయణ, రాజు, తిరుపతి బుర్ర శ్రీనివాస్, మహేందర్, అనిల్, సంతోష్, శ్రీనివాస్, మనోజ్ కుమార్ అహ్మద్, షారుఖ్, సత్యం, ప్రేమ్ కుమార్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక



**రామకృష్ణాపూర్, జూన్ 29,(ప్రజాజ్యోతి) :** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని భీమా గార్డెన్లో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఎన్నుకోన్నారు..కమిటీ గౌరవ అధ్యక్షులుగా రామిడి కుమార్ పటేల్, అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య, పటేల్, ఉపాధ్యక్షులు ఆత్మకూరి మహేందర్ పటేల్, మిట్టపల్లి సుధాకర్ పటేల్, పొనగంటే సత్తయ్య పటేల్, ఆశనవేణి సత్యనారాయణ పటేల్, ప్రదాన కార్యదర్శిగా అలుగుల సత్తయ్య పటేల్, ముఖ్య సలహాదారులుగా పల్లె రాజు పటేల్, కోశాధికారిగా మేకల సురేందర్ పటేల్, సలహాదారులుగా కొల శ్రీనివాస్ పటేల్, దామర కొండ భీమయ్య పటేల్, కార్యదర్శిగా పెరుక క్రాంతి పటేల్, ఉప్పరి చంద్రమౌళి పటేల్, వీరమళ్ళ రాజయ్య పటేల్, రెంటం రవి పటేల్, సహాయ కార్యదర్శిగా ఇందూరి నారాయణ పటేల్, సామంతుల రాజన్న పటేల్, రామిడి రాజన్న పటేల్, రాంశెట్టి లక్ష్మణ్ పటేల్, ప్రచార కార్యదర్శిగా నరెడ్ల వెంకన్నను ఎన్నుకోవడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈసందర్బంగా నూతన అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య పటేల్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. యూత్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా మంద వేణుగోపాల్ పటేల్, అధ్యక్షులుగా ఆర్నె సతీష్ పటేల్, ఉపాధ్యక్షులుగా భీమ శరత్ పటేల్, సిద్ధం అనిల్ కుమార్ పటేల్, దబ్బేట సంతోష్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా రామిడి లక్ష్మీకాంత్ పటేల్, సహాయ కార్యదర్శిగా భీమ మహేందర్ పటేల్, గడ్డం సాయి ప్రణయ్ పటేల్, కోశాధికారిగా గోనె రాజేందర్ పటేల్, సోషల్ మీడియా ఇన్చార్జిగా మల్యాల బాలకృష్ణ పటేల్, ప్రచార కార్యదర్శిగా మాదాస్ రాజకుమార్ పటేల్ లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

## మాభూమి రథయాత్రను విజయవంతం చెయ్యండి



**రామకృష్ణాపూర్, జూన్ 29,(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ విశారదన్ మహరాజ్ లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర జులై నాలుగో వారంలో మంచిర్యాల జిల్లాకు వస్తున్న సందర్భంగా ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ నాయకులు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాభూమి రథయాత్ర ఉమ్మడి జిల్లా ఇన్చార్జి అన్నెల లక్ష్మణ్ మాట్లాడుతూ మాభూమి రథయాత్ర బీసీ, ఎస్సీ, ఎస్టీల కన్నీళ్లు తుడిచే రథయాత్ర అని ప్రజలు సమస్యలను రథయాత్రలో డాక్టర్ విశారదన్ మహరాజ్ కి వినతిపత్ర రూపంలో అందించి సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహరాజ్ కి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు రామస్వామి, నందిపాటి రాజు, రేగుంట రాకేష్, తాళ్లపెల్లి చంద్రశేఖర్, గొడిసెల సురేందర్, అజయ్, ఆసిఫాబాద్ జిల్లా నాయకులు, రాజ్ కుమార్, సురేష్ పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

- సిఐ, రమేష్



**జైనూర్, జూన్ 29(ప్రజాజ్యోతి) :** శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని జైనూర్ సీఐ ఈ రమేష్ అన్నారు. ఆదివారం జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచ్చం లొద్దిలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎ.రమేష్, జైనూర్ ఎస్సై జి.రవికుమార్, లింగాపూర్ ఎస్సై సిహెచ్ గంగన్న ఎస్సై బోజ్జిరావు, పోలీస్ సిబ్బంది టీజీఎస్పి 30 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామంలో నేరాల నివారణ, మత్తు పదార్థాలపై అవగాహన, ట్రాఫిక్ నియమాల పాటించడం, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు, గ్రామంలో కొత్త వ్యక్తుల గుర్తింపు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీస్ శాఖ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ భద్రతా పరిరక్షణకు కృషి చేస్తుందనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లోని 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం, మరియు గ్రామంలోకి కొత్తగా వచ్చిన 4 గురు వ్యక్తులను విచారించి పంపడం జరిగింది.

**పోలీసు వారి సూచన :** గ్రామంలోకి కొత్త వ్యక్తులు వచ్చినట్లయితే వెంటనే సమాచారం అందించాలని, అసాంఘిక కార్యక్రమాలు చేసే వ్యక్తులకు ఆశ్రయం కల్పించడం, ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని ప్రజలకు కోరారు.

# పత్రికా స్వేచ్ఛపై దాడి హేయమైన చర్య

- దాడిని ఖండిస్తూ వనపర్తి జిల్లా జర్నలిస్టుల నిరసన
- స్వేచ్ఛ మృతికి జర్నలిస్టుల ఘన నివాళి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 29 (ప్రజా జ్యోతి):** మహా న్యూస్ కేంద్ర కార్యాలయంపై దుండగుల దాడిని నిరసిస్తూ వనపర్తి జిల్లా జర్నలిస్టులు యూనియన్లకు అతీతంగా రాజీవ్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. నిజాలను నిర్భయంగా ప్రసారం చేసిన మహా న్యూస్ కార్యాలయం పై కొందరు దుండగులు దాడి చేసి తీవ్రంగా నష్టపరిచారు. అలాగే కార్యాలయంలో పనిచేసే జర్నలిస్టులను, సిబ్బందిని గాయపరిచి వారి వాహనాలను ధ్వంసం చేయడం హేయమైన చర్య అని జర్నలిస్టులు ముక్తకంఠంతో ఖండించారు. భవిష్యత్తులో మీడియా సంస్థలపై, జర్నలిస్టులపై దాడులు చేస్తే ఉపేక్షించబోమని వారు హెచ్చరించారు. ఇలాంటి దుష్ట చర్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ యాంకర్ స్వేచ్ఛ అకాల మరణంపై జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మహా న్యూస్ జర్నలిస్ట్ గోపన్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు ఊషన్న, పోలిశెట్టి బాలకృష్ణ, పొర్థారెడ్డి, శ్రీనివాసరావు,జి. శ్రీనివాస యాదవ్, బోలెమోని రమేష్, మాధవరావు, గంధం దినేష్, పికిలి రాము, కొంతం రాజేందర్, భాను ప్రకాష్, తైలం అరుణ్ రాజ్, వహీద్, రజినీకాంత్, నరసింహ రాజ్, గోవర్ధన్, పోలిశెట్టి సురేష్, శ్రీనాథ్, తిరుపతయ్య, తరుణ్, ఖలీల్, తిరుపతి, ఈశ్వర్ సాగర్, మల్లికార్జున్, హరీష్, ముంత రవి యాదవ్, విష్ణు, శ్రీనివాసులు, లోకేష్, మహేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర బాలన్నకు డాక్టరేట్ అందజేత

సామాజిక సేవకు అంతర్జాతీయ గుర్తింపు..



**అడ్డాకుల, జూన్ 29 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండలం పెద్ద మునగాల చేడు గ్రామానికి చెందిన బాలకృష్ణ (దేవరకద్ర బాలన్న) చేసిన సామాజిక సేవలకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. . గ్లోబల్ హ్యూమన్ పీస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ (దేలావర్ స్టేట్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా) ఆధ్వర్యంలో సామాజిక సేవా విభాగంలో శనివారం సాయంత్రం తమిళనాడులో డాక్టరేట్ పట్టాను అందించడం జరిగింది. ఈ సందర్భంగా దేవరకద్ర బాలన్న మాట్లాడుతూ నలుగురికి సహాయపడాలన్న తపనతో ప్రారంభమయిన తన సేవ జీవితం బుడి, బుడి నడకలతో ప్రారంభమై, స్వచ్ఛంద సంస్థల స్థాపకుడనై, రాజకీయ ఓనమాలు నేర్చుకుంటు వార్డ్ సభ్యుడిగా..యువ నాయకుడిగా... కార్పొరేటర్ గా.. తనను నమ్ముకున్న బలహీన వర్గానికి ఎప్పుడు తోడుగా ఉన్నానని గుర్తు చేశారు. తాను చేసిన సేవలకు గుర్తింపుగా డాక్టరేట్ అందించడం చాలా ఆనందంగా ఉందని సంతోషం వెలిబుచ్చారు. అనంతరం గ్లోబల్ హ్యూమన్ పీస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లు మాట్లాడుతూ పాలమూరు ముద్దుబిడ్డగా, దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు పిలిస్తే పలికే "దేవరకద్ర బాలన్న" అనుక్షణం ఆపన్నులకు తోడుగా ఉంటూ గత 25 సంవత్సరాలుగా కర సేవకుడిగా, హిందూ ధర్మ రక్షకుడిగా, భారతీయ జనతా పార్టీ విధేయుడిగా, ప్రజా సమస్యలపై గళం విప్పుతూ న్యాయం జరిగే వరకు పోరాడి, సామాజిక సేవలో ముందుండే బాలన్నకి తమ చేతుల మీదుగా డాక్టరేట్ అందించటం తమకు ఎంతో సంతోషంగా ఉందని కొనియాడారు. బీసీ ముద్దుబిడ్డగా దేవరకద్ర బాలన్న చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా డాక్టరేట్ అందించడం ఎంతో సంతోషంగా ఉందని, నియోజకవర్గంలోని బీసీ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ బాలన్నను అభినందించారు.

# విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి







**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 29:** విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్ కళాశాల రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన గీతం ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మహబూబ్ నగర్ జిల్లా అన్నింట్లో మొదటి స్థానంలో ఉంచాలన్నదే తన సంకల్పం అని ఆయన తెలిపారు.మహబూబ్ నగర్ అభివృద్ధికి మహబూబ్ నగర్ లోని విద్యావంతులు ఉద్యోగులు వ్యాపార వేత్తలు కలిసి ముందుకు సాగాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ప్రశాంత్ అంజద్ పాఠశాల కరస్పాండెంట్ సుధారాణి డైరెక్టర్లు అనిల్ క్రిష్ణ రిషి కళాశాల డైరెక్టర్ చంద్రకళ వెంకటయ్య ప్రతిభ జూనియర్ కళాశాల డైరెక్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ వర్కర్ నవీన్‌కు ఎక్స్ గ్రెసియా చెల్లించాలి: టీయూసీఐ


**దేవరకద్ర జూన్ 29 ప్రజాజ్యోతి** మిషన్ భగీరథ వాటర్ మన్యం కొండ సిగ్మెంట్ మన్యం కొండ లో పంపు ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న దేవరకద్ర వాసి నవీన్ కుమార్ గౌడ్ విధులు ముగించుకొని 28 వ తేదీ రాత్రి దేవరకద్ర కు వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కోట్టగా అక్కడి కక్కడే మృతి చెందాడు. ఈ విషయం మిషన్ భగీరథ కంపెనీ హెచ్ ఆర్ శ్రీనివాస్ తో తెలంగాణ మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ (రి -ఏ1/2025 టీయూసీఐ అనుబంధం) నాయకులు ఏజి బుట్టో, బోయిన్ పల్లి రాము హె ఆర్ తో ఫోన్ లో మాట్లాడుతూ నవీన్ కు పదిహేను లక్షలు ఎక్స్ గ్రేసీయా చెల్లించాలని ఆయన ఆదివారం డిమాండ్ చేశారు. హెచ్ ఆర్ సానుకూలంగా స్పందిస్తూ నవీన్ కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఒక వేళ ఎక్స్ గ్రేసీయా చెల్లించని యెడల ఆందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. కచ్చితంగా నవీన్ కుటుంబం ఆదుకోవాలి టి యు సి ఐ నాయకులు మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ ఎ జి భుట్టో రాము డిమాండ్ చేసినట్టుగా కచ్చితంగా 15 లక్షలు ఇవ్వాలని టి యు సి ఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ ఆఫీస్ ముందు ధర్నాను చేపట్టవలసి వస్తుందని ఆయన తెలిపారు.



# దేవరకద్రకు కోర్టును మంజూరు..

## ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం: ఎమ్మెల్యే జిఎంఆర్




GOVERNMENT OF TELANGANA
ABSTRACT
LAW (LA& J-HOME-COURTS.A2) DEPARTMENT
ORDER

**దేవరకద్ర జూన్ 29 ప్రజా జ్యోతి** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి కోర్టు మంజూరు చేస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం ప్రజా జ్యోతితో మాట్లాడుతూ.. దేవరకద్ర నియోజకవర్గం ఏర్పడి 16 సంవత్సరాలు గడుస్తున్న ఈ ప్రాంత ప్రజలు వివిధ కేసుల నిమిత్తం మహబూబ్ నగర్ కోర్ట్ చుట్టూ తిరుగుతుండడంతో, ప్రజల అభీష్టం మేరకు గత ఎన్నికల్లో హామీ ఇచ్చి, గెలిచిన వెంటనే కోర్టు ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నిరంతరం ప్రయత్నిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో కోర్టు మంజూరు చేయాలని పలుమార్లు కోరడంతో, ముఖ్యమంత్రి స్పందించి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ మంజూరు చేశారు,ఈ సందర్భంగా ఆదివారం కోర్టు ఏర్పాటుకు సంబంధించి ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసినట్లు ఆయన చెప్పారు.

# ఇందిరమ్మ ఇండ్లకు " ఇంటి ప్లానింగ్" పేరుతో దోపిడి

కలెక్టర్ అధికారాలను కాలరాస్తున్న కార్యదర్శులు
మండలమంతా లీడర్లే కాని పట్టించుకోరు
ఎమ్మెల్యే గారూ జర మాపై దృష్టి పెట్టండి



**అడ్డాకుల. జూన్ 29 ( ప్రజా జ్యోతి)** ప్రభుత్వాలు మారినా, అధికారులలో అవినీతి మారలేదు.... అవినీతి విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులకు ఎన్ని హెచ్చరికలు చేసినా వారి తీరు మారడం లేదు......ఇందుకు ఉదాహరణ ఇందిరమ్మ ఇండ్ల ప్లానింగ్ దోపిడి.... ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి పర్మిషన్, ప్లాన్, లు లేకున్నా కొంతమంది గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్లానింగ్ పేరుతో లబ్ధిదారులను దోపిడీ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ఇందిరమ్మ ఇండ్ల" కు గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్లానింగ్ పేరుతో లబ్ధిదారులను దోపిడీ చేస్తున్నారు. ఒక ఇంటికి ప్లాన్ వేయడానికి రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి ప్లానింగ్ అవసరమని అడ్డాకుల మండల కేంద్రంలోని సి.ఎస్.సి సెంటర్ (కామన్ సర్వీస్ సెంటర్) కు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కొంత మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు పంపిస్తున్నారు. సి.ఎస్.సి . సెంటర్ నీర్వాహకుల దగ్గర గ్రామపంచాయతీ కార్యదర్శులు కమిషన్లు తీసుకుంటూ లబ్ధిదారులను మోసం చేసి దోచుకుంటున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్లకు ఇంటి ప్లానింగ్, పర్మిషన్ వంటివి అవసరం లేదని కలెక్టర్లకు ప్రభుత్వం నుండి కచ్చితమైన నిబంధనలు ఉన్నా కలెక్టర్ ఆదేశాలను సైతం పంచాయతీ కార్యదర్శులు కాలరాస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇల్లు కట్టుకునే స్థోమత లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఒక వరంలాగా మారాయి. దీంతో లబ్ధిదారులు అప్పు చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్నారు. కొంతమంది గ్రామపంచాయతీ కార్యదర్శులు మాత్రం ఇంటి ప్లానింగ్ కచ్చితంగా ఉండాలని అమాయకులను నమ్మించి మోసం చేస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు.

**మండలమంతా లీడర్లే..కానీ పట్టించుకోరు..**

అడ్డాకుల మండలమంతా జిల్లాస్థాయి లీడర్లే.... కానీ ఈ విషయం గురించి ఎవరూ పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కందూరు గ్రామానికి చెందిన నాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నకల్ గ్రామానికి చెందిన జగదీశ్వర్, శాఖాపూర్, అడ్డాకుల గ్రామాలకు చెందిన డిసిసి కార్యదర్శులు లక్ష్మీనారాయణ, విజయమోహన్ రెడ్డి, అడ్డాకుల గ్రామానికి చెందిన దేవరకద్ర నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, కందూరు గ్రామానికి చెందిన మండల అధ్యక్షులు తోట శ్రీహరి, అడ్డాకుల గ్రామానికి చెందిన మదనాపురం మార్కెట్ కమిటీ సభ్యులు శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు బాలయ్య, రాములు, ఆజాం, దశరథ రెడ్డి, రవీందర్ రెడ్డి, కోటాల వేగనాథ్, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, ఉన్నా ఇంటి ప్లానింగ్ పేరుతో కొంతమంది గ్రామపంచాయతీ కార్యదర్శులు మోసం చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు.

**ఎమ్మెల్యే గారూ. మీరైనా జర దృష్టి సారించండి..**

అడ్డాకుల మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల దోపిడీపై అడ్డాకుల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, స్థాయి నాయకులు ఉన్నా పట్టించుకోవడంలేదని, ఇకపై మీరైనా దృష్టి సారించాలని, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కోరుతున్నారు.

# సిట్టింగ్ హైకోర్టు జడ్జిచే ఎంక్వయిరీ చేయించాలి

- మాజీ ఎమ్మెల్యే డీకే భరత సింహారెడ్డి
- అబద్దాలతో మసిబూసి మారేడు కాయ చేయాలని చూస్తున్నారు
- ర్యాలంపాడు రిజర్వాయర్ రిపేర్ల పై ఇంకా ఎన్ని రోజులు అబద్ధాలు చెబుతారు





**గద్వాల జూన్ 30(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జూరాల ప్రాజెక్టు,ర్యాలంపాడు రిజర్వాయర్ ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే భరత సింహారెడ్డి సందర్శించారు. ర్యాలంపాడు రిజర్వాయర్ పై ఇంకెన్ని రోజులు అబద్దాలు చెప్తారని మసిపూసి మారేడు కాయ చేసి అది చేస్తాం, ఇది చేస్తామంటూ రోజుకో అబద్ధం చెబుతున్నారని ఆయన అన్నారు.గట్టు లిఫ్ట్ రివ్యూ మీటింగ్ వచ్చినప్పుడు ర్యాలంపాడు రిజర్వాయర్ కు రిపేర్లు చేస్తామని చెప్పిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మళ్లీ ఆరు నెలల తర్వాత వచ్చి మళ్లీ ఉత్త మాటలు చెప్పి రిపేర్లు చేస్తామంటూ కాకమ్మ కబుర్లు చెబుతున్నారని మండిపడ్డారు. ర్యాలంపాడు రిజర్వాయర్ నిర్మాణము కేవలం రెండు టీఎంసీలకు డిజైన్ చేయబడింది అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పుడు నాలుగు టీఎంసీల నీళ్లు ఆపాలన్నా, బుంగలు రిపేర్లు జరగాలన్న బండ్ మార్చాల్సిందేనని ఆయన తేల్చి చెప్పారు. దీనిపై గతంలోనే తాము ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.అయినప్పటికీ అప్పటినుంచి మురళీధర్ రావు బిల్లులు చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పుడు జరిగే అన్ని పరిణామాలపై గతంలోనే తాము స్పష్టంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. 300 పేజీల నివేదిక తమ దగ్గర ఉన్నదని ఇందులో ఏ ఒక్కటి అబద్ధమాన్ని తీర్చిన తాము రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. ర్యాలంపాడ్ రిజర్వాయర్ పై సిట్టింగ్ హైకోర్టు జడ్జిచే విచారణ చేయాలని డిమాండ్ చేశారు.జూరాల ప్రాజెక్టుపై ముమ్మాటికి తాను మొత్తం నిజాలే మాట్లాడడం జరిగిందని,ఎవరిని భయభ్రాంతులకు గురి చేసినందుకు మాట్లాడలేదని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. లిఫ్టులు పనిచేయకపోయినా సిల్ట్ ను తొలగించామని చెప్పడం వారికే చెల్లుతుందన్నారు. స్వప్న కన్స్ట్రక్షన్ కంపెనీకి ఎలాంటి పనులు చేయకుండానే ఏటా నాలుగు కోట్లు ఇస్తున్నది వాస్తవం కాదా అనే విషయాన్ని ఆఫీసర్లు,అధికార పార్టీ నాయకులు బహిర్గతం చేయాలన్నారు.రోప్ లు తెగిపోయి నాలుగు గేట్ల ద్వారా నీళ్లు కూడా వదిలేయని పరిస్థితి ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, బిజెపి సీనియర్ నాయకులు మిర్జాపురం రామచంద్రరెడ్డి, సంజీవ్ భరద్వాజ్, కృష్ణం రాజు, రఘు గౌడ్ తదితరులు ఉన్నారు.

# లారీ ఢీకొని యువకుడు మృతి



**దేవరకద్ర జూన్ 29 ప్రజాజ్యోతి** లారీ ఢీకొని ఒక యువకుడు మృతి చెందిన సంఘటన దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక పెట్రోల్ బంక్ వద్ద శనివారం రాత్రి జరిగింది అని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్థుల కథనం ప్రకారం సంఘటన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కాటం నారాయణ గౌడ్ కుమారుడు నవీన్ కుమార్ గౌడ్ తన మోటార్ సైకిల్ తీసుకొని శనివారం రాత్రి మన్నెంకొండ గుట్టపై ఉన్న మిషన్ భగీరథ వద్ద పనులు ముగించుకునిదేవరకద్ర వైపు వస్తుండగా పెట్రోల్ బంక్ సమీపంలో లారీ ఢీ కొట్టడంతో నవీన్ కుమార్ గౌడ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక పోలీసులకుసమాచారం ఇవ్వగా జరిగిన సంఘటన స్థలానికి వచ్చి వివరాలు సేకరించి మృతిచెందిన నవీన్ కుమార్ గౌడ్ ను పోస్టుమార్టం జిల్లా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగన్న ఆదివారం విలేకరులకు తెలిపారు.

## ఉచిత ఉపకరణాల దరఖాస్తు గడువు జులై 5 వరకు పెంపు

**గద్వాల జూన్30(ప్రజాజ్యోతి ప్రతినిధి):** దివ్యాంగులకు ఉచితంగా అందించే ఉపకరణాల కోసం దరఖాస్తు దాఖలు చేసుకునేందుకు గడువు తేదీ జులై 5 వరకు పొడిగించినట్లు జిల్లా సంక్షేమశాఖ అధికారిని సునంద ఒక ప్రకటనలో తెలిపారు.దివ్యాంగులకు ద్విచక్రవాహనాలు,వ్యాపార వాహనాలు,వినికిడి పరికరాలు,వాకింగ్ స్టిక్స్, వీల్‌చైర్లు తదితర ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.దివ్యాంగ అభ్యర్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు జులై 5 వరకు దరఖాస్తు గడువు పెంచామని, అర్హులైనవారు టీజీఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె ప్రకటనలో కోరారు.

# ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ సర్వసాధారణం

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల జూన్ 30(ప్రజాజ్యోతి ప్రతినిధి):** గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్ నందు ఆదివారం గద్వాల పిఎసిఎస్, సీఈఓ వెంకటేశ్వర్ రెడ్డి పదవి విరమణ మహోత్సవం వేడుకలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.పదవి విరమణ పొందిన వెంకటేశ్వర్ రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా ఎమ్మెల్యే సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ సర్వ సాధారణమైనది అని అన్నారు.వారి శేష జీవితం వారి కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో గడపాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని కోరుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్, గద్వాల పిఎసిఎస్ ఛైర్మన్ సుభాన్, మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, జి.వేణుగోపాల్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, లక్షిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విహారంలో విషాదం

- నీటీలో మునిగి యువకుడు మృతి



**నాగర్ కర్నూల్ :జూన్ 29 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల పర్యాటక ప్రాంతం లో ఆదివారం విషాదం చోటుచేసుకుంది.ముగ్గురు స్నేహితులు సోమశిలకు ఎంజాయ్ చేయడానికివెళ్లగా అందులో భరత్ అనే ఓ యువకుడు దుర్మరణం పాలయ్యాడు.కృష్ణా నదిలో స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిన భరత్ ను వెంటఉన్న స్నేహితులు తక్షణమే తమ కారులో భరత్ ను కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు.కుమారుడు మృతి చెందడంతో భరత్ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఘనంగా ఏకే విశ్వనాథరెడ్డి 39 వ వర్ధంతి వేడుకలు







**భీమదేవరపల్లి, జూన్ 29 (ప్రజాజ్యోతి) :** ముల్కనూరు సహకార సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు ఏకే విశ్వనాథరెడ్డి 39వ వర్ధంతి వేడుకలను బ్యాంకు సభ్యులు ఘనంగా ఆదివారం మండలంలోని ములుకనూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్, సంఘ ఆవరణలో సంఘ వ్యవస్థాక అధ్యక్షులు కీ.శే. ఏ.కె. విశ్వనాథ రెడ్డి 39వ వర్ధంతి కార్యక్రమము సంఘ అధ్యక్షులు ఎ.ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యములో నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమములో సంఘ సీనియర్ సభ్యులైన కటకం లక్ష్మీనారాయణ తండ్రి: గోపయ్య, మల్లారం, మాడిశెట్టి తారా బాయి, భర్త: భూమయ్య, కొత్తపల్లిలు పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు, ఆ తరువాత సంఘ అధ్యక్షులు ఎ.ప్రవీణ్ రెడ్డి కీ.శే. ఏ.కె. విశ్వనాథ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించి సంఘ సభ్యులతో వారి ఆత్మకు శాంతి చేకూరుట రెండు నిమిషములు మౌనం పాటించినారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి విశ్వనాథరెడ్డి చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా సంఘ సభ్యులు పలువురు మాట్లాడుతూ విశ్వనాధ్ రెడ్డి, సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమములో సంఘము జనరల్ మేనేజర్ మారుపాటి రాం రెడ్డి, ఉపాధ్యక్షులు కడారి ఆదాం, కార్యవర్గ సభ్యులు కూన కనుకయ్య, మారుపాటి జయపాల్ రెడ్డి, కంకల భాగ్య, గజ్జి వీరయ్య, అంబాల రాములు, ఈర్ల మూగయ్య, బేల కనుకమ్మ, కంది రవిందర్ రెడ్డి, కర్రె మహేందర్, మండ శ్రీనివాస్, చెవ్వల్ల బుచ్చయ్య, గుగ్లోతు బాషు, బొల్లపెల్లి వీరా రెడ్డి, బొల్లంపెల్లి కుమారస్వామి, గనవేన శ్రీనివాస్, గుర్రాల భాస్కర్ రెడ్డి, కాసిరెడ్డి వసంత లతోపాటు సభ్యులు, ఉద్యోగులు పాల్గొనినారు.

# గొర్రెలు మేకల పెంపకం దారులు ఐక్యం కావాలి

**– ప్రమాదవశాత్తు చనిపోయిన గొల్లకాపర్లకు 10 లక్షలు ఇవ్వాలి – జూలై 4న మహాసభ జయప్రదం చేయండి**

**భీమదేవరపల్లి ,జూన్ 29 (ప్రజా జ్యోతి) :** గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యల సాధనకై ఐక్యం కావాలి. జూలై 4న కాజీపేటలోనీ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ 3వ మహాసభ విజయవంతం చేయాలని,కాజీపేట రైల్వే స్టేషన్ నుండి ఉదయం 10 గంటలకు ర్యాలీ జరుగుతుందని దీనికి గొల్ల కురుమలు డోలు గజ్జలతో అధిక సంఖ్యలో హాజరై మహాసభను జయప్రదం.చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం గొర్రెలు మేకల పెంపకదార సంఘం జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ స్థానిక ముల్కనూరు అంబేద్కర్ సెంటర్ వద్ద ఆవిష్కరించారు. అనంతరం జిఎంపిఎస్ మండల అధ్యక్షులు ఆదరి రవి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశంలో కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ గొర్రెలు మేకల పెంపకం దారులు అనేక సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు .వారి సమస్యలు గొర్లు, మేకలకు మేత నీరు వైద్యం గొర్ల కాపరులకు ఎక్స్గ్రేషియో గొర్లకు ఇన్సూరెన్స్ చదువుకున్న యువతీ యువకులు ఉపాధి



అవకాశాలుకల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వాటి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక సంఘం గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం అని ఆయన అన్నారు. రెండో విడత గొర్ల పంపిణీ నగదు బదిలీ ద్వారా అమలు చేస్తామని కామారెడ్డి లో జరిగిన బిసి డిక్లరేషన్ కాంగ్రెస్ మేనిఫెస్టోలో 15. 16 పేజి నెంబర్లు 2 లక్షల నగదు బదిలీ అధికారంలోకి వచ్చిన మూడు నెలలలో చేస్తామని హామీ ఇచ్చింది హామీని వెంటనే అమలు చేయాలని లింగయ్య ప్రభుత్వం కోరారు.

వివిధ రోగాలతో గొర్లు మేకలు చనిపోతున్నాయి వీరికి ప్రభుత్వం నుండి ఎలాంటి మందులు అందడం లేదని అన్నారు. సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందు వేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు నట్టల మందులు వేయలేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం మందులు ఉచితంగా పంపిణీ చేయాలని కడబోయిన లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జులై 4న జరుగు జిల్లా మహాసభకు సొసైటీ అధ్యక్షులు గొల్ల కురుమలు భారీ సంఖ్యలో హాజరు కావాలని అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గద్దె రాజమణి సమ్మయ్య ,మాజీ ఎంపీపీ అనిత రమేష్, మాజీ ఎంపీటీసీ గద్దె సంపత్ , జిఎంపిఎస్ మండల ఉపాధ్యక్షులు పాత పెల్లి సంపత్ , జిఎంపిఎస్ మండల సహాయ కార్యదర్శి కొంగోండ సమ్మయ్య ,కొత్తపెల్లి ఉపసర్పంచ్ మేకల దొంగల కొమురయ్య, మడక ఐలయ్య,గద్దె కుమార్ స్వామి, గూడెల్లి చంద్రయ్య, బండారి మహేందర్, జి ఎం పి ఎస్ మండల కమిటీ సభ్యులు ఎల్లయ్య, గుంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మన్‌కి బాత్ కార్యక్రమం వీక్షించిన బీజేపీ శ్రేణులు



**హసన్ పర్తి, జూన్-29(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, హసన్ పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ123వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది. దేశ అభివృద్ధి, జాతీయ గౌరవం, ప్రజలలో చైతన్యం కలిగించే అంశాలపై ప్రధాని సందేశం ప్రతి కార్యకర్తలో నూతన ఉత్తేజాన్ని నింపిందని తెలిపారు.

కార్యక్రమంలోని ప్రధాని వివరించిన ముఖ్యాంశాలు

1) యోగా ప్రాధాన్యత – ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయడంలో యోగా పాత్రను వివరించారు.

2) ట్రాకోమా నిర్మూలన – భారత్‌లో ఈ కంటి వ్యాధి పూర్తిగా నిర్మూలించబడిందని గర్వంగా ప్రకటించారు.

3) ఆధ్యాత్మిక యాత్రలు–సంస్కృతి, వ్యక్తిగత శాంతిని పొందడంలో పుణ్యయాత్రల ప్రాముఖ్యతపై చర్చించారు.

4) ఎమర్జెన్సీ (1975) – ప్రజాస్వామ్యాన్ని హరించిన ఘట్టాన్ని గుర్తు చేస్తూ, న్యాయ వ్యవస్థను అణచివేయాలన్న ప్రయత్నాలను తీవ్రంగా విమర్శించారు. మొరార్జీ దేశాయ్, అటల్ బిహారీ వాజ్‌పేయ్ గారి ప్రసంగాల ఆడియోలు వినిపించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు దాసరి రాజు, మేకల హరిశంకర్, తాళ్ల శ్యామ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వర్ రావు, మండల కార్యదర్శి దాది మధుసూదన్, సీనియర్ నాయకులు మట్టెడు సుమన్, బూత్ అధ్యక్షులు రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

## యువతకు క్రికెట్ కిట్లు అందజేత

**రాయపర్తి, జూన్ 29, ప్రజాజ్యోతి:** మండలంలోని జగన్నాధపల్లి, ఊకల్, గ్రామంలోని యువకులకు ఆదివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత





క్రీడలపై మక్కువ చూపాలని అన్నారు.క్రీడలతో స్నేహ భావం పెరుగుతుందని అన్నారు. అనంతరం మండలంలోని సూర్య తండా,ఏకే తండా గ్రామాలలో ఇటీవల అనారోగ్యాలతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగా రెడ్డి,మండల పార్టీ ముఖ్య నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్,భాషబోయిన సుధాకర్, కుందూరు యాదగిరి రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, ఐత రవి, చందు లక్ష్మణ్, ఉబ్బని మధు, ఐత జంపి, పిరని రాజు, గారే నరేష్,దికొండ సంతోష్, కందుకూరి సమ్మయ్య, అద్దూరి కుమార్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఆర్యవైశ్య పట్టణ సంఘం మరియు భవనాన్ని కాపాడుకుందాం

**– ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో నినదించిన సంఘ సభ్యులు**
**– సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిధర్ రావు**

**వరంగల్ సిటీ, జూన్ 29(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని ఆర్యవైశ్య పట్టణ సంఘం ప్రస్తుత కార్యవర్గంపై లెక్కకు మించిన ఆర్థిక అభియోగాలు మరియు నిధుల దుర్వినియోగాలపై ఆదివారం నగరంలోని పట్టణ ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆహ్వాన కమిటీ సభ్యులు గట్టు మహేష్ బాబు, గోరంటల యాదగిరి, మాదంశెట్టి హరిబాబు, పుల్లూరు మధు, అనంతుల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మేళనానికి పెద్ద ఎత్తున ఆర్య వైశ్యులు తరలివచ్చారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురలీధర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తక్షణమే ఒక అడ్ హాక్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పూర్తిస్థాయిలో సంఘం ఆర్థిక లెక్కలు పరిశీలించి సభ్యులకు నివేదిక సమర్పించాలని అనంతరం తెలిపారు. వీలైనంత త్వరగా సంఘం ఎన్నికలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని సూచించారు. సంఘంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆహ్వాన కమిటీ సభ్యులు గట్టు మహేష్ బాబు మాట్లాడుతూ గత పాలకవర్గం అధ్యక్షుడు గుండా ప్రకాష్ రావు 13 సంవత్సరాల నుండి సంఘం లెక్కలు చెప్పకుండా, జనరల్ బాడీ మీటింగ్ పెట్టకుండా కాలయాపన చేస్తూ వస్తున్నారు. ఇప్పటివరకు ఎన్నికలు సైతం చేపట్టలేదు. ఎప్పుడు అడిగినా రేపు మాపు అంటూ దాటవేస్తూ కాలం గడుపుతున్నారు. ఇట్టి విషయంపై విసుకు చెందిన సంఘం సభ్యులు ఏకతాటిపైకి వచ్చి పూర్వపు పాలకవర్గాన్ని రద్దుచేసి త్వరలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించి



ఎన్నికలు జరుపుటకు నిర్ణయించినట్లు తెలిపారు. అందుకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేస్తున్నట్లు తెలిపారు. ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసినట్లు వారి ద్వారా సంఘంలో ఇప్పటివరకు జరిగిన ఆర్థిక కార్యకలాపాలను వెలికి తీసి సభ్యులకు తెలియజేస్తామని పేర్కొన్నారు. త్వరలో సంఘానికి ఎన్నికలు నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని సంఘంలో జరిగిన అవకతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సభ్యులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని ఎవరు అధైర్య పడనవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్య పట్టణ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఉద్యమకారుల దీక్షను జయప్రదం చేయండి

**– టియుఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న శాంతి యుత నిరాహారదీక్ష కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని టియుఎఫ్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్ర కమిటి అధ్యక్షుడు చీమ శ్రీనివాస రావు పిలుపుమేరకు ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించే దీక్ష కార్యక్రమాన్ని ములుగు జిల్లాలోని పది మండలాలకు చెందిన ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమ కారుల కోసం మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఉద్యమ కారుడికి ఎలాంటి షరతులు లేకుండా 250 గజాల ఇంటి అడుగు స్థలం, గుర్తింపు కార్డు,25000 పెన్షన్ స్కీమ్, ప్రత్యేక కార్పొరేషన్,హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.ప్రభుత్వ మెడలు వంచైన సరే హామీలను నెరవేర్చుకునే వరకు ఉద్యమకారుల పోరాటం ఆగదని పేర్కొన్నారు.

# విశ్వశాంతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**భీమదేవరపల్లి, జూన్ 29( ప్రజాజ్యోతి) :** ముల్కనూర్ శ్రీ విశ్వశాంతి విద్యాలయం పూర్వ విద్యార్థులు 2010–11 బ్యాచ్‌కు చెందిన వారు ప్రత్యేకమైన ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. గురువుల పట్ల కృతజ్ఞతతో, మిత్ర బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం రూపొందించబడింది. గురుః సాక్షాత్ పరబ్రహ్మ అనే భావనతో, గురువుల ఆశీస్సులతో ప్రారంభమైన ఈ సమావేశం, స్నేహబంధాన్ని గుర్తుచేస్తూ అనుభూతుల నిలయంగా నిలిచింది. మీ చిరునవ్వు తెలిసిన మిత్రుని కన్న, నీ కన్నీళ్ల విలువ తెలిసిన మిత్రుడు మిన్న అనే భావోద్వేగ సందేశం ఈ కార్యక్రమానికి ప్రాణం పోసింది. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి మహేందర్, దస్తరి ఉమామహేశ్వర్, చెప్యాల గోపాల్ రెడ్డి, తిరుపతాచారి, అనగాని శ్రీనివాస్, ఎల్కపల్లి శ్రీనివాస్, మొగిలి, రాములు, ఈశ్వర్, గుడికందుల విజయ్, పద్మ, గీత, జయ, అనిత తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ యజమానిపై కేసు నమోదు



**శాయంపేట జూన్ 29 ప్రజాజ్యోతి :** ఫర్టిలైజర్ యజమానిపై కేసు నమోదు చేసిన పోలీసులు, సిఐ రంజిత్ రావు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పత్తిపాక గ్రామంలో ఉండబడిన శ్రీ మల్లిఖార్జున ఎంటర్ ప్రైజెస్ ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ షాపు యజమాని బంక రాజేంద్రప్రసాద్ షాపులో ఆదివారం మండల వ్యవసాయ అధికారి గంగా జమున,సుప్రియ,పోలీసు సిబ్బందితో కలిసి ఆ యొక్క షాపులో తనిఖీలు చేయగా 9,600 రూపాయల విలువగల కాలం చెల్లినటువంటి నకిలీ పురుగుల మందులు ఉన్నట్టుగా గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# సింగర్ రామంచ సుమన్‌ను సన్మానించిన డిస్నీల్యాండ్ యాజమాన్యం





**దామెర, జూన్ 29 (ప్రజాజ్యోతి) :** డిస్నీల్యాండ్ పాఠశాలలో క్రియేటివ్ సండే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులలోని సృజనాత్మకతను ప్రోత్సహించే ఉద్దేశంతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ప్రత్యేక ఆకర్షణగా, "తరగతి గదిలో తలరాతను మార్చే గురువులారా" పాటతో ప్రఖ్యాతి గాంచిన గీత రచయిత మరియు గాయకుడు రామంచ సుమన్ గౌరవనీయ అతిథిగా విచ్చేశారు. మేనేజ్మెంట్ తరపున ఆయనను ఆత్మీయంగా సత్కరించి, ఆయన చేత కొన్ని పాటలు పాడించగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా స్పందించారు. అతిథి తమ మాటలతో విద్యార్థులను ఉత్సాహపరిచి, వారి ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థులు కూడా తమ ప్రతిభను బహిర్గతం చేస్తూ నృత్యాలు, పాటలు, మిమిక్రీ వంటి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ దయ్యాల సదయ్య అతిథికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసి ఈ రకమైన పాటలు మరియు కార్యక్రమాలు టీచర్లు మరియు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడతాయని మరియు వారిలో ఉన్న అంతర్గత శక్తులను వెలికి తీస్తాయని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం దయ్యాల మల్లయ్య, రాకేష్ భాను, దినేష్ చందర్, పవన్ కుమార్ లు మరియు విద్యార్థులు, టీచర్స్ పాల్గొనడం జరిగింది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**పరకాల, జూన్ 29, ప్రజాజ్యోతి :** నడికూడ మండలం పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో 2007 ౼08 విద్యా సంవత్సరంలో ఏడవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. పూర్వ విద్యార్థులు దీపక్, మౌనిక గతంలో మరణించినందున వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. 17 సంవత్సరాల తర్వాత జరిగిన ఈ సమావేశంలో అప్పటి పూర్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరే బిక్షపతి మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని వృత్తిలో ఉన్న గౌరవం మరేవృత్తిలో లేదన్నారు. 2007 ౼ 08 విద్యా సంవత్సరంలో ఏడవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడడం అభినందనీయం అన్నారు. కలసివుంటే కలదు సుఖమని విద్యార్థులందరూ ఒకరి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ పాఠశాల గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పటి టీచర్లను పూర్వ విద్యార్థులు శాలువా మేమంటో లతో సన్మానించారు. ఆటలు పాటలుతో కార్యక్రమము సందడిగా సాగింది. అప్పటి టీచర్లు ఎక్కటి దేవేందర్ రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి, ఇనుగాల కవిత, రాజ్య లక్ష్మి, వసంత రాణి, ఎం.రామయ్య, అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి, సాంబయ్య. పూర్వ విద్యార్థులు శివ కృష్ణ, శిరీష ,మౌనిక, ముత్యం రావు, ప్రవీణ్, శ్రీవీణ, చైతన్య, మాధురి, ఆరిఫ్, హరీష్, అన్వర్, కర్ణాకర్, అఫ్రోజ్, వెంకటేష్, నవీన, ఊహ, సబిత పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఇంచార్జ్ గా ఈ.వి. శ్రీనివాస్ రావు



**హన్మకొండ జిల్లా ప్రతినిధి జూన్ 29, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, భువనగిరి ఇంచార్జ్ ఈ.వి. శ్రీనివాస్ రావు నియమితులైన సందర్భంగా ఆయనను తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ ఘులాం అఫ్జల్ బియాబానీ (జనాబ్ ఖుస్రూ పాషా) సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు బట్టి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ అబూ భక్కర్ పాల్గొన్నారు.

# ఈదుముడి పోస్టర్ ఆవిష్కరణ



**హనుమకొండ ప్రతినిధి జూన్ 29 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా కాకతీయ యూనివర్సిటీ లో జులై 7 న జరగబోయే తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో చలో ఈదుముడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం టీఎంజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర నాయకులు బూర్గుల నాగేందర్, తక్కళ్ళపల్లి రాజేందర్ లు మాట్లాడుతూ జులై 7న ప్రకాశం జిల్లా ఈదుముడిలో అమరవీరుల సంస్మరణ కార్యక్రమ చేపడుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు రాష్ట్రంలో ఉన్న మాదిగ మాదిగ ఉపకులాల జర్నలిస్టులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేష్, మైలారపు ప్రేమ్ కుమార్ రాష్ట్ర కార్యదర్శిలు ఏ కరుణాకర్, సుక్క అశోక్, రాష్ట్ర అధికార ప్రతినిధి పెండ్యాల సుమన్ కోశాధికారి కుమ్మరి ముఖేష్ రాష్ట్ర నాయకులు బొట్ల సధానందం,లంక స్వామి, సిరిసిల్ల అనిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కోడెపాక భాస్కర్ జిల్లా నాయకులు ప్రసాద్, రవిచందర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిగరెట్లలో గంజాయి నింపుకొని తాగుతున్న యువకులు అరెస్ట్

**శాయంపేట జూన్ 29 ప్రజాజ్యోతి :** సిగరెట్లలో గంజాయి నింపుకొని తాగుతున్న యువకులను అరెస్టు చేసిన పోలీసులు, సిఐ రంజిత్ రావు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తహరపూర్ గ్రామ శివారులోనీ గుట్టల వద్ద ఆరుగురు వ్యక్తులు సిగరేట్ల లో గంజాయి నింపుకొని తాగుతున్నారని సమాచారం మేరకు పోలీసులు వారి వద్దకు వెళ్లి ఇద్దరు వ్యక్తులను పట్టుకోగా మిగతా నలుగురు వ్యక్తులు పారిపోవడంతో కొప్పుల గ్రామానికి చెందిన తరాల శ్రావణ్, వరంగల్ బాలాజీ నగర్ కు చెందిన గంధం శివ ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి డ్రగ్ చెకింగ్ కిట్ ద్వారా మూత్ర పరీక్ష జరిపించగా వారు గంజాయి సేవించినట్టుగా నిర్ధారణ కావడంతో ఎస్సై పరమేష్ వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని, యువత ఎక్కడైనా గంజాయి సేవించినట్టుగా అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, గంజాయి సేవించిన వారికి డ్రగ్ చెకింగ్ కిట్టు ద్వారా పరీక్షలు జరిపి వారిపై కేసు నమోదు చేసి, చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గెల్లు శ్రీనివాస్ యాదవ్ ని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం..

- అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి
- మీ ఉడుత ఊపులకు, అక్రమ అరెస్ట్ లకు, మీ తాటాకు చప్పుళ్లకు అస్సలే బయపడేదే లేదు

దేవరకొండ, జూన్ 29(ప్రజా జ్యోతి ):



బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ గారిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.ఆదివారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ....... అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.మీ ఉడుత ఊపులకు,అక్రమ అరెస్ట్ లకు, మీ తాటాకు చప్పుళ్లకు అస్సలే బయపడేదే లేదు అని ఆయన అన్నారు.మహా టీవీ చిన్న గ్లాస్ పగులుతేనే బాధడుతున్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కేటీఆర్‌పై అసత్య ప్రచారం చేసిన మహా టీవీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు.ఇక్కడ రేవంత్ రెడ్డి,అక్కడ చంద్రబాబు నాయుడు హైరానా చేస్తున్నారు అని ఆయన తెలిపారు.మహా టీవీ యాజమాన్యం కేటీఆర్ గారి పై వ్యక్తిగతంగా ఆరోపణలు చేసింది అని ఆయన తెలిపారు.కేటీఆర్ గారితో పాటు వారి కుటుంబసభ్యుల పరువు తీసే విధంగా ప్రసారాలు చేశారు అని ఆయన అన్నారు.

## విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

కనీస విద్యార్హతలు లేని టీచర్లతో బోధన

తక్షణమే పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేతావత్ బాబురామ్ నాయక్

దేవరకొండ, జూన్ 29(ప్రజా జ్యోతి ):

తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యా హక్కు చట్టం కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. ఈ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పాటించకుండా, విద్యార్థులపై మానసిక ఒత్తిడిని కలిగించే విధంగా స్వచ్ఛందంగా



సిలబస్ తయారు చేసుకుంటూ, విద్యను వ్యాపార వేదికగా మలుస్తున్నాయి. ప్రస్తుతం అనేక పాఠశాలలు సొంత పబ్లికేషన్ పుస్తకాలను బలవంతంగా అమ్ముతూ, వేల రూపాయలు వసూలు చేస్తున్నాయి ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను ఖాతరచడం లేదు కనీస విద్యార్హతలు లేని టీచర్లతో బోధన నిర్వహిస్తున్నారు శౌచాలయాలు, మౌలిక వసతులు లేకుండా పిల్లల భద్రతను పట్టించుకోవడంలేదు ప్రభుత్వ అనుమతి లేకుండానే తరగతులు నడుపుతున్నారు ఇది పూర్తిగా విద్యా హక్కు చట్టానికి, విద్యార్థుల హక్కులకు వ్యతిరేకం. ఈ అంశంపై జాతీయ బాలల హక్కుల సంరక్షణ సంఘం కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఏప్రిల్ 15న దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాసి, అన్ని పాఠశాలలు తప్పనిసరిగా రూపొందించిన పాఠ్యపుస్తకాలను మాత్రమే పాటించాలని స్పష్టం చేసింది. ఎవరైనా తమ సొంత కోర్సులు అమలు చేస్తే, వారికి జువెనైల్ జస్టిస్ చట్టం కింద చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ సందర్భంగా కేతావత్ బాబురామ్ నాయక్ స్పష్టం చేశారు: విద్య అనేది వ్యాపార దండగ కాదు. కార్పొరేట్ పాఠశాలలు పిల్లల భవిష్యత్తును లాభదండగగా మలుస్తూ, చట్టాలను ఉల్లంఘిస్తున్నాయి. ఇది అప్రజాస్వామికం. విద్యా శాఖ తక్షణ స్పందన ఇవ్వాలి.

**మా యొక్క ముఖ్య డిమాండ్లు**

1. డీఈవో మరియు ఆర్ జె డి లాంటి సంబంధిత అధికారులపై సమగ్ర విచారణ జరపాలి
2. ఎన్సీఈఆర్టీ పాఠ్యపథకాలను తప్పనిసరిగా అమలు చేయించాలని జిల్లా స్థాయి ఉత్తర్వులు ఇవ్వాలి
3. విద్యా శాఖ అన్ని జిల్లాలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి
4. విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి
5. విద్యార్థుల హక్కులను ప్రాథమికంగా పరిరక్షించేందుకు ప్రత్యేక తనిఖీ బృందాలు నియమించాలి

ఈ సమస్యపై చర్యలు తీసుకోకపోతే, విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా చైతన్యం తీసుకురావడమే మా లక్ష్యం అని వారు తెలిపారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి..!

- సీఐటీయూ నాయకులు

మిర్యాలగూడ, జూన్ 29,(ప్రజాజ్యోతి):

జులై 9 న జరిగే కార్మికుల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని



సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రామ్మూర్తి లు కోరారు. ఆదివారం స్థానిక ఎఫ్ సి ఐ వద్ద సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె కరపత్రాలతో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని తూట్లు పొడిచేందుకుప్రయత్నిస్తుందని ఆరోపించారు. కార్మికుల 26 చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడులను అమలు చేస్తుందని విమర్శించారు. కొత్త చట్టాల వల్లకార్మికులు శ్రమదోపిడికి గురవుతారని శ్రమకు తగ్గ వేతనం అంద దని, కార్మికుల సంక్షేమం కనుమరుగుఅవుతుందన్నారు. భవిష్యత్తులో కార్మికులకు పని దొరకకుండా పోతుందని దానివల్ల వారికుటుంబాలు వీధిన పడే అవకాశం ఉందన్నారు. కొత్తగా అమలు చేస్తున్న లేబర్ కోడులను రద్దు చేయాలని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ రోజున కార్మికులు తమ పనులను బంద్ చేసి సమ్మెలోపాల్గొని స్తంభింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్నాయకులు అంజన్ రావు, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## మీడియాపై దాడులు కరెక్ట్ కాదు..!

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, జూన్ 29,(ప్రజాజ్యోతి):



ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న మీడియాపై కొందరు దుండగులు దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. ఆదివారం పట్నంలోని క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ శనివారం హైదరాబాద్ పట్టణంలోని మహాన్యూస్ ప్రధాన కార్యాలయం పై కొంతమంది దుండగులు రాళ్ళు, కర్రలు, ఇనుప రాడ్లు ధరించి విచక్షణ రహితంగా దాడులకు పాల్పడటం, సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడటం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్యంలో సమస్యలేమన్నా ఉంటే అనేక పరిష్కార మార్గాలు ఉన్నాయని,ఇలాదాడులకు పాల్పడటం సరైనది కాదన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని విచ్చలవిడిగా దౌర్జన్యానికి పాల్పడుతూ ఉంటే తమ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని అన్నారు.చట్ట ప్రకారం దుండగులపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. మహా న్యూస్ యాజమాన్యానికి, మీడియా సోదరులకు అండగా ఉంటామని అన్నారు.

# రావమ్మ మహాలక్ష్మీ..

## -పల్లె వెలుగు బస్సు ఎక్కడ..??

- పల్లెలో కనిపించని పల్లెవెలుగు బస్సులు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామీణ విద్యార్థులు, మహిళలు




నిడమనూరు,జూన్ 29(ప్రజాజ్యోతి):

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒకటి ఉచిత మహిళా బస్సు ప్రయాణం ఈ పథకం బాగానే ఉన్నా కానీ పల్లెటూర్లకు చేరని పల్లె వెలుగుల బస్సుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.పల్లెటూరు మహిళలు తమ గ్రామాలకు రోడ్లు ఉన్న కానీ ఇంకా మాకు బస్సులు రాకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. పల్లెటూరు నుండి పట్నం రావాలంటే ఆటోల వైపే చూడాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. కరోనా కంటే ముందు ప్రతి పల్లెకి బస్సులు చేరేవని కరోనా కాలం తర్వాత పల్లెలకు బస్సులు వంపించడమే మానేశారని వాపోతున్నారు. పథకం అద్భుతంగా ఉన్న తమ దరిచేరినప్పుడు వీటివల్ల ఏమిటి ఉపయోగం అని వ్యక్తం చేస్తున్నారు. అనేక ప్రాంతాల ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం బయటికి వెళ్లాలంటే ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. కేవలం జాతీయ రహదారులపై మాత్రమే మారుమూల ప్రాంతాల నుండి ప్రజలు, విద్యార్థులు తంటాలు పడి ప్రధాన రహదారులకు చేరుకున్న సమయానికి ఆర్టీసి బస్సులు రాక, పల్లెల నుండి మండల నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర కేంద్రాలకు చేరుకునే ప్రయత్నంలో మళ్లీ ప్రైవేట్ వాహనాలపై ఆధారపడే పరిస్థితి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుంది. ప్రభుత్వ నిర్ణయం బాగానే ఉన్నా అసలు బస్సులు రాని పల్లెల నుండి మహిళలు ఏలాప్రయాణం ఎలా చేస్తారనే ప్రశ్న తలెత్తుతోంది. గత పాలకుల నిర్లక్ష్యమే వల్లన పల్లె వెలుగు బస్సులు మొత్తం ప్రధాన పట్టణాలకు పరిమితం కావడంతో ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించే ప్రజలు అధిక రవాణా ఛార్జీలతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికి గ్రామీణ ప్రాంతాలకే కాదు కొన్ని మండల కేంద్రాల్లో కూడా బస్సు సౌకర్యం లేదంటే అతిశయోక్తి కాదు. నూతన సర్కార్ మహిళా సౌలభ్యం కోసం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం హర్షించదగ్గదే

**పల్లెల్లో నివసించే ప్రజల రవాణా సౌకర్యం కోసం పల్లె వెలుగు బస్సులు నడిచేవి. రాష్ట్ర ప్రభుత్వం పల్లె వెలుగు పేరుతో ఆర్టీసీ బస్సులను పల్లెల్లో ప్రవేశపెట్టి నడిపించేది. కానీ అవి ఇప్పుడు కనిపించడం లేదు. కేవలం పట్టణానికి పరిమితం కావడంతో పల్లెల్లో రవాణా అస్తవ్యస్తంగా మారిందని గ్రామీణ విద్యార్థులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి బస్సు సౌకర్యం లేని గ్రామాలను పరిశీలించి పల్లెల్లో పల్లె వెలుగు బస్సులు నడిపే విధంగా కృషి చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం పూర్తిస్థాయిలో అందేవిధంగా చూడాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే నిడమనూరు మండలానికి చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు రవాణా సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు తమ వినతులు సమర్పించారు. ఇప్పటికైనా ఆర్టీసీ స్పందించి బస్సులను ప్రవేశపెట్టి రవాణా సౌకర్యం కల్పించాలని నిడమనూరు మండల ప్రజలు కోరుతున్నారు.**

కానీ, ఆ పథకం సంపూర్ణంగా అమలు జరిగి ప్రతి మహిళకు న్యాయం జరగాలంటే ప్రతి పల్లెవెలుగు రావాలని ప్రభుత్వం దానిపై దృష్టి సారించాలని పల్లెటూరు గ్రామాల మహిళలు కోరుతున్నారు.పల్లెకు పల్లె వెలుగు రావడం వల్ల ప్రజలు విద్యార్థులుకు కూడా చాలా మేలు జరుగుతుందని సురక్షిత ప్రయాణం కూడా అందుతుందని ఆర్థిక నష్టం కూడా జరుగదని అంటున్నారు. ఈ విషయమై కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు తొందరగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పల్లెల్లో ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించేలా చూడాలని మహిళలు అంటున్నారు.

**-నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఇలా...**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గతంలో 189 గ్రామ పంచాయతీలతో పాటు నూతనంగా మరో 06గ్రామ పంచాయతీలు ఏర్పాటు కాగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మొత్తం 196 గ్రామ పంచాయతీలల్లో సుమారు 100 గ్రామాలకు ఆర్టీసీ బస్సులు తిరగడం లేదని పలువురు పేర్కొంటున్నారు. ముఖ్యంగా నిడమనూరు మండలంలో 10 గ్రామ పంచాయతీలకు మినహా మిగిలిన 19 పంచాయతీలకు బస్సు సర్వీస్ లేవని పలువురు ఆరోపించారు. దీంతో పాటు నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో ప్రతి గ్రామానికి బస్సులను పునఃప్రారంభించాలని ప్రజలు ,అధికారులు కోరుతున్నారు.

# కదం తొక్కిన కలం కార్మికులు..!

## మహా న్యూస్ కార్యాలయంపై దాడిని నిరసిస్తూ జర్నలిస్ట్ ల ర్యాలీ

మిర్యాలగూడ, జూన్ 29,(ప్రజాజ్యోతి):

రాష్ట్ర రాజధాని లో మహాన్యూస్ ప్రధాన కార్యాలయం పై బి ఆర్ఎస్ కార్యకర్తల చేపట్టారు. పెద్ద ఎత్తున చేరుకున్న జర్నలిస్టులు సాగర్ రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహం నుండి ఆర్టీసీ బస్టాండ్ ఖండించాలంటూ, పత్రికా స్వేచ్ఛను కాపాడా లంటూ నినాదాలు చేస్తూ జర్నలిస్టులు పెద్ద ఎత్తున ప్రదర్శన




దాడిని ఖండిస్తూ నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం వరకు ర్యాలీ నిర్వహించారు. మీడియాపై జరుగుతున్న దాడులనుప్రజాస్వామ్యవాదులు నిర్వహించారు. నగరంలో నడిబొడ్డున మహా న్యూస్ కార్యాల యం పై దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డీఎస్పీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులుమాట్లాడుతూదేశం లో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియాపై అనేకచోట్ల జరుగుతున్న దాడులనుఖండించాలన్నారు.మహా న్యూస్ కార్యాల యం పై రాళ్లు, ఇనప రాడ్లు, కర్రలు ధరించి మూకుమ్మడిగా దాడి చేయడం, సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడడం హేయమైన చర్య అన్నారు.ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛ ను అణచివేసే ఇలాంటి సంఘటనలను పునరావృతం కాకుండా ప్రభుత్వం జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో మీడియా పాత్ర కీలకమని, మీడియా లేకుండా ఉద్యమం ముందుకు సాగేది కాదంటూ అనేక సందర్భాలలో బారాస అధినేత ప్రకటించిన సందర్భాలు ఉన్నాయన్నారు. అలాంటిది ఉద్యమ పార్టీగా చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు మీడియా లో వెలువరించే నిజాలను జీర్ణించుకోలేక దాడులకు పాల్పడడం దుర్మార్గమైన చర్యఅని అన్నారు.దాడులకు పాల్పడిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమిదుద్దీన్, ఎం డి అస్లాం, అయూబ్, గుండెపురివెంకన్న,గుండా మహేష్,కందుల రాంప్రసాద్, మంద సైదులు, గద్దల జయరాజ్, పాలకూరి నాగరాజుగౌడ్, ఎం నాగేందర్, అరుణ్ కుమార్, ఉప్పతల మహేష్,నడ్డిశివకృష్ణ,సత్య మహేష్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ అరికట్టాలంటూ విద్యాశాఖ కమిషనర్ కు వినతి

**మిర్యాలగూడ, జూన్ 29,(ప్రజాజ్యోతి):**

ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని తక్షణమే అరికట్టాలని ఆదివారం హైదరాబాదులో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్ ని ప్రత్యేకంగా కలిసి బీసీ విద్యార్థి,యువజన సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ లు మాట్లాడుతూ మిర్యాలగూడపట్టణంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్య హక్కుచట్టం నిబంధన లను ఉల్లంఘిస్తూ ఎల్కేజీ విద్యార్థికి సైతం సంవత్స రానికి సుమారు 85,000 రూపాయల ఫీజు,అడ్మిషన్ ఫీజు పేరిట 10,000 రూపాయలు తీసుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లాపట్టిపీడిస్తున్నారని ఆరోపించారు.ప్రైవేటు పాఠశాలలయాజమాన్యాలు స్కూలు ఆవరణ లోనేపాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాము, షూస్, బెల్టు, టై అధిక ధరలకు విక్రయిస్తున్నారని విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ విద్యాశాఖ అధికారులు పట్టించుకోకుండా నిద్ర అవస్థలో ఉండటం సిగ్గుచేటని అన్నారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలుతరగతుల వారీగా



తీసుకుంటున్న ఫీజుల వివరాలను తక్షణమే నోటీస్ బోర్డులో ఉంచే విధంగా చర్యలు తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్ కి ఫిర్యాదు చేయగా కమిషనర్ స్పందించారని,రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్ర ణ చట్టం అమలు గురించి తీవ్రంగా పరిశీలిస్తుందని త్వరలోనే ఆ కల సాకారం అవుతుందని అన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, శ్రీనివాస్, రాజు,సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం

నడిగూడెం, జూన్ 29, ప్రజా జ్యోతి:

మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టారు. మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచార నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరిచారు. అవగాహన కల్పించారు. మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి



హానికరమని నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. అదేవిధంగా ఫ్లెక్సీ చేత పట్టుకొని విచిత్ర వేషాధారణతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలని యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాలన్నారు. మత్తు పదార్థాలను దరిచేరనీయవద్దన్నారు. ఉపాధ్యాయుడు ప్రభాకర్ చేస్తున్న ప్రచారం అభినందనీయమన్నారు. అందరి సహకారంతో గ్రామాల్లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ స్వేచ్ఛ కు ఘన నివాళులు అర్పించిన విలేకరులు

మిర్యాలగూడ, జూన్ 29,(ప్రజాజ్యోతి):

ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డ మహిళా జర్నలిస్ట్ స్వేచ్ఛ చిత్రపటానికి ఆదివారం పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ పేదరికంలో పుట్టి, ఎంతో పట్టుదలతో జర్నలిస్టుగా ఎదిగి పలు ప్రముఖ ఛానల్లో యాంకర్ గా పనిచేసిన స్వేచ్ఛ అర్ధంతరంగా ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. ఇలాంటి పరిస్థితి ఏ జర్నలిస్టుకు రాకూడదని కోరారు. ఆమె ఆత్మహత్య పై పలు ఆరోపణలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం పూర్తి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, ఎండి అస్లాం, అయూబ్,వెంకన్న, మహేష్, మంద సైదులు, రాంప్రసాద్, జయరాజ్, నాగరాజు, నాగేందర్, అరుణ్, సతీష్, ఉమర్, శివకృష్ణ, సైదులు, శ్యామ్, కొండలు,రాజారాం, రవి తదితరులు పాల్గొన్నారు.



## నేటి యువతకు ఆదర్శనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న

సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేసిన సిఐ చరమందరాజు

గరిడేపల్లి,జూన్ 30(ప్రజా జ్యోతి):

తాడిత పీడిత ప్రజల కోసం స్వచ్ఛమైన పోరాటాలు చేసిన సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడ ని హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచరికపు వ్యవస్థలో జమీందారు జాగిర్దా ర్ ఆగడాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన సామాన్యుడు బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చు అని నిరూపించిన యోధుడు పాపన్న మహారాజ్ అని కొనియాడారు. భారతదేశ చరిత్రలో బహుజన వీరునికి దక్కాల్సిన గౌరవం దక్కలేదని కానీ లండన్ మ్యూజియంలో బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ పేరు సజీవ



సాక్ష్యంగా నిలిచిందన్నారు. పాపన్న విగ్రహం ఏర్పాటుకి అకుంఠిత దీక్షతో పనిచేసిన యువకులను అభినందించా రు.యూత్ ఆధ్వర్యంలో సీఐ చరమంద రాజు ఎస్సై నరేష్ లను శాలువాలు కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్,గౌడ సంఘం నాయకులు అనంతు కరుణాకర్ గౌడ్,బత్తిని ధర్మయ్య గౌడ్,చామకూరి గురుస్వామి గౌడ్,నేలపట్ల వెంకటేశ్వర్లు గౌడ్,చామకూరి అంజి గౌడ్,బత్తిని శివ, పోలంపల్లి అంజి,మండవ రవికుమార్,పోలంపల్లి హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆషాఢ బోనాల వేడుకలు





**రాజంపేట, జూన్ 29 (ప్రజా జ్యోతి)** ఆషాఢ మాసం సందర్భంగా రాజంపేట మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో గ్రామదేవతలకు బోనాలు సమర్పించే కార్యక్రమం ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు చేతిలో బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని, అమ్మవారికి దీపదూప నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు. మేళతాళాల మధ్య జరిగిన ఈ వేడుకలో పౌరాణిక శబ్దాలు మార్మోగగా, ఆలయ ప్రాంగణంలో గ్రామదేవతలకు మేకలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రకృతి కోనెలో, చెట్ల నీడల మధ్య భక్తులు సంఘబంధంతో సమూహ భోజనం చేశారు. ఈ భక్తిపూరిత వాతావరణం వేడుకలను మరింత విశిష్టం చేసింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు బద్రిస్వామి, ఉపాధ్యక్షులు గడ్డమీది యాదయ్య, సలహాదారు సల్లగారిగే నారాయణ, కోశాధికారి తలమడ్ల భూమయ్య, సభ్యులు తలమడ్ల అంజవ్వ, గడ్డమీది లావణ్య, బకోల శివలక్ష్మి, సంఘ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులకు ఆత్మీయ సమ్మేళనంతో అపూర్వ స్పందన





**దోమకొండ ప్రజాజ్యోతి జూన్ 29.** దోమకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల చెంది 1984, 85 సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుత నిర్వహిస్తున్న విధులతోపాటు వారి కుటుంబాల ప్రస్తుత నిర్వహణ తదితరాంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని జ్ఞాపికలను అందజేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను వారిని సన్మానించి జ్ఞాపికలను అందించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసుకొని తిరిగి పరిచయాలు చేసుకున్నారు. నాటి గురువులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం విందులో పాల్గొని సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో నాటి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజంపేట మండలంలో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి



**రాజంపేట జూన్ 29 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సోమవారం రాజంపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పర్యటించనున్నారు. ఆయన పర్యటనలో రాజంపేట పొందుర్తి, తలమడ్ల, శివాయిపల్లి, పెద్దపల్లి, ఆరేపల్లి, ఆరేపల్లి తండా గ్రామాలను సందర్శిస్తారు. ఈ సందర్భంగా పలు కుల సంఘాల భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగనున్నాయి. ఎమ్మెల్యే పర్యటన విజయవంతం కావాలని బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు ఐక్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. సంపత్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన వసతులు కల్పించేందుకు ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారు. ప్రతి కార్యకర్త, ప్రతి కుల సంఘ నాయకుడు సమన్వయం సాధించి పర్యటనను సఫలీకరించాలి, అని తెలిపారు. పాల్గొననున్న గ్రామస్థులు, నాయకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లను కొనసాగిస్తున్నారు. పర్యటన సందర్భంగా అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారం పై స్థానికులతో ఎమ్మెల్యే చర్చించే అవకాశం ఉందని సమాచారం.

## మాదిగ సేవా సమితి ఆధ్వర్యంలో
## తీర్మానం నిర్వహించడం జరిగింది





**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ 29:** కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంగని శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో ఎవరైనా చనిపోయినప్పుడు వారి కుటుంబానికి 30 వేల రూపాయలు ఆర్థికంగా సహాయం చేయాలని, ఎవరిదైనా ఇల్లు కాలి పోయినప్పుడు ఒక పదివేల రూపాయలు, పిల్లల పెళ్లిళ్ల కోసం పుస్తే మెట్టెలు సహాయం చేయాలని, హాస్పిటల్లో యాక్సిడెంట్ లేదా అనారోగ్య సమస్యలతో అడ్మిట్ అయి ట్రీట్మెంట్ తీసుకునే సమయాలలో పదివేల రూపాయలు, మరియు ట్రీట్మెంట్ తీసుకొని అదే మనిషి చనిపోయినప్పుడు ఇంకా 20 వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని తీర్మానం చేశాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాళ్లుఫరీద్ పెట్ బట్ట రాజు సన్నపల్లి శంకర్ జి, సింగరాయపల్లి శివోల్ల శ్రీకాంత్, సింగరాయపల్లి శివోల్ల మల్లేష్, సింగరాయపల్లి తెడ్డు రాజనర్సు భవానిపేట్ గంగని రాజేందర్, గర్గుల్ చిట్టపురం శంకర్ కన్నపురం డప్పు రాజనర్సుకన్నపురం శాగ నవీన్ కన్నపురం జానీతిమ్మక్పల్లి గొర్రె రాములు తిప్పాపూర్ తుడుం పోచయ్య జంగంపల్లి లస్కర్ రాజు కృష్ణాజివాడి బందెల సంజీవ్ నరసన్నపల్లి ఏలూరి బాలయ్య మాదిగ సేవా సమితి.

## నిజాంబాద్ ఎంపీ అరవింద్ వల్లే పసుపు బోర్డు సాధ్యమైంది



**ఇందల్వాయి, మండల ప్రజా జ్యోతి న్యూస్** నిజామాబాద్ జిల్లాకు కేంద్ర హెూంశాఖ మంత్రి పర్యటన ఉన్నందున ఇందల్వాయి మండలం నుండి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మహిళలు, నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. అనంతరం మీడియాతో మండల అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు రావడానికి ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి వలన సాధ్యమైంది అన్నారు. గతంలో రైతులకు పసుపు గిట్టుబాటు ధర ఉండేది కాదన్నారు,నేడు పసుపు బోర్డు నిజామాబాద్ జిల్లాకు రావడంతో రైతులకు అన్ని విధాల గిట్టుబాటు ధర కల్పించేందుకు భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందన్నారు. పసుపు బోర్డు నిజామాబాద్ జిల్లాకు కేటాయించడం పట్ల రైతులలో ఆనందం వ్యక్తమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు సవిత,బిజెపి నాయకులు, ఉంగరాల శ్రీను, భాస్కర్ రాజు నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

### బాన్సువాడ నియోజకవర్గ
## యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం






**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూన్ 29.** ఆదివారం బాన్సువాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం రివ్యూ మీటింగ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ అమృత జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి , బాన్సువాడ మునిసిపల్ కౌన్సర్ కాసుల రోహిత్ , బాన్సువాడ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్ ,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ,నేమాని రఘు ,మండల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.

## దోమకొండలో భూలక్ష్మి మహాలక్ష్మి దేవిలకు బోనాల సమర్పణ



**దోమకొండ ప్రజాజ్యోతి జూన్ 29.** దోమకొండ మండల కేంద్రంలో శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి దేవి లకు ఆదివారం బోనాలు సమర్పించారు. మండల కేంద్రంలో ని సమాధి గడ్డ ప్రాంతంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భూలక్ష్మి మహాలక్ష్మి దేవి లకు ప్రతి ఏటా మాదిరిగా ఈ సంవత్సరం బోనాలను సమర్పించారు. అమ్మవారికి అభిషేకాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించారు. ఆలయం కు వచ్చిన భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, దోమకొండ ప్రజలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం విజయవంతం
### – డాక్టర్ బాలును ప్రత్యేకంగా అభినందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూన్ 29.** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ 12 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఐవిఎఫ్ సికింద్రాబాద్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన బెలిదె రవికుమార్ మరియు సభ్యులందరినీ అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐవిఎఫ్ 12వ వార్షికోత్సవం సందర్భంగా విజయవంతంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్న ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను అభినందించడం జరిగింది.మూడు వేల యూనిట్ల రక్తాన్ని తలసేమియా చిన్నారుల కోసం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర కమిటీ నాయకులు పబ్బ చంద్రశేఖర్,కటకం శ్రీనివాస్,డాక్టర్ నీల శ్రీధర్,ఐవిఎఫ్ సికింద్రాబాద్ జోన్ నాయకులు తిరువీధి ప్రభాకర్,నాగమల్ల సురేందర్ గుండా శ్రీనివాస్,కూనిశెట్టి వెంకటేశ్వరరావు,కొమ్మూరి భాస్కర్,బూశెట్టి శ్రీనివాస్,ఉప్పల వేణుగోపాల్,కోలా సురేష్,గంగాధర్ లు పాల్గొనడం జరిగింది.

### మంత్రి సీతక్కను
## కలిసిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి



**ఇందల్వాయి ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా తొలిసారిగా రావడంతో నిజామాబాద్ క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి మంత్రి సీతక్క దృష్టికి ముదిరాజుల పట్ల ప్రభుత్వపరంగా అన్ని విధాల కృషి చేయాలని కోరారు. అలాగే రిజర్వేషన్లలో సైతం తమకు న్యాయం చేయాలని కోరారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ సత్వరమే ముదిరాజులకు రానున్న రోజులలో మంచి అవకాశాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె అన్నారు.

## 2000, 2001 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**పాల్వంచ ప్రజాజ్యోతి జూన్ 29.** పాల్వంచ మండలం పరిదీ పేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల కు చెందిన 2000, 2001 సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అప్పటి పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను అప్పటి తోటి విద్యార్థులతో గుర్తు చేసుకున్నారు. విద్యాభ్యాసం చేసే చిన్ననాటి జ్ఞాపకాలను వేసుకుంటూ ఒకరికొకరు పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుతం వారు చేస్తున్న పనులతో పాటు వారి కుటుంబాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తానికి ఒకరికొకరు క్షేమాలను తెలుసుకొని విందుల్లో పాల్గొన్నారు. అనంతరం పూర్వ ఉపధ్యాయులు ను శాలువలతో, జ్ఞాపికలను అందించి ఘనంగా సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు టి గణేష్, ఐరన్ నర్సయ్య కొంగల వెంకటి సిహెచ్ రాములు టి రామిరెడ్డి అటెండర్ మల్లేశం పూర్వ విద్యార్థులు కోలా బాలాగౌడ్ పంపరి నాగరాజ్ సంటోల్ల రాజేష్ మిరుదొడ్డి సత్యం ఎస్.కె ఇమామ్ సిహెచ్ రమేష్ డి రాజనర్స్ ఎస్ కె నజీర్ ఎస్ కే షాదుల్ ఎన్ నరేష్ రెడ్డి సురేందర్ రెడ్డి రాజిరెడ్డి కే ఆంజనేయులు జి ఆంజనేయులు, శ్రీకాంత్ సంతోష్ రెడ్డి ఆర్ నర్సింలు బి మధు రజని అంజమ్మ మంజుల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన యువతరం యూత్



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన యువతరం యూత్ సభ్యులు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న గౌరు రమేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం రూపంలో ఆదివారం పదకొండు వేల రూపాయలు అందజేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గౌరు రమేష్ చికిత్స పొందుతున్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సాయం చేయడానికి పెద్ద మనసుతో మరికొందరు ఆర్థిక సాయం చేయాలని యువకులు కోరారు. ఈ కార్యక్రమంలో యువతరం యూత్ సభ్యులు తుప్ప సాయిబాబా,కమ్మరి శివ, ఎరుకల దేవేందర్, కటికల గంగాధర్, కేపీ గంగారం,కమ్మరి పెద్ద కాశిరాం, పాశం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు స్వాగతం పలికిన ఇందల్వాయి కాంగ్రెస్ మండల నాయకులు



**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కాంగ్రెస్ నాయకులు మంత్రి సీతక్కగు ఘన స్వాగతం పలికారు నిజామాబాద్ జిల్లా ఇంచార్జి సీతక్క ను కలిసి స్వాగతం పలికిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి తో పాటు టిపిసిసి డెలిగేట్ , నిర్మల్ జిల్లా పరిశీలకుడు శేఖర్ గౌడ్ శాలువతో సన్మా నించారు.నిజమాబాద్ లో ఆదివారం జాతీయ పసుపు బోర్డు కార్యాలయము ప్రారంభోత్సవ కార్య క్రమంలో, అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు బస్వా గార్డెన్స్ లో పసుపు రైతులతో జరిగే జాతీయ పసుపు బోర్డు ఆధ్వర్యంలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు.దనసరి. అనసూయ సీతక్క నూతనంగా జిల్లా ఇంఛార్జి మంత్రిగా నియమితులైన తర్వాత మొదటి సారి జిల్లాకు విచ్చేస్తున్నారు.వీరి వెంట తుమ్మల. నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ మంత్రివర్యులను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే పుష్ప గుచమ అందించి ఆహ్వా నించారు.

## "ఇందిరమ్మ" లబ్ధిదారులకు ప్రత్యేక రుణాలు
### – ఏపిఎం కుంట గంగాధర్




**కమ్మర్పల్లి ప్రజా జ్యోతి న్యూస్** ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రత్యేకంగా ఐకెపి నుంచి రుణాలు ఇచ్చే వెసులుబాటును రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని కమ్మర్పల్లి ఐకెపి ఎపిఎం కుంట గంగాధర్ పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన మహిళా సంఘ సభ్యురాలికి రూపాయలు 50 వేల నుంచి లక్ష వరకు ప్రత్యేక రుణం మంజూరు చేయడం జరుగుతుందని దీనిని నిర్ణీత వాయిదాల్లో కచ్చితంగా తిరిగి చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. బ్యాంకు లింకేజీ, సామాజిక పెట్టుబడినిధి మరియు స్త్రీనిధి కింద లభ్యతను బట్టి రుణం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇంతవరకు అత్యధికంగా 116 మంది లబ్ధిదారులకు ఇట్టి రుణాలు అందజేయడం జరిగిందని అన్నారు. ఇంకా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులు రుణం అవసరమైతే వెంటనే స్థానిక గ్రామ సమాఖ్య పాలకవర్గమును గాని ఐకెపి సిబ్బందిని గాని సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు తొలి జత యూనిఫామ్ అందజేయడం జరిగిందని రెండవ జత యూనిఫాంలో బాటమ్ క్లాత్ రావడంతో విద్యార్థినిలకు సంబంధించిన గౌను ప్యాంటు కుట్టడం పూర్తయిందని అన్నారు. షర్ట్ క్లాత్ రాగానే సంబంధిత పని చేయడానికి మహిళా సంఘ సభ్యులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సీజనల్ వ్యాధుల పట్ల అంతా అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ సూచించిన ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కమల కార్యదర్శి వాసవి కోశాధికారి రోజా రాణి, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, సహాయ కార్యదర్శి మౌనిక, ఐకెపి సిబ్బంది వర్ణం శ్రీనివాస్ నవీన్ కుమార్ భాగ్యలక్ష్మి పీరియ ధనలక్ష్మి అనసూయ సత్తెమ్మ 29 గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ఘన స్వాగతం
### – పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



**నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 29 :** నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కేంద్ర హెూం మంత్రి మధ్యాహ్నం 2.15 గంటలకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్)కు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు అమిత్ షాకు బొకేలు అంధించి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అమిత్ షా వెంట హెలికాప్టర్ లో నిజామాబాద్ కు విచ్చేయగా, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జాతీయ నాయకులు కే.లక్ష్మణ్, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితరులు అమిత్ షాకు సాదర స్వాగతం పలికారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రత్యేక కాన్వాయ్ లో కేంద్ర హెూం మంత్రి వినాయక నగర్ చేరుకుని నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. అక్కడి నుండి కాన్వాయ్ ద్వారా బస్వా గార్డెన్ చేరుకుని, పసుపు బోర్డు ప్రారంభోత్సవ సమావేశంలో పాల్గొని పసుపు రైతులు, బోర్డు అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, పసుపు బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అధికారికంగా పాల్గొన్న కార్యక్రమాలకు ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి నిర్మాణనికి భూమి పూజ పాల్గొన్న తూంకుంట నర్సారెడ్డి

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తాం
- ఆరు నెలల్లో గృహాల నిర్మాణం పూర్తి చేయాలి - డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి




**గజ్వేల్ జూన్ 29, (ప్రజా జ్యోతి)** అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు ఆదివారం సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలో లబ్ధిదారులతో కలిసి ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ నియోజక వర్గానికి 3 వేల ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటికే అర్హులైన 2938 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో మరిన్ని ఇండ్లు మంజూరీకి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రజాపాలనతో ప్రభుత్వ పథకాలను పేదల చెంతకు చేర్చుతుండగా, వారిలో ఆనందం చూస్తున్నట్లు చెప్పారు. అయితే గతంలో దివంగత ప్రధాని ఇందిరమ్మ పేదలకు ఇండ్లను అందించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోగా, పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యంగా సొంత ఇంటి కల నెరవేరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారులు రుణపడి ఉండాలని, ఆరు నెలల్లో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి పండగ వాతావరణంలో గృహప్రవేశాలు చేసుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ,ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సుఖేందర్ పంచాయతీ సెక్రెటరీ కుమార్ స్వామి గజ్వేల్ రామచంద్రా రెడ్డి, మంద నర్సింలు,అందోల్ నరసింహులు,కోత్తపల్లి ఎల్లగౌడ్ ,బాలు గౌడ్, పాలా రాములు గౌడ్, బాల్ రాజు గౌడ్,అంజాగౌడ్, ప్రభాకర్, బిక్షపతి, రామచంద్రం, నరేందర్ రెడ్డి, స్వామి బొయని రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు

### ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందిస్తాం

- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**రాయపోల్ జూన్ 28 ప్రజా జ్యోతి** ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల సొంతింటి కల స్వప్నం సాకారం కాబోతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు లభిస్తాయని, ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం గొల్లపల్లి,ఉదయపూర్, టెంకంపేట, రాంసాగర్, కొత్తపల్లి, కృష్ణ సాగర్, రాయపోల్, మంతూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని తెలియజేశారు. రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులందరికీ మూడు పూటలా కడుపునిండా తినడానికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రూ. 500 గ్యాస్ పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని ఈ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆశీర్వాదం ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, మండల ఇన్చార్జి విజయ భాస్కర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, మండల ప్రధాన కార్యదర్శి మల్లేశం, అధికార ప్రతినిధి కృష్ణ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాదగిరి, నాయకులు కిష్టారెడ్డి, దుర్గాప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నరేష్, పాల రామగౌడ్, యాదిరెడ్డి, రామకృష్ణ,మహేష్, కరుణాకర్, మహిపాల్, సురేష్, స్వామి, రాజు, రవి, ప్రశాంత్, వెంకటరెడ్డి, లక్ష్మణ్, యాద తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధిపేటలోనీ మాంకాలమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు

- కాంగ్రెస్ పార్టీ పీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం



**సిద్ధిపేట( ప్రజా జ్యోతి )** మాంకాలమ్మ తల్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దీవించాలి అని కాంగ్రెస్ పార్టీ పీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం అన్నారు. సిద్ధిపేటలోనీ మాంకాలమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు నిర్వహించారు. అట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం కుటుంబ సమేతంగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా దరిపల్లి చంద్రం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి అని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా రాష్ట్రంలో బోనాలను మహిళలు ఘనంగా నిర్వహిస్తారు అని అన్నారు.

## మహా న్యూస్ కార్యాలయం పై దాడి దుర్మార్గం!

- మీడియా స్వేచ్ఛను కాపాడుకుందాం
- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్



**కల్హే ర్. 29.జూన్.ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి:/కల్హేర్ హైదరాబాదులోని మహా న్యూస్ టీవీ కార్యాలయం పై టిఆర్ఎస్ కార్యకర్తలు జరిపిన దాడిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్గోయి ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు..తమకు వ్యతిరేకంగా ప్రసారమైన వార్తలను ఖండించుకునే హక్కు ఎవరికైనా ఉందని అంతేతప్ప పాశవికదాడులకు దిగడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు. మీడియా హక్కులకు భంగం కలిగించడంతోపాటు భౌతికతలకు దిగడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయం కావచ్చు ఇతర ఏ అంశమైనా కావచ్చు ప్రజాస్వామ్యంలో చర్చించుకునే హక్కు ఉందని అలాంటప్పుడు దాడులకు దిగడం ఏ రకంగా సమర్థనీయం కాదన్నారు. మీడియా కార్యాలయానికి వెళ్లి బెదిరించడం రాళ్లతో దాడులకు దిగడాన్ని ఏ ఒక్కరూ కూడా హర్షించబోరని చెప్పారు. గతంలో కూడా మీడియాపై అనేకమంది దాడులకు దిగారని నాడు కూడా తమ సంఘం తీవ్రంగా ఖండించిందని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఘటన చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియాపై దాడి చేయాలంటేనే భయం పుట్టే విధంగా చర్యలు ఉండాలని విజ్ఞప్తి చేశారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. మీడియా స్వేచ్ఛను కాపాడుకుంటామని ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకగా నిలబడతామన్నారు. ప్రజాస్వామిక వాదులంతా కూడా ఈ దాడులను ఖండించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామనన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ
## పేదింటి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండ

- పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు



**ప్రజా జ్యోతి గజ్వేల్ జూన్29:** గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదింటి కల నెరవేర్చడమే లక్ష్యమని అర్హులైన లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు నిర్మిస్తుందని తెలిపారు. ఆరు గ్యారంటీలో భాగంగా పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఒక వరం అని. దేశ చరిత్రలోనే తొమ్మిది రోజుల్లో రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమ చేసిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, దిగులు తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ,భూమ్ రెడ్డి హనుమంత రెడ్డి, జయాల వేణుగోపాల్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, రాజలింగం గౌడ్, బుచ్చిరెడ్డి, శాంతం స్వామి, నాయకులు నాయకం శ్రీనివాస్, నాయిని శ్రీనివాస్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

## పనుసుత భజన మండలి నూతన కార్యవర్గం




**చేర్యాల,జూన్ 29(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణ కేంద్రంలో పవనసుత భజన మండలి సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షునిగా పెద్ది రమేష్,ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,కోశాధికారి చిగుళ్లపల్లి కృష్ణమూర్తి, జాయింట్ సెక్రెటరీ దిడిగం నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నిక కాబడిన కార్యవర్గ సభ్యులకు మండలి సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. సభ్యులు, స్నేహితులు కలిసి నూతన అధ్యక్షున్ని శాలువతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ది తిరుపతిరెడ్డి,చిట్టా నాగరాజు, గంజి శ్రీనివాస్,తాళ్లపల్లి వేణు, తాండ్ర నవీన్ రెడ్డి, మిట్టపల్లి శ్రీనివాసరెడ్డి, మలిపెద్ది బాలింగం, యాంసాని లక్ష్మణ్, కాశెట్టి బాగయ్య, మూటకోడూరు నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వర్షాలు పడాలని బీరప్ప దేవుని పండగ మహొత్సవం నిర్వహణ: సిందోల్ దశరథ్ కురుమ




**కల్హే ర్. 29.జూన్. ట ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం పలు మండల కేంద్రాలలో శ్రీ జగదీశ్వర బీరప్ప మహా దేవుని సన్నిధిలో వర్షాలు పడాలని భక్తులు ప్రజా నారు అందరు కలిసి మహాదేవునికి కోరికలు కోరుతూ మొక్కులు చెల్లించడం జరిగింది. రుద్రారం గ్రామంలో వర్షాలు పడాలని కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప స్వామీ పండగ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆరెస్ మాజీ మండల అధ్యక్షులు, తాజామాజీ సర్పంచ్ ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు, కురుమ యువత నియోజకవర్గం ఉపాధ్యక్షులు సిందోల్ దశరథ్ మాట్లాడుతూ వర్షాలు కురువలని, పంటలు బాగా పండాలని,అందరు సుభిక్షంగా ఉండాలని రుద్రారం బీరప్ప స్వామికి పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. గత 25 రోజులుగా వర్షాలు కురవక విత్తనాలు మొలకెత్తడం లేదని, పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత 25 రోజులుగా వర్షాలు కురవక విత్తనాలు మొలకెత్తడం లేదని, పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురిపించాలని రైతులు స్వామిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు గట్టు మారుతి, భూంగొండ,మల్గొండ, అడవిగొండ,రాంగొండ, శరణుగొండ,విష్ణు మల్లేష్, సురేష్, అంబుగొండ పండరి,కార్తీక్,రాజు, ఈశ్వర్, అంజుగొండ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో మెదక్ జిల్లా

- 255 రోజులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసిన కలెక్టర్ - ప్రజా పాలనలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- క్షేత్రస్థాయి పర్యటనలో అరుదైన ఘనత సాధించిన కలెక్టర్ - వివిధ రంగాల్లో మార్గదర్శకంగా నిలుస్తున్న కలెక్టర్
- 01 జులై -2024 నుండి 29-6-2025 వరకు 255 రోజులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసిన కలెక్టర్
- జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యేక కథనం





**మెదక్ (ప్రజాజ్యోతి), 28 జూన్ :** తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం గడిచిన ఏడాది కాలంలో గత పార్లమెంట్ ఎలక్షన్స్ మోడల్ కోడ్ ముగిసిన అనంతరం 01 జూలై 2024 నుండి 29-06-2025 వరకు ఒక సంవత్సరకాలం సుమారుగా 255 రోజులపాటు క్షేత్రస్థాయి పర్యటనలలో కలెక్టర్ నిమగ్నమై ఉన్నారు. ఈ సంవత్సరకాలం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో 280 రోజులు ఉంటే సుమారుగా 90% రోజులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి విప్లవాత్మ కమైన మార్పులకు శ్రీకారం చుట్టడం విశేషం. పేద ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా పకడ్బందిగా సమర్థవంతమైన పాలనను మెదక్ జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ,విద్యా ,వైద్యం,వ్యవసాయం, విద్యుత్, మహిళా సాధికా రత తదితర రంగాలపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేందుకు కృషి చేశారు.

### వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర ప్రభుత్వ సూచనలు సలహాలు పాటిస్తూ వ్యవసాయ రంగం పై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ క్షేత్రస్థాయిలో పంట పొలాలలో రైతులను నేరుగా కలిసి వ్యవసాయ స్థితిగతులను తెలుసుకొని రైతులు ఒకే పంటపై ఆధారపడ కూడదని అంతర్ పంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని తెలియజేస్తూ .రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు కలెక్టర్ వివిధ మార్గాలను అన్వేషించి తద్వారా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా ప్లాన్ చేసి అమలు చేయడానికి రైతులతో సంభాషించడం మరియు వారి నుండి ప్రత్యక్ష అభిప్రాయాన్ని తీసుకోవడం మరియు మంచి నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులను నిర్ధారించడం, 2024-25 రబీలో రికార్డు స్థాయిలో 3.2 మెట్రిక్ టన్నుల వరి సేకరణ, గత 4 సంవత్సరాలలో ఇదే అత్యధికంగా ఉన్నాయి.

### ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి కలెక్టర్ స్వయంగా రాత్రి బస మరియు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తానే స్వయంగా ప్రతి పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు. విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రవేశపెట్టి విద్యా నైపుణ్యాలు పెంచే దిశగా కృషి చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో 562 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్యను అందించడానికి గణితం, విజ్ఞాన శాస్త్రంలో సాధించడంలో భాగంగా గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని జిల్లాలో అమలు చేయడం జరిగింది. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం ఫలితంగా పదవ తరగతిలో 97 %ఉత్తమ ఫలితాలుసాధ్యపడ్డాయి.

### జిల్లాలో ఆరోగ్య రంగాన్ని మరింత మెరుగుపరిచే దిశగా అడుగులు

ప్రభుత్వ సలహాలు సూచనలు పాటిస్తూ వైద్య ఆరోగ్య శాఖను మరింత పటిష్టం చేస్తూ ప్రజలకు సమగ్ర వైద్యం అందించేందుకు జిల్లా కలెక్టర్ తీవ్రంగా కృషి చేస్తున్నారు.

ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, సీసీటీవీ కెమెరాల ద్వారా ఆసుపత్రి సిబ్బంది సమయపాలనపై ప్రత్యేక దృష్టి సారించడం వల్ల వైద్య సిబ్బంది తమ విధులను క్రమశిక్షణగా నిర్వహిస్తూ సెలవు రోజుల్లో కూడా అందుబాటులో ఉంటున్నారు. అందుబాటులో ఉన్న వసతులపై సమీక్షలు చేపడుతున్నారు. వైద్య సేవల నాణ్యత మెరుగుపరచే దిశగా అవసరమైన ఆధునిక వైద్య పరికరాల సమకూర్పుపై దృష్టి సారించారు. ప్రతి ఒక్క రోగికి సరైన సేవలు అందేలా వైద్య సిబ్బందికి మార్గనిర్దేశం చేసి, పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేశారు.

అన్ని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో సీసీటీవీ లను ఏర్పాటు చేయడం మరియు కలెక్టర్ ఛాంబర్ మరియు డిఎంహెచ్ఓ ఛాంబర్ నుండి వైద్యులు మరియు పారా మెడికల్ సిబ్బంది హాజరు మరియు సమయాలను పర్యవేక్షించడం మరియు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో హాజరు, వైద్యుల సమయాలు మరియు ఆరోగ్య సేవలను మెరుగుపరచడం. పటిష్ట చర్యలు తీసుకున్నారు. జిల్లాలో ఆరోగ్య రంగాన్ని మరింత అభివృద్ధి పరచేందుకు కలెక్టర్ చూపుతున్న చొరవ మెరుగైన ఆరోగ్య సంరక్షణను అందించేందుకు దోహదపడుతోంది. మహాలక్ష్మి పథకం అమలు తీరును స్వయంగా కలెక్టర్ దంపతులు టికెట్ కొనుగోలు చేసి బస్సులో సాధారణ ప్రయాణికుల్లాగా ప్రయాణం చేయడం విశేషం.

### లెస్ పేపర్ - లెస్ ప్లాస్టిక్

పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను నిషేధించాలనే దృఢ నిశ్చయంతో అధికారులకు, సిబ్బందికి సూచనలు సలహాలు ఇస్తూ కలెక్టరేట్ కార్యాలయం తో పాటు, ఇతర శాఖలలో కూడా ప్లాస్టిక్ నిర్మూలించి స్టీల్ బాటిల్స్, పేపర్ గ్లాసులు ద్వారా సమావేశాలలో త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ ఆఫీస్ విధానాన్ని అమలు చేసి ప్రతి ఫైలు ఈ ఆఫీసులో రావాలి యాన్యువల్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని ఆ దిశగా ప్రతి శాఖ ఫైల్స్ ఆన్లైన్ ద్వారా పరిష్కరిస్తూ చర్యలు తీసుకున్నారు. తద్వారా ఇప్పటివరకు 1700 ఫైల్స్ ఆన్లైన్ ద్వారా పరిష్కరించడం జరిగింది.

### ఆదివారాలు, సెలవు రోజుల్లో కూడా క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్




సహజంగా ఆదివారాల్లో కలెక్టర్ గాని ఏ ప్రభుత్వ ఉద్యోగి కూడా సమయాన్ని కుటుంబ సభ్యులకు కేటాయిస్తారు, దీనికి భిన్నంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారాల్లో కూడా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అత్యంత చేరువ చేయాలనే ఉద్దేశంతో. విస్తృత పర్యటన నిర్వహించి , ప్రజల్లో మమేకమై జిల్లా ప్రగతి, అభివృద్ధి సంక్షేమంపై నిరంతరం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా ప్రజలలో మమేకమవడం వల్ల పథకాలు అమలు చేయడం వాటి ఫలితాలు ప్రజలకు అందించడంలో జిల్లా యంత్రాంగానికి ప్రత్యక్ష అభిప్రాయం లభించడం జరిగింది. తద్వారా ఆ పథకాలనన్ని అర్హులైన లబ్ధిదారులకు నిష్పక్షపాతంగా అందించడానికి ఉపయోగపడ్డాయి అదేవిధంగా జిల్లా అధికారులు అందరూ కూడా సాధ్యమైనంత ఎక్కువ సమయం క్షేత్రస్థాయిలో పర్యటించినట్లయితే ఆయా శాఖల మరియు సిబ్బంది పనితీరు మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందని ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందే విధంగా అందరు కృషి చేయాలని ఆదేశించారు. కేవలం ఆదేశాలిచ్చే స్థాయిలో పరిమితం కాకుండా జిల్లా కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో ప్రజల్లో మమేకమై ఇటు ప్రజల మధ్య పనిచేయడం ద్వారా ఒక ఉదాహరణగా నిలిచారు. జిల్లా అభివృద్ధే లక్ష్యంగా నిరంతరంగా పని చేస్తూ, ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటికి తక్షణమే పరిష్కారం చూపే విధంగా కలెక్టర్ విశేషంగా కృషి చేస్తున్నారు. అత్యవసరాలపై తక్షణ స్పందన, అధికార యంత్రాంగం పట్ల సమన్వయం, ప్రజల బాగుపై ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారు. ప్రభుత్వ పథకాల అమలులో పకడ్బందీ పర్యవేక్షణతో పాటు, ప్రతి శాఖ పనితీరును నిరంతరం సమీక్షిస్తూ జిల్లా అభివృద్ధిని నడిపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజల అభ్యర్థనలపై స్పందిస్తూ వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవలు నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా శ్రమిస్తున్న కలెక్టర్ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

# జిల్లా అభివృద్ధికి అంశాల వారీగా సమస్యలు తీసుకుని ప్రజా ప్రతినిధులకు నివేదిద్దాం



## డిస్టిక్ డెవలప్మెంట్ ఫోరం సభ్యుల తీర్మానం

**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 29(ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి అంశాల వారిగా సమస్యలను తీసుకొని జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు నివేదించాలని, సమస్యలు పరిష్కారం అయ్యే వరకు కార్యాచరణను చేపట్టాలని వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం(విఢిఢిఎఫ్) సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆదివారం వికారాబాద్ సంకల్ప విద్యాపీఠం ఆడిటోరియంలో వికారాబాద్ జిల్లా అభివృద్ధి పై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వి.ఢి.ఢి.ఎఫ్.అధ్యక్షులు కే. శ్రీనివాస్ మాట్లాడుతూ మన్నె గూడ వరకు ఏర్పాటు అవుతున్న రీజినల్ రింగ్ రోడ్(ఆర్ ఆర్ ఆర్)కు కనెక్ట్ చేస్తూ వికారాబాద్ కు అవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వికారాబాద్ పట్టణంలోని ప్రధాన కూడల్లు ఎన్టీఆర్ చౌరస్తా, బీ జే ఆర్ చౌరస్తా, ఎమ్ ఎస్ టి చౌరస్తల విస్తరణ చేపట్టాలని, ఎన్టీఆర్ విగ్రహాన్ని కొద్దిగా హైద్రాబాద్ వైపు జరిపి ప్రధాన చౌరస్తాను రౌండ్ గా తీర్చిదిద్దాలని, చౌరస్తాలలో సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరించాలని, సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకొని ట్రాఫిక్ సమస్య ను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో ఫోరం వ్యవస్థాపక సభ్యులు, రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు శుభ ప్రద్ పటేల్ మాట్లాడుతూ నిత్యం ప్రమాదాల కు కారణం అవుతున్న పోలీస్ అకాడమీ- మన్నెగూడ జాతీయ రహదారి( ఎన్ ఎచ్ 163) పనుల ను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిచో త్వరలో దీనిపై కార్యాచరణను తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు వెంకటరత్నం, శ్రీశైలం లు మాట్లాడుతూ జిల్లా ప్రజల చిరకాల కోరిక అయినా గ్రామీణ విశ్వవిద్యాలయం ఒకటి వికారాబాద్ లో ఏర్పాటు చేయాలని, జిల్లాలో కేంద్రీయ విద్యాలయం, నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. వ్యాపార వర్గాల తరపున కే.విజయ కుమార్ మాట్లాడుతూ అనంతగిరి అభివృద్ధి కి చర్యలు తీసుకోవడం లేదని, ఎవరు అధికారంలోకి వచ్చినా మాటలకే పరిమితం అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే అనంతగిరి ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో న్యాయవాదులు అశోక్, ఆనంద్ గౌడ్ లు మాట్లాడుతూ వెనుకబడిన వికారాబాద్ జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని,ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులు లేని జిల్లాగా మిగిలి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను జిల్లాలో వెంటనే చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఫోరం ప్రతినిధులు దేవదాస్, మాణిక్ రెడ్డి, మారుతి, ఫ కృ ధీ న్ లు మాట్లాడుతూ వికారాబాద్ కు పలు రైల్వే గేట్లు తీవ్ర ఇబ్బంది లకు గురిచేస్తోన్నాయని, ముఖ్యంగా అనంతగిరి, రామయ్య గూడ,గంగారం మార్గాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జి ల నిర్మాణం చేపట్టా లని కోరారు. పరిగి నియోజకవర్గ ప్రతినిధి నగే ష్,రాము మాట్లాడుతూ వికారాబాద్-కృష్ణ రైల్వే మార్గాన్ని చేపట్టాలని,జిల్లా లో యువత కోసం నైపుణ్యాభి వృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో తెలంగాణ లెక్చరర్ ఫోరం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతి రెడ్డి, మహేష్ లు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థలు అన్నింటినీ మంజూరైన చోటనే నడపాలని, స్వంత భవనాలు నిర్మించాలని కోరారు. సమావేశం లో వివిధ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధికి ఫోరం చేసే ప్రతి కార్యక్రమానికి తమ మద్దతు ఉంటుందని,అంశాల వారిగా కార్యాచరణను తీసుకొని జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు నివేదిస్తూ ముందుకు సాగాలని సూచించారు. సమావేశంలో ప్రైవేట్ విద్యాసంస్థల ప్రతినిధులు సుధాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఉద్యోగ సంఘాల తరపున ఆకుల నంద కుమార్, మహిళా సంఘాల తరపున గీతా,, రామచందర్, సామాజిక కార్యకర్త పలుమద్ది శీను, శాంత్ కుమార్, దళిత సంఘాల నాయకులు పి.అనంతయ్య,అధ్యాపకులు జగన్నాథం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## మహాన్యూస్ ఛానల్పై దాడి హేయమైన చర్య

**– దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**– షాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పానుగంటి సురేందర్**



**చేవెళ్ల జూన్ 29(ప్రజా జ్యోతి) :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వార్తలు ప్రచురిస్తున్న మహా టీవీ న్యూస్ కార్యాలయంపై బిఆర్ఎస్ కార్యకర్తల దాడి హేయమైన చర్య అని షాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పానుగంటి సురేందర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మీడియాపై దాడి నిజాయితీ స్వేచ్ఛపై దాడి అని ఇది పిరికి పందల చర్య అని అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మీడియాపై ఇటువంటి దాడులను సమాజంలోని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు.పత్రిక విలువలు, ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా ఇలాంటి దాడులు జరగడం దురదృష్టకరమని అన్నారు.మీడియా ప్రసారాలు, కథనాలపై ఎవరికైనా అభ్యంతరాలుంటే, వాటిని తెలియజేసేందుకు చట్టపరమైన మార్గాలు ఉన్నాయని సూచించారు. మీడియా కార్యాలయాలపై దాడులు చేయడం సహించ దగిన పరిణామం కాదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నామన్న అహంకారంతో ఫోన్ ట్యాపింగ్ చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. మీడియా కార్యాలయంపై దాడికి పాల్పడిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సురేందర్ డిమాండ్ చేశారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**– ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి**



**చేవెళ్ల జూన్ 29(ప్రజా జ్యోతి) :** జూన్ 9 న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్హౌస్లో విలేకరుల సమావేశంలో ఏఐటియూసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కెరామస్వామి హాజరై మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల పైన రైతులపైన దాడి మొదలు పెట్టాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడిదారీ వర్గానికి కొమ్ముకాస్తూ నాలుగు కోడ్ లుగా మార్చి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయానికి గురి చేస్తున్నాడని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పనంగా అప్పజెప్పడం జరుగుతుందని కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాలు పోయి 12 గంటల పని దినాలు రావడం జరుగుతుందని మోడీ ప్రభుత్వం కేంద్రంలో వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని దానికి అనుగుణంగా కార్మికుల యొక్క జీతభత్యాలు పెరగడం లేదన్నారు. కార్మికులకు 26 వేల జీతం చెల్లించాలని కార్మికుల సమస్యలు నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జూలై 9 వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు అన్ని ఒకే తాటిపైకి వచ్చాయని ఈ సమ్మెలో కార్మికులు కర్షకులు ప్రజలు రైతులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల, బిటిసి జిల్లా కార్యవర్గ సభ్యుడు జయ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్జయిని మహంకాళి జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి...

**– సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**



**తిరుమలగిరి జూన్ 29 (ప్రజా జ్యోతి) :** సికింద్రాబాద్ ఏరియాలో అత్యంత ప్రసిద్ధి చెందిన మహంకాళి జాతరకు నిర్వాహకులు,అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బోనాల ఉత్సవాలలో భాగంగా ఘటాల ఎదుర్కోళ్ళు సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఘటాలకు అలంకరించే ఆభరణాలను ఎమ్మెల్యే అందజేశారు. ముందుగా ఆలయ అధికారులు వేద మంత్రాలతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్యే వెంట ఆలయ ఈఓ మనోహర్ రెడ్డి,ట్రస్టీ కామేష్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్,నాయకులు కిషోర్,సతీష్,మహేష్ యాదవ్,మహేందర్ తదితరులు ఉన్నారు.

**ఉల్లాసభరితంగా పలహారం బండి ఊరేగింపు :** మహంకాళి మాణిక్యాలమ్మ సేవాసమితి కటారి మహేష్ ఆధ్వర్యంలో రంగ్రేజ్ బజార్ లో నిర్వహించిన తొట్టెల ఊరేగింపు,ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా పూజలు నిర్వహించి ఊరేగింపును ప్రారంభించారు.

## ఉజ్జయిని మహంకాళి రథాల ఊరేగింపు ప్రారంభం





**తిరుమలగిరి జూన్ 29 (ప్రజాజ్యోతి) :** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి రథాల ఊరేగింపు కార్యక్రమాన్ని రవాణా శాఖ మంత్రి,హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి,ఎంపి లకు ఆలయ పూజారులు,ఆలయ కమిటీ సభ్యులు వేద మంత్రోచ్చారణలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు జాతరకు వచ్చే భక్తులకు ఆలయ పరిసర ప్రాంతాలలో ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పూర్తి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ ప్రాచీన ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరను అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు.ఆయన వెంట రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,కార్పొరేటర్ కోట నీలిమ,రాంగోపాల్ పేట కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్,సీతాఫల్ మండి కార్పొరేటర్ హేమ శ్యామల,ఈఓ మనోహర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**– బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి**
**– బిఆర్ అంబేద్కర్ విగ్రహా ప్రతిష్టాపన కోసం లక్ష విరాళం అందజేసిన వైభవ్ రెడ్డి**



**చేవెళ్ల జూన్ 29(ప్రజా జ్యోతి) :** ప్రపంచ మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివారని బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర ప్రతిష్టాపన కార్యక్రమం కొరకు చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి కుమారుడు బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి లక్ష రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఆ మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అనంతరం వైభవ్ రెడ్డిని శాలువాతో తంగడపల్లి గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, జయసింహారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, తంగడపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గంటా చక్రపాణిని మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు



**తిరుమలగిరి జూన్ 29 (ప్రజాజ్యోతి) :** విద్యావేత్త,ప్రజా మేధావి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వ్యవస్థాపక ఛైర్మన్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ గంటా చక్రపాణిని ఆయన కార్యాలయంలో ఎంఎస్పి రాష్ట్ర కో ఆర్డినేటర్,ఇంజం వెంకటస్వామి మాదిగ, హైదరాబాద్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వారు ఆయనతో మాట్లాడుతు మాదిగ విద్యార్థులకు, ఉద్యోగులకు, విద్యా ఉద్యోగ అవకాశాలలో ఎస్సి వర్గీకరణ సంపూర్ణంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు.ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంఎస్ పి జిల్లా నాయకులు ఇటిక శ్రీకిషన్ మాదిగ, కొండ్ర శివ కూమర్ మాదిగ,పల్లి పెంబర్తి బాబేందర్లు ఉన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ వికలాంగుల విభాగం ఇన్చార్జిగా అంగోత్ వెంకటేష్

## వికలాంగుల విభాగాన్ని మరింత బలోపేతం చేస్తా

**నియామక ఉత్తర్వులు జారీ చేసిన టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



**యాచారం, జూన్ 29 (ప్రజాజ్యోతి):** వికలాంగుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వికలాంగుల విభాగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ వికలాంగుల విభాగం అదనపు బాధ్యతల ఇన్చార్జి అంగోత్ వెంకటేష్ పవార్ అన్నారు. తక్కల్లపల్లి తండాకు చెందిన వెంకటేష్ రాష్ట్ర కాంగ్రెస్ వికలాంగుల విభాగం అదనపు బాధ్యతల ఇన్చార్జిగా నియమితులయ్యారు. ఈ మేరకు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ మాట్లాడారు. జూలై 4న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ సభకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరుకానున్నట్లు చెప్పారు. బహిరంగ సభకు భారీ ఎత్తున తరలేలా వికలాంగులను సన్నద్ధం చేస్తామన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని వికలాంగుల సమస్యలు, హక్కులపై పూర్తి నివేదికను రూపొందించి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు నివేదిస్తామన్నారు. ప్రజా పాలనలో ప్రజా ప్రభుత్వం విజయవంతంగా కొనసాగుతుందని అన్నారు. తనకు అప్పగించిన బాధ్యతల్ని నమ్మకంతో నెరవేరుస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన టిపిసిసి పెద్దలకు, ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## సమాజంలోని పేద విద్యార్థులకు అండగా నిలవాలి

**– బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్.....**



**తిరుమలగిరి జూన్ 29 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు గత 10సంవత్సరాలుగా ప్రముఖ సామాజిక సంఘ సేవకులు గౌతం కటారియా కుటుంభ సభ్యులు అండగా ఉంటు విద్యను ప్రోత్సహిస్తుండడం అభినందనీయం అని కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ప్రత్యేకంగా అభినందించారు.ఆదివారం న్యూ బోయినపల్లి సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్లో గౌతం జైన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దాతలు ప్రభుత్వ పాఠశాలలను దత్తత చేసుకొని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు బాసటగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దిశా జైన్, రాజేష్ కటారియా, సుమిత్ కటారియా, శౌర్యా కటారియా, బస్తీ అధ్యక్షుడు అశోక్ కుమార్, వరదరాణి, వరప్రసాద్, శశి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మృత్యుంజయ స్వామి

**– 38 సంవత్సరాల అనంతరం నేడు పదవి విరమణ**
**– శుభాకాంక్షలు చెప్పిన పలువురూ ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు**



**తాండూర్ జూన్ 29 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణానికి చెందిన మృత్యుంజయ స్వామి తొలిసారిగా 1989వ సంవత్సరంలో బషీరాబాద్ మండలం గొటిగా ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించారు. అక్కడ సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు నిర్విరామంగా ఉపాధ్యాయుడిగా సేవలందించారు. తదుపరి తాండూర్ మండలం గౌతాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందిన ఆయన (లెక్కల మాస్టర్)గా విధుల్లో చేరారు. ఇక్కడి పాఠశాలలో 7 సంవత్సరాల పాటు విధులు నిర్వహించాడు. తదుపరి 2003వ సంవత్సరంలో తాండూరు పట్టణంలోని నంబర్ వన్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించారు. ఇక్కడ స్కూల్ అసిస్టెంట్ గా 8 సంవత్సరాల పాటు లెక్కల మాస్టారు (మ్యాథ్స్)గా విధులు నిర్వహించిన మృత్యుంజయ స్వామి గెజిటెడ్ గా పదోన్నతి పొంది పెద్దేముల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు. 2009 జనవరి 30 నుంచి 15 జూలై 2015 వరకు అక్కడ ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించిన మృత్యుంజయ స్వామి తాండూర్ మండలం జిన్ గూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించారు. 10 జులై 2015 నుంచి 30 జూన్ 2025 వరకు బాధ్యతలు నిర్వహించి నేడు పదవి విరమణ పొందనున్నాడు. అనేక సార్లు మండల విద్యాధికారిగా బాధ్యతలు పొందే అవకాశం వచ్చినప్పటికీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు తీసుకోవడమే ఉత్తమమని జిల్లా పరిషత్ పాఠశాలలో సేవలందించారని పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కేటీఆర్పై మహా న్యూస్ అసత్యపు ప్రచారాన్ని మానుకోవాలి

**– చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్**



**చేవెళ్ల జూన్ 29(ప్రజా జ్యోతి) :** జర్నలిజం ముసుగులో కేటీఆర్ పై మహా న్యూస్ ఛానల్ అసత్యపు ప్రచారాన్ని మానుకోవాలని చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై దురుద్దేశపూర్వకంగా అసత్య వార్తలు ప్రసారం చేసిన మహా టీవీ న్యూస్ ఛానల్ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేటీఆర్ పై మహా న్యూస్ ఛానల్ యాజమాన్యం వ్యక్తిగతంగా విషం చిమ్ముతుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కొన్ని రోజుల నుంచి తప్పుడు కథనాలు మహా న్యూస్ ఛానల్ ప్రసారం చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ పై కేటీఆర్ కుటుంబ సభ్యులపై అసభ్యకరమైన వ్యక్తిగత దాడులను ప్రచారం చేస్తూ రాజకీయ ఎజెండను ముందుకు తీసుకెళుతుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు 6 గ్యారంటీల అమలు 420 ల హామీల నుంచి ప్రజల దృష్టి మార్చేందుకు రేవంత్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. పత్రికలు మీడియా ఛానల్ లు ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా ఉండాలి తప్ప ప్రభుత్వాన్ని సమర్థిస్తూ ప్రతిపక్షాన్ని టార్గెట్ చేయడం కరెక్టు కాదన్నారు. కెసిఆర్ కేటీఆర్ పై తప్పుడు ప్రచారాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

## 2క్వింటాలు అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం....

**తిరుమలగిరి జూన్ 29 (ప్రజా జ్యోతి) :** రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న తక్ లక్ష్మణ్ సింగ్ అనే వ్యక్తి ని బోయినపల్లిలోని డైరీ ఫాం రోడ్ సమీపంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు ఎస్ఐ శివశంకర్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు టిఎస్ 08యుజె 7813బొలెరో వాహనంలో సుమారు 2క్వింటాలు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నాడని,ఈ రేషన్ బియ్యాన్ని మేడ్చల్ కు చెందిన మోసిన్ అనే వ్యక్తికి విక్రయిస్తున్నట్లు తెలిపారు.నిందితుడు బోయినపల్లిలోని పలు ప్రాంతాల నుండి రేషన్ బియ్యాన్ని అక్రమంగా కిలో10రూపాయలకు కొనుగోలు చేసి మరో నిందితుడికి కిలో 20రూపాయలకు విక్రయించి సులభంగా డబ్బు సంపాదించేవాడని తెలిపారు.నిందితుని వద్ద నుండి రేషన్ బియ్యం,వాహనం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మరో నిందితుడు పరారిలో ఉన్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## వర్సిటీ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్న ఎక్సలెన్సియా

**– అజీజ్ నగర్ డెక్కన్ అరేనా గ్రౌండ్లో ఉత్సాహంగా సాగిన ఫైనల్స్**



**హైదరాబాద్, జూన్ 29 (ప్రజాజ్యోతి) :** డెక్కన్ అరేనాలో జరిగిన వర్సిటీ ఫుట్బాల్ ఛాంపియన్ షిప్-25లో ఎక్సలెన్సియా జట్టు డిఫెండింగ్ ఛాంపియన్ గార్డియంను ఓడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. దాదాపు 1,000 మంది అభిమానుల కోలాహలం మధ్య జరిగిన ఈ మ్యాచ్ భారతదేశ పాఠశాల క్రీడల చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచింది. ఆట మొదట్లో గార్డియం ఆధిపత్యం చూపించినా, ఎక్సలెన్సియా పట్టుదలతో నిలబడి, మొదటి సగంలో గోల్స్ పడకుండా 0-0తో ముగించింది. సగం సమయం విరామంలో ఒక అద్భుతమైన వాతావరణం కనిపించింది- ప్రత్యక్షంగా విద్యార్థుల బ్యాండ్ ప్రదర్శన, స్వచ్ఛంద సంస్థలు పెట్టిన ఆహార స్టాల్స్, ఉత్సాహంగా ఉన్న ప్రేక్షకుల సందడితో స్టేడియం ఒక పండుగలా మారిపోయింది. ఆపై 58వ నిమిషంలో, నిమిష్ 30-యార్డ్ దూరం నుంచి కొట్టిన అద్భుతమైన షాట్ స్టేడియంను ఉగ్రూతలూగించింది. ఆ ఒక్క గోల్తో ఎక్సలెన్సియా 1-0తో విజయాన్ని ఖాయం చేసుకుంది. చివరి విజిల్ మోగగానే, మూడు నెలల క్రితం క్వాలిఫైయర్స్ నుండి తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఎక్సలెన్సియా ఛాంపియన్లుగా కిరీటం అందుకోగానే అభిమానులు మైదానంలోకి దూసుకొచ్చారు. మ్యాచ్ అనంతరం నిమిష్కు బ్యాలన్ డి'ఓర్(బాలన్ డి' ఆర్), గోల్డెన్ బూట్ అవార్డులు లభించాయి. అభిమానులు రాత్రంతా నిమిష్ పేరుతో విజయ నినాదాలు చేశారు. ఇది కేవలం ఒక చివరి ఆట మాత్రమే కాదు, వర్సిటీ అనే ఒక కొత్త క్రీడా ఉద్యమం ఆవిర్భావం అని చెప్పొచ్చు.

## 50లక్షల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభం



**తిరుమలగిరి జూన్ 29 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 6వ వార్డులో ఎమ్మెల్యే శ్రీగణేష్, కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు ఆదివారం 50లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించారు. తాడ్బండ్ హనుమాన్ దేవాలయం ప్రాంతంలోని చందులాల్ బౌలి కాలనీలో సిసిరోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆదివారం ఎమ్మెల్యే,బోర్డు సభ్యురాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాబోయే వర్షాకాలం ముందున్న నేపథ్యంలో స్థానికులకు ఇబ్బందులు కలగకుండా పనులు వేగవంతంగా పూర్తిచేయాలని సంబందిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.తమ కాలనీలో సిసిరోడ్డు,డ్రైనేజీ పనులను ప్రారంభించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన స్థానికులు ఎమ్మెల్యేను సన్మానించారు.అదేవిదంగా బోర్డు సభ్యురాలు మాట్లాడుతు స్థానిక కాలనీ వాసులు కోరినట్లు పార్కు,కమ్యూనిటీ హాల్ ల అభివృధి కోసం స్థానిక ఎమ్మెల్యే,ఎంపి ల సహకారంతో నిర్మాణాలు చేపడతామని అన్నారు.రానున్న రోజుల్లో పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సహకారంతో కంటోన్మెంట్ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆమె పేర్కొన్నారు.త్వరలోనే మిగతా వార్డులలో కూడా దశలవారీగా మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు కేశవ్ రెడ్డి,బాణాల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి వార్డు అధ్యక్షులు ప్రతీక్ జైన్, వార్డు మాజీ అధ్యక్షులు అజయ్, అభిలాష్, నరేందర్, అంజలి, సునీత, స్వరూప, అనురాధ సాయి, నరేష్ జైన్, గౌతం జైన్, శ్రవణ్ కుమార్, ముర్గేషన్, నర్సింగ్ రాజ్, తిరుపతి, రాజు జైన్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శోకాస్త కుటుంబాలను పరామర్శించిన ఏమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల ,జూన్ 29, ప్రజా జ్యోతి:
మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వివిధ కుటుంబల సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి, వారికి ఆర్థిక



సహాయం అందించారు.మల్యాల మండల కేంద్రానికి చెందిన గసిగంటి అజయ్ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో, ఏమ్మెల్యే అతని కుటుంబ సభ్యులను కలిసి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా కుటుంబానికి రూ 10,000 ఆర్థిక సహాయంగా ఇవ్వడం జరిగింది.అలాగే నూకపల్లి గ్రామానికి చెందిన బీనావేణి పెద్దన్న మృతి చెందడంతో, అతని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారికి రూ 10,000 సహాయం అందించారు.అదే గ్రామానికి చెందిన కనకట్ల హిమశ్రీ, నూలుగొండ భూమన్న , రాంగినేని జడల నర్సయ్య కుటుంబాలను కూడా ఏమ్మెల్యే పరామర్శించారు. వారి దుఃఖంలో కుటుంబాలకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏమ్మెల్యే వెంట బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్, మిట్రీ శ్రీనివాస్, శనగరపు తిరుపతి, కనకట్ల జలంధర్, కమలాకర్, బండి రవి గౌడ్, బివి రమణ, ముద్దం శ్రీనివాస్, కట్కూరి ప్రశాంత్ తదితరులు హాజరయ్యారు.

## మల్యాలలో పెద్దపులి వేషధారులకు పోలీసుల హెచ్చరిక

మల్యాల,జూన్ 29, ప్రజా జ్యోతి:
మల్యాల మండలంలో పెద్దపులి వేషం వేసే వారు తమ వివరాలను పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలని పోలీసులు ఆదేశించారు. ఈ వేషం వేయాలనుకునే




రోజును ముందుగా తెలియజేయాలని, అలా చేయనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని యస్.ఐ. నరేష్ కుమార్ స్పష్టం చేశారు. పెద్దపులి వేషం వేయాలనుకునే వారు తమ పూర్తి వివరాలతో పోలీస్ స్టేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలి. ఏ రోజు, ఎక్కడ వేషం వేస్తారో ముందే తెలియజేయాలి. ఇది భద్రతా ఏర్పాట్లకు సహాయపడుతుంది. ఈ నియమాలు ఉల్లంఘించినా లేదా ఈ ప్రక్రియలో ఏవైనా సంఘటనలు జరిగినా, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.
పోలీస్ అధికారులు ఈ నిబంధనలు ప్రజా శాంతి భద్రతల కోసం మరియు వేషధారుల సురక్షితమైన నిర్వహణ కోసం అమలు చేస్తున్నారని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలి

కొనరావుపేట:జూన్.29(ప్రజా జ్యోతి)
మండలం లోని నాగారం గ్రామానికి చెందిన మ్యకల రామయ్య పెద్ద కుమారుడు మ్యకాల రాహుల్ వయసు (31) సంవత్సరాలు . గత 10 సంవత్సరాలు గా అనారోగ్యం కారణంగా మంచానికే పరిమితం కాగా . కొన్ని రోజుల క్రితం హైద్రాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రి లో చేర్చారు డాక్టర్ లు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతాయని తెలుపగా నిరుపేద కుటుంబం కావడం వలన ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఎవరైనా దాతలు దయతలచి



ముందుకు వచ్చి తోచిన విధంగా ఆర్థిక సహాయం చేసి అదుకోవలని అన్నారు ఫోన్ పేఏగూగుల్ పే నంబర్ 9704518352

## జగద్గురువుగా శ్రీకృష్ణ పరమాత్మను కొలుద్దాం

**గురుపౌర్ణమిపై ప్రచారం చేస్తున్న హుజురాబాద్ కమిటీ సభ్యులు**

చిగురుమామిడి, జూన్ 29, (ప్రజాజ్యోతి)
జగద్గురువుగా బావించి గురుపౌర్ణమి రోజున ఘనంగా పూజలు నిర్వహించా లని ఇందూ జ్ఞాన వేదిక సమితి సభ్యులు తెలియజేశారు. రానున్న గురుపౌర్ణమి పండుగను పురస్కరించుని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురు



మామిడి మండలంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాల గొప్పతనం గురించి ఇంటింటికి దైవ జ్ఞాన ప్రచారం చేయడం జరిగింది. ఆషాఢ మాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుట వలన గురుపౌర్ణమిగా నిర్ణయించి సాక్షాత్తు శ్రీ కృష్ణుడుని జగద్గురువుగా భావించి గురు పూజ చెయ్యాలి అని తెలియజేశారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, గోపికృష్ణ, ప్రియాంక, అద్వితీయ, జ్యోతి, సరిత, తిరుపతి, రాహుల్, శ్రావణ్, సిద్ధార్థ్, సంతోష్, కుమారస్వామి, రాధిక, దైవ జ్ఞాన ప్రచారములో పాల్గొన్నారు.

# కోరుట్లలో బలమైన శక్తిగా అవతరించిన ఎంఐఎం..

**రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పై ఆకుపచ్చ జెండా ఎగరాలి**
**కోరుట్ల ఎంఐఎంలో చేరిన 250మంది యువకులు..సీనియర్ సిటీజన్స్**
**కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**

కోరుట్ల జూన్ 29 ప్రజాజ్యోతి ప్రతినిధి
రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్మాణ పరంగా,సంస్థాగతంగా కలిసికట్టుగా ఉ ండి రెట్టింపుగా బలోపేతం చేస్తే, కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఎంఐఎం జెండా ఎగరడం ఖాయమని ఉమ్మడి ఎంఐఎం పార్టీ జిల్లా ఇన్చార్జ్, కరీంనగర్ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో ఎంఐఎంలో చేరికల కార్యక్రమానికి హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్, ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇస్తా రెస్టారెంట్ లో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ ఆధ్వర్యంలో యువకులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు. వారందరికీ ఎంఐఎం పార్టీ గులాం అహ్మద్ హుస్సేన్ పార్టీలో చేరిన యువకులకు, పెద్దలకు ఎంఐఎం కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం, ఏరాజకీయ



పార్టీతో పొత్తు పెట్టుకోకుండా, ఎక్కువ స్థానాల్లో పోటీ చేయబోతుందని, కోరుట్లలో కనీసం 15స్థానాల్లో గెలిచి తాము సత్తా చాటుతామని సూత్రప్రాయంగా చెప్పారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పనిచేస్తామన్నారు. ఎంఐఎంలో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడంతో పాటు పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని, పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు. ఉమ్మడి జిల్లాలో మెట్ పల్లి, రామగుండం, పెద్దపల్లి, జగిత్యాల, గోదావరి ఖని, సిరిసిల్ల, హుజురాబాద్, కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ ల పరిధిలో తమ అధినేత ఆదేశాల మేరకు విస్తృతంగా ఎంఐఎంలో చేరికలు ఉ ంటాయన్నారు. ఎంఐఎం ముస్లింల పార్టీ కాదని, దళిత, అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక న్యాయమే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి వెళతామన్నారు. పార్లమెంట్ వేదికగా బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ దళిత, పీడితుల పక్షాన పోరాడే నాయకుడన్నారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ కు, కోరుట్ల ఎంఐఎం పట్టణ కమిటీ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు.
ఈకార్యక్రమంలో కోరుట్ల ఎంఐఎం అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, మాజీ కౌన్సిలర్ రేష్మ ఫర్హీన్, కార్యదర్శి వాజిద్,జాయింట్ సెక్రటరీ, ఖలీం,సురేష్,రహీమ్, హాఫీజ్ ఖురేషీ , మెట్ పల్లి అధ్యక్షుడు సదర్ అఖీల్ మెట్ పల్లి, ఇమ్రాన్ పెద్దపల్లి, రజియుద్దీన్ జగిత్యాల,పార్టీలో చేరినవారు ఎస్ఎంసి మాజీ చైర్మన్లు చాంద్ పాషా, నాజీరా నిషాత్, మౌలాన సులేమాన్ ఖాస్మి తో పాటు 250 మంది చేరారు. పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పట్టణ పదో వార్డు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆరేపల్లి కొమురయ్య.

పెద్దపల్లి జూన్ 29 (ప్రజా జ్యోతి)
పెద్దపల్లి మున్సిపల్ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీని ఆదివారం నియమించారు మహాజన సోషలిస్ట్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మంతిని చందు పట్టణ అధ్యక్షుడు పెరిక సాగర్ ఆధ్వర్యంలో నియమించారు పదో వార్డు అధ్యక్షుడిగా ఆరేపల్లి కొమురయ్య ప్రధాన కార్యదర్శి పెరిక కనకరాజు ఉ పాధ్యక్షులు ఇరుగురాళ్ల సమ్మయ్య భానుచందర్ సహాయ కార్యదర్శి పెరిక అరుణ్ కుమార్ కార్యదర్శి పెరిక సంజీవ్ కోశాధికారి ఇరుగురాళ్ల అభిలాష్ సంయుక్త కార్యదర్శి మామిడిపల్లి ప్రవీణ్ కార్యవర్గ సభ్యులు మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు మామిడిపల్లి రాజేశం పెరిక క్రిష్టయ్య ఇరుగురాళ్ల సంపత్ సతీష్ పెరిక తిరుపతి ఆరెపల్లి శంకర్ ఆరెపల్లి పెరిక పెరిక ప్రవీణ్ పెరిక సాది ఆరేపల్లి అనిల్ ఆరెపల్లి సతీష్ భూమేష్



సందీప్ పెరకరాజు పెరిక లింగయ్య పెరిక విజయ్ పెరిక శ్రీకాంత్ మామిడిపల్లి వెంకటేష్ ఆరేపల్లి రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పలువురు పాల్గొన్నారు

## దుర్గం ప్రమీల నగేష్ దంపతుల సేవలు స్ఫూర్తిదాయకం

**కవి, రచయిత స్నేహ సాహితీ గ్రంథాలయ నిర్వాహకులు ఏలేశ్వరం వెంకటేష్**

ఎన్టి పి సి,,(ప్రజా జ్యోతి), జూన్ 29:
సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల- నగేష్ దంపతుల సేవలు స్ఫూర్తిదాయకమని ప్రముఖ కవి రచయిత స్నేహ సాహితీ గ్రంథాలయ నిర్వాహకులు ఏలేశ్వరం వెంకటేశ్ అన్నారు. ఇటీవల దుర్గం ప్రమీల- నగేష్ దంపతులు ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో నూతనంగా ప్రారంభించిన సమతా గ్రంథాలయానికి ఆయన కొన్ని పుస్తకాలను బహుమతిగా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుర్గం ప్రమీల- నగేష్ దంపతులు ప్రజల్లో జ్ఞానాన్ని పెంపొందించే దిశగా వారి ఇంటినే లైబ్రరీకి కేటాయించి స్ఫూర్తివంతమైన ఆదర్శవంతమైన పనిని చేపట్టారన్నారు. నిత్యం బాల బాలికలు గ్రంథాలయానికి వచ్చి చదువుకునే విధంగా ప్రోత్సహిస్తూ, గ్రంథాలయానికి వస్తున్నటువంటి విద్యార్థులకు ప్రతిరోజు ప్రోత్సాహక నగదు బహుమతిని ఇస్తూ వారి ఆలోచన పుస్తక పఠనం వైపు మళ్లించే విధంగా ప్రయత్నం



చేస్తున్నారన్నారు. అందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ స్నేహ సాహితీ గ్రంథాలయం తరపున కొన్ని పుస్తకాలను విరాళంగా వస్తున్నట్లు తెలిపారు. అక్కడి పరిసర ప్రాంతపు యువత విద్యార్థినీ విద్యార్థులు పెద్దలు అందరూ చదువుకునే విధంగా వారు చూడాలని తెలిపారు. అనంతరం దుర్గం నగేష్ మాట్లాడుతూ తమను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ,నేడు సమత గ్రంథాలయానికి పుస్తకాలని బహుకరించిన ఏలేశ్వరం వెంకటేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని భవిష్యత్తులో కూడా ఎల్లప్పుడూ ఇదే విధంగా అండగా ఉ ండాలని ఆకాంక్షించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా ఏంటో చూపించాలి

**బిజెపి పార్టీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెం జనార్దన్ రెడ్డి**

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 29
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి బిజెపి పార్టీ బలం సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి వార్డు సభ్యుల విజయం కొరకు ప్రతి కార్యకర్త కంకణ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని సూచించారు దమ్మని అశోక్ పం జాల సతీష్ ముల్కోజు వెంకటేశ్వర్లు చల్ల చంద్రమౌళి



ఏంటో చూపించాలని బిజెపి పార్టీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెం జనార్దన్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ బదులుగా పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయం కోసం పాటుపడాలని సూచించారు ఈ కార్యక్రమంలో జులై 4 శుక్రవారం రోజున మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి గ్రామాల్లో గల కూసరాజు గుడ్ల నరేష్ కానుగంటి సతీష్ కొట్టే సతీష్ ఉల్లి రమేష్ శంకరాచారి జంగా రాజన్న ఎండి రఫీ కాసగోని నిర్మల సల్వాల బాలకృష్ణ రామగిరి మహేందర్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నామకరణ మహోత్సవంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు

**రెడ్డబోయిన గోపి**

కొనరావుపేట:జూన్.29(ప్రజా జ్యోతి)
మండలం లోని ధర్మారం గ్రామంలో బిజెపి నాయకులు మైలారం వెంకటేశం - సాయి సుధ గార్ల కూతురు నామకరణ మహోత్సవంలో పాల్గొని ఆశీర్వదించిన



భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి డాక్టర్ చిన్నమనేని వికాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ కొనరావుపేట మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ, రేగుల మల్లికార్జున్ డిస్టిక్ కౌన్సిల్ నెంబర్ గోట్టే రామచంద్రం, బిజెపి సీనియర్ నాయకురాలు మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ ఆసరి దేవరాజు బైరగోని సురేష్, జింక వెంకటి బొల్లారం తిరుపతి ,డాక్టర్ మల్లేశం ,సుధగోని సాయి ,చేపూరి అజేయ ,శంకర్,ఏళ్ల రావు, మల్లబోయిని విజయ్,కదర్ల వికాస్,లంబ వేణు, జెలేందర్, మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పదవి విరమణ చేసిన ఉపాధ్యాయునికి సన్మానం.

కరీంనగర్ బ్యూరో,జూన్ 29,
(ప్రజాజ్యోతి) అవిశ్రాంతంగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుడు నారదాసుప్రభాకర్ రావును సహచర ఉ పాధ్యాయుని ఉపాధ్యాయులు మిత్రులు అభిమానులు కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని



కెమిస్ట్రీ భవన్ లో ఆదివారం ఏర్పాటుచేసిన పదవీ విరమణ సన్మాన సభలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం నర్సాపూర్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించి నేడు పదవి విరమణ చేసిన ప్రభాకర్ రావును పెద్ద పెల్లి పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు కిమ్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ తో పాటు ఆయా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికను ప్రధానం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పదవి విరమణ చేసిన మీరు శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడపాలని కోరారు.

## సుల్తానాబాద్ కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరు

సుల్తానాబాద్ జూన్ 29 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కం అదనపు జ్యుడిషయల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ను ప్రభుత్వం మంజూరి చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్యబీ 43, తేదీ: 27.06.2025 ద్వారా సుల్తానాబాద్ కు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తూ ప్రభుత్వ న్యాయ శాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. సుల్తానాబాద్ కు అదనపు కోర్టు మంజూరీ చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు లకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏజీపీ దూడం ఆంజనేయులు, న్యాయవాదులు గూడెపు దివాకర్ రావు, పబ్బతి లక్ష్మీ కాంత రెడ్డి, ఆవుల లక్ష్మీరాజం, మాడూరి ఆంజనేయులు, ఆలూరి శ్రీనివాసరావు, భూసారపు బాల కిషన్ ప్రసాద్, ఆకారపు సరోత్తం రెడ్డి, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్ తో పాటు పలువురు సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# చదువుల తల్లికి ఆర్థిక చేయూత

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆర్థిక భాధలతో డాక్టర్ చదువు మానేసే పరిస్థితిలో ఉన్న శ్రీదివ్య.దంత వైద్య నిపుణురాలు చదువుకు పూర్తి ఆర్థిక సహకారం అందిస్తానని మాట ఇచ్చిన
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.మంత్రి పొంగులేటి కార్యాలయం ఇంచార్జి తుంబురు దయాకర్ రెడ్డి చేతులు మీదుగా 40,000 నగదు అందజేత.ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ నివాసి అయినా పిట్టంపల్లి శ్రీ దివ్య లక్ష్మీ డాక్టర్ కావాలనే లక్ష్యం తో బాగా చదువుకుంది. అనుకున్నట్టుగానే తన లక్ష్య సాధనతో తను కలలు కన్న డాక్టర్ సీటును సంపాదించి హైదరాబాద్, ఘాట్ కేసర్ లోని పనేనియా ఇన్స్టిట్యూట్ అఫ్ డెంటల్ సైన్స్ కాలేజీ లో దంత వైద్య విభాగంలో సీట్ వచ్చింది.దంత వైద్య నిపుణురాలుగా విద్యానభ్యసిస్తున్న శ్రీ దివ్యకు తల్లి ఇటీవలే మరణించింది, తండ్రి రాపిడో నడుపుతూ కూతురిని లాగైనా డాక్టర్ చేయాలనీ కష్టపడుతున్నారు. తనకు ఉన్నా ఒక అన్న, శ్రీ దివ్య ట్యూషన్ చెబుతూ బి డీ ఎస్ సెకండ్ ఇయర్ వరకు కష్ట పడి చదువు చదివించారు. ప్రస్తుతం శ్రీ దివ్య మూడవ సంవత్సరం వైద్య విద్యకు ఖర్చులు బాగా అవటం వలన చదువు మానేసే పరిస్థితి వచ్చింది. ఈ విషయం తెలుసుకొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్ నేనున్నాను అంటూ ముందుకు వచ్చి ఆమె చదువు పూర్తి అయ్యే వరకు తాను బాధ్యత తీసుకుంటాను అంటూ ప్రతీ సంవత్సరం అయ్యే 80,000 వేల రూపాయలను తాను కాలేజీ కి కడతాను అని మాట ఇచ్చారు.చదువు తరువాత ఉండే ఇంటర్న్షిప్ కోసం అయ్యే ఖర్చు కూడా తానే బరిస్తాను అని చెప్పారు. చెప్పటమే కాకుండా ఆదివారం శ్రీ దివ్య కు తక్షణ సహాయం గా 40,000 వేల రూపాయలు నగదును మంత్రి పొంగులేటి క్యాంపు ఇంచార్జి తుంబురు దయాకర్ రెడ్డి చేతులు మీదుగా ఆమెకు అందజేశారు. అర్ధంతరంగా చదువు మానేసే వైద్య విద్యార్థికి ఆర్థిక భరోసా కల్పించిన భూక్యా సురేష్ నాయక్ ను కాంగ్రెస్ నాయకులు మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు అభినందించారు.ఖమ్మం జిల్లాలో ఎవరికి ఏ సమస్య వచ్చిన నేనున్నాను అంటూ సహాయం అందించే గుణం ఉన్నా సురేష్ నాయక్ కు పలువురు అభినందనలు తెలుపుతూన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న రెడ్డి,నాగయ్య,అబ్దుల్, కృష్ణ, వెంకటేష్,వెంకటరమణ




చారి, పి ర్ టీ యూ తెలంగాణ ఖమ్మం, భద్రాద్రి డిస్ట్రిక్ట్,ఇంచార్జి లు కొమ్మినేని.అనిల్ కుమార్,జావేద్,
చేతన ఫౌండేషన్ ముత్తినేని. సురేష్, సంగయ్య, శేషి నవీన్ మరియు మెఫీ మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.ఖ

# మావోయిస్టులను అంతం చేస్తామనడం సరికాదు

ఇల్లందు, జూన్ 29, ప్రజాజ్యోతి:
2026 మార్చిలోపు దేశం నుంచి మావోయిస్టులను అంతం చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడడం సరికాదని, అదే సమయంలోపు దేశంలో పేదరికాన్ని నిర్మూలించడం, విద్య, వైద్యాన్ని మెరుగుపరచాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక 24 ఏరియాలోని కమ్యూనిటీ హాల్లో జరిగిన సిపిఐ ఇల్లందు పట్టణ 18వ మహాసభల్లో ఆయన మాట్లాడారు. 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఎర్రజెండా నిలిచిందన్నారు. దేశ సంపదను బిజెపి ప్రభుత్వం అంబానీ, అదానీలకు దోచి పెట్టేందుకు తీవ్రంగా కృషి చేస్తుందని ఆరోపించారు. బిజెపి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ప్రధానంగా కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించడం ఏమిటని ప్రశ్నించారు. కంగార్ ఆపరేషన్ పేరుతో ఎంతోమందిని హతమార్చడం జరిగిందని ఆరోపించారు. మావోయిస్టులతో తాము చర్చలు జరపమని, చంపుతామనడం బిజెపికే సాధ్యమన్నారు. ముఖ్యంగా దేశంలో రాజ్యాంగ స్వరూపాన్ని మార్చాలని కుట్రలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని, నిత్యవసర సరుకుల ధరలను ప్రతి ఒక్క సామాన్యుడికి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది అమరుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో తాగునీటి సమస్య, విద్య, వైద్యం మరింత మెరుగుపడాలని కోరారు. దేశంలో సిపిఐ పార్టీకి ఎంతో చరిత్ర ఉందని, సిపిఐ పార్టీ ఆవిర్భవించిన తర్వాతనే బ్రిటిష్ విధానాలపై పోరాటం చేయడం జరిగిందన్నారు. దేశంలో రోజురోజుకు పెద్దరికం పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయని, అవి ముక్కలుగా చీలిపోయాయన్నారు. ప్రజా బాగస్వామ్యం లేకుండా విజయాలు సాధించలేమని, ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సూచించారు. గత బిఆర్ఎస్ పాలనలో అప్రజాస్వామిక హామీలను ప్రకటించడం జరిగిందని, వాడిని అమలు చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. తమ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు స్థానాల్లో నాలుగు స్థానాలను గెలుపొందినట్లు పేర్కొన్నారు. సిపిఐ పార్టీ పోరాటాల ఫలితంగానే చాలావరకు పోడు భూములకు పట్టాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి తో భూములకు రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందులో ఉపాధి అవకాశాలు లేక ఎంతో వెనుకబాటు తనానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లందుపై దృష్టి సారించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. గత ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు నియోజకవర్గానికి సాగు, తాగు మీరు అందించాలని కోరారు. ఇల్లందు ఏరియాలోని జెకె 5 ఓసి వల్ల భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఇచ్చిన ప్యాకేజీ మాదిరిగానే జెకె పై




ఓ సి పొడిగింపు ప్రాజెక్టును అదేవిధంగా నిర్వాసితులకు ప్యాకేజ్ అందించాలని డిమాండ్ చేశారు. జెకె 5 ఓసి పొడిగింపు ప్రాజెక్టు విషయంలో నిర్వాసితుల పక్షాన పోరాడేనందుకు సిపిఐ, ఏఐటీయుసీ తో పాటు కలసివచ్చే వారిని కలుపుకొని పోయి పోరాటాలు చేస్తామని, నిర్వాసితులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఇల్లందు ఏరియాలో బొగ్గు బావులు అంతరించిపోవడం జరిగిందని, కాచనపల్లి, గుండాల ప్రాంతాలలో బొగ్గు బావులు వెలుగు తీసి ఇల్లందుకు భవిష్యత్తు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ఇల్లందులో పరిశ్రమలు రావాలని, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా సిపిఐ పార్టీ భూమి, కార్మిక హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. సిపిఐ శ్రేణులు నిత్యం ప్రజల్లో ఉండాలని, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులలో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం కృషి చేస్తుందని, అవసరమైతే పాలక ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ కంట్రోల్ కమిటీ సభ్యుడు మిరియాల రంగయ్య, సిపిఐ ఇల్లందు డివిజన్ కార్యదర్శి కె. సారయ్య, సిపిఐ జిల్లా నాయకులు దేవరకొండ శంకర్, ఏఐటియుసి ఇల్లందు బ్రాంచ్ సెక్రటరీ యండి. నజీర్ అహ్మద్, సిపిఐ సీనియర్ నాయకులు బంధం నాగయ్య, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, నాయకులు దాసరి రాజారాం, కుమ్మరి రవీందర్, చాట్ల గణపతి, బొప్పిశెట్టి సత్యనారాయణ, ఆకుల రాము, సదానందం, బొల్లి కొమురయ్య, వలి, కమటం చంద్రకళ, వల్లాల రాజమొగిలి, సుందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మసీదు కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే.

సత్తుపల్లి జూన్29(ప్రజా జ్యోతి).

సత్తుపల్లి పట్టణంలో స్థానిక జామియా మసీదు కమిటీ వారి ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసినటువంటి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినటువంటి మసీదు కమిటీ అధ్యక్షకార్యదర్శులు షేక్ నాయబ్ రసూల్,కమల్ పాషా,కమిటీ పెద్దలకు, ముందుకు వచ్చినటువంటి పట్టణ డాక్టర్లకు అభినందనలు తెలిపారు .ఎల్లుండి డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ లు అందరికీ ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో డాక్టర్లందరూ తమ యొక్క వృత్తి పట్ల ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, వారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని వారిని చులకనగా చూడవద్దని తెలియజేశారు. శివరానికి వచ్చిన పేషెంట్లు ఆమె స్వయంగా పరిశీలించి మందులు వ్రాసి ఇచ్చారు. ప్రజలందరూ తమ యొక్క ఆరోగ్యం పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని,మారుతున్న ఆహారపు అలవాట్ల వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, స్వీయ ఆరోగ్య జాగ్రత్తలు పాటించడంతోపాటు డాక్టర్ల సహకారం తీసుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని తెలియజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో మరింత మంది డాక్టర్లు రావాల్సిన అవసరం ఉందని, గతంలో ఇలాంటి పరిస్థితి లేదని దీనికి ప్రధాన కారణం ప్రజల యొక్క జీవన విధానంలో మార్పులు రావడమేనని అన్నారు ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు సేవ చేస్తున్నటువంటి జామే మసీదు కమిటీ వారిని మరియు పెద్ద మనసుతో ముందుకు వచ్చినటువంటి డాక్టర్ అశోక్ కుమార్,డాక్టర్ లక్ష్మణ్ సాయి,డాక్టర్ మౌలాలీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు,గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మసీదు కమిటీ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జ్ఞానసమాజ నిర్మాణంకు ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ యాజమాన్యం కృషికి అభినందనలు..

## సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్..

తల్లాడ(ఏన్కూర్), జూన్ 29 (ప్రజా జ్యోతి న్యూస్):
తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిని అజ్మీర నేత్రిక ని సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్, కొత్తగూడెం డివైఎస్ఓ పరంధామిరెడ్డి, అమృత హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బాబురావు అభినందించారు. వాటర్ స్పోర్ట్స్ స్కూల్ బోయినపల్లి లో రెండవ విడత ఫలితాలలో లో సీటు సాధించిన మాలోత్ లోకేష్..
తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కొరకు నిర్వహించిన బ్యాటరీ టెస్ట్ లో ఏన్కూర్ మండలం, తిమ్మరావుపేట లో గల ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ లో శిక్షణ పొందిన విద్యార్థినిని అజ్మీర నేత్రిక జిల్లా స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనందుకు సుప్రీం స్వేరో, గురుకుల మాజీ సెక్రటరీ డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్, ఐ పి ఎస్ శనివారం నాడు పాల్వంచలో జరిగిన స్వేరోస్ బూట్ క్యాంపు లో విద్యార్థినిని సన్మానించారు. జ్ఞాన సమాజ నిర్మాణం లో తమ వంతు కృషిచేస్తున్న ప్రిన్సిపాల్ దాసరి రమేష్, ఉపాధ్యాయులను అభినందించారు. గత 10 సంవత్సరాలుగా ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ విద్యార్థులు సాధించిన విజయాలను అడిగి తెలుసుకొని భవిష్యత్ లో జాతీయ స్థాయిలో ప్రతిభ చాటేలా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని, జ్ఞాన సమాజాన్ని నిర్మించుటలోతమ వంతు కృషి చేస్తున్నందుకు యాజమాన్యాన్ని అభినందిస్తూ భవిష్యత్ లో జ్ఞాన సమాజాన్ని నిర్మిస్తూ, వేలాది మంది విద్యార్థులను విద్యా వంతులుగా తీర్చిదిద్దుతూ, విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీ తో విద్యను బోధించుటకు యాజమాన్యం కి ఎల్లప్పుడూ చేయూతను అందిస్తానని ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం డి వై ఎస్ ఓ



పరంధామిరెడ్డి, అమృత హాస్పిటల్ చైర్మన్ డా. బాబురావు, అరోరా నర్సింగ్ కాలేజీ చైర్మన్ తుళ్లూరి హరిబాబు, స్వేరో రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య, ఐనపనూరి కుమార్, జగదీశ్ విద్యార్థినిని అభినందించారు.ఆదివారం ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ దాసరి రమేష్ మాట్లాడుత గ్రామీణ ప్రాంతంలో గల విద్యార్థులను జ్ఞాన సమాజం వైపు నడిపిస్తూ, విద్యనే ఆయుధంగా చేసుకొని గ్రామీణ ప్రాంత విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రవేశ, పోటీ పరీక్షలలో అత్యుత్తమ శిక్షణ ఇస్తూ ఆసాధారణ ఫలితాలు సాధిస్తూ సుమారు 300 మందికి పైగావిద్యార్థులకు ఉచిత విద్యను అభ్యశించే అవకాశాలను కల్పించి అందరి మన్నలను పొందుతున్నది ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ అని అన్నారు. ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ విద్యార్థులు కేవలం ఈ విద్యా సంవత్సరం నవోదయ లో ఒక సీటు, ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఒక సీటు, స్పోర్ట్స్ స్కూల్స్ లలో 12 సీట్లు, గురుకులాల్లో 28 సీట్లు సాధించారు అని, తమ స్కూల్ నుండి ప్రతి సంవత్సరం సుమారు 50 మంది విద్యార్థులకు భవిష్యత్తు లో ఆర్థిక భారంతో చదువులకు దూరం కాకుండా ఉచితంగా నాణ్యమైన విద్యను చదివే విధంగా విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తుంది అని, తిమ్మరావుపేట లోగల సంక్షేమ హాస్టల్స్ సహకారంతో దూర ప్రాంతాల నుండి స్కూల్ కి వచ్చే బాలురకు ఉచిత హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నామని ప్రిన్సిపాల్ రమేష్ అన్నారు.

# సిపిఐ పట్టణ కార్యదర్శిగా భాస శ్రీనివాస్

ఇల్లందు, జూన్ 29, ప్రజాజ్యోతి:
సిపిఐ ఇల్లందు పట్టణ కార్యదర్శిగా ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భాస శ్రీనివాస్ ను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక 24 ఏరియాలోని కమ్యూనిటీ హాల్ లో జరిగిన సిపిఐ 18వ పట్టణ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభల్లో పట్టణ కార్యదర్శిగా బాస శ్రీనివాస్ ను ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సిపిఐ పట్టణ కార్యదర్శి భాస శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారో వారికి సిపిఐ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.



# గంటే భాస్కర్ రావును సన్మానించిన కాంగ్రెస్ నేత తుమ్మలపల్లి రమేష్..

తల్లాడ, జూన్ 29 ( ప్రజా జ్యోతి న్యూస్):
తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన గంటే భాస్కర్ ను



కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ సన్మానించారు. ఆదివారం ఖమ్మం లోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో పదవి విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని భాస్కర్ రావు దంపతులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించి తల్లాడ మండలంలో ప్రజలందరితో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించారని, పదవి విరమణ అనంతరం ఆయన శేష జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

# రామ్మోహన్ రెడ్డిని పరామర్శించిన తుమ్మల యుగంధర్.

సత్తుపల్లి జూన్29(ప్రజా జ్యోతి).

మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గొర్లమారి రామ్మోహన్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి



గురై, ఖమ్మంలోని ప్రైవేటు హాస్పిటల్ లో వైద్యం చేపించు కుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ రామ్మోహన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని, ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలియజేశారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,కొప్పుల నరేందర్ రెడ్డి ఉన్నారు.

# తేహాన్స్ శౌర్యను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య..

తల్లాడ, జూన్ 29 (ప్రజా జ్యోతి న్యూస్):
తల్లాడ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు జివిఆర్, నాగమణి దంపతుల మనవడు శశిధర్, సింధు దంపతుల కుమారుడు తేహాన్స్ శౌ



ర్య అన్నప్రశన్న వేడుక ఆదివారం లోని గార్ల ఒడ్డు గ్రామంలోని శ్రీ నరసింహ స్వామి దేవాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. ఈ సందర్భంగా జివిఆర్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడెం వీర మోహన్ రెడ్డి , కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లాడ మండలంలో దేవరపల్లి పట్టాభిరామ్ సుడిగాలి పర్యటన..

తల్లాడ, జూన్ 29 (ప్రజా జ్యోతి న్యూస్):
బీఆర్ఎస్ పార్టీ నేత, డిపి ఆర్ ట్రస్ట్ చైర్మన్ దేవరపల్లి పట్టాభిరామ్ ఆదివారం తల్లాడ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు వీరమోహన్ రెడ్డిని స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారితో కలిసి అన్నారుగూడెం గ్రామంలో తోట వారి ఓనీల అలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.
ఎన్కూర్ మండలం గార్లోడ్డు గ్రామంలో లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో పార్టీ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు మనవడి అన్నప్రసన్న వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాస రావు, మండల పార్టీ కార్యదర్శి దుగ్గి దేవర వెంకట్ లాల్, మండల యూత్ అధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా సంగసాని శ్రీను, కోటిరెడ్డి, వజ్రాల రామీ రెడ్డి, చిన్నబ్బాయి, దేవరపల్లి కృష్ణ చైతన్య కళ్యాణ్ కిషోర్, వేము కృష్ణ పాల్గొన్నారు.



# వైద్య విద్యార్థుల జీతం 15 శాతం పెంపు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ఉద్యోగులకు భారీ ఆర్థిక ప్రయోజనం దక్కనుంది. ఇన్నాళ్లు తమ వేతనాల పెంపు కోసం ఆందోళన చేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం అందించిన తీపి కబురు ఇది.వైద్య విద్య చదువుతూనే వైద్యులుగా పని చేస్తున్న మెడికోలకు తెలంగాణ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించింది. మెడికోలకు భారీగా స్టైఫండ్ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 15 శాతం పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. మెడికల్, డెంటల్ స్టూడెంట్స్‌తో పాటు, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనం కూడా ప్రభుత్వం పెంచేసింది. స్టైఫండ్ పెంచుతూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది.ఈ పెంపుతో వైద్యారోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుదీర్ఘ కాలంగా తమ స్టైఫండ్, గౌరవ వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తుండగా ఇప్పుడు ప్రభుత్వం కరుణించింది. 15 శాతం పెంపుతో మెడికోలు, పీజీ డాక్టర్లు, సూపర్ స్పెషాలిటీ స్టూడెంట్లు, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లకు ఊరట లభించింది. ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వాని కృతజ్ఞతలు చెబుతున్నారు.

## పూరీలో భారీ తొక్కిసలాట..

మొదటిపేజీ తరువాయి..

వెంటనే పూరి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వారు చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన శ్రీ గుండిచా ఆలయం ముందు శారదాబలి సమీపంలో జరిగింది. ఆ సమయంలో రథంపై కూర్చున్న జగన్నాథుడిని దర్శనం చేసుకోవడానికి భారీ జనసమూహం గుమిగూడింది. దర్శన సమయంలో జనసమూహాన్ని నియంత్రించడం కష్టమైంది. భక్తులు తోసుకోవడంతో ఈ తొక్కిసలాట జరిగింది. ముగ్గురు వ్యక్తులు జనసమూహంలో చిక్కుకుని అక్కడికక్కడే మరణించారు. మృతులందరూ ఖుర్దా జిల్లాకు



చెందినవారిగా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ప్రభాతి దాస్, బసంతి సాహు, ఒక పురుషుడు 70 ఏళ్ల ప్రేమకాంత్ మహంతి ఉన్నారు.గాయపడిన వారిని వెంటనే 108 అంబులెన్స్ ద్వారా జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యుల బృందం వారికి నిరంతరం చికిత్స అందిస్తోంది. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. పూరీ జగన్నాథ రథయాత్ర దేశంలోని అతిపెద్ద మతపరమైన యాత్రలలో ఒకటి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్రల దర్శనం కోసం పూరీకి చేరుకుంటారు. రథయాత్ర సమయంలో శ్రీమందిర్ నుండి బయటకు తీసుకువచ్చి శ్రీ గుండిచా ఆలయానికి తీసుకువెళతారు. అక్కడ ఆయన కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుంటారు. ఈ ఊరేగింపు సమయంలోనే తొక్కిసలాట జరిగింది.

## ఉత్తరాఖండ్‌లో కుండపోత

మొదటిపేజీ తరువాయి..

నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.ముందుజాగ్రత్త చర్యగా చార్‌ధామ్ యాత్రను నిలిపివేస్తున్నట్లు గర్వాల్ డివిజన్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే మీడియాకు తెలిపారు. హరిద్వార్, రుషికేశ్, శ్రీనగర్, రుద్రప్రయాగ్, సోన్‌ప్రయాగ్, వికాస్‌నగర్ వంటి కీలక ప్రాంతాల్లో యాత్రికులను సురక్షిత ప్రాంతాల్లో ఆపివేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పరిస్థితులు చక్కబడే వరకు యాత్రికులు ఎక్కడివారు అక్కడే ఉండాలని ఆయన సూచించారు.వర్షాల



కారణంగా పలు ప్రధాన రహదారులు మూతపడ్డాయి. చమోలీ జిల్లాలోని నందప్రయాగ్ భానర్పానీ వద్ద కొండచరియలు విరిగిపడటంతో బద్రీనాథ్ జాతీయ రహదారిని మూసివేసినట్లు జిల్లా పోలీసులు ప్రకటించారు. యాత్రికులు, స్థానికుల భద్రతకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ భరోసా ఇచ్చారు. ఈ పరిణామాలపై స్పందించిన ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## జొన్న బిస్కెట్లు లండన్ వరకు ఎగుమతి

మొదటిపేజీ తరువాయి..

భద్రాచలంలోని ఆదివాసి మహిళలు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరిట బిస్కెట్లు తయారు చేస్తున్నారని.. అవి హైదరాబాద్ నుంచి లండన్‌కు కూడా ఎగుమతి అవుతున్నాయని వెల్లడించారు. అంతేకాకుండా ఈ మహిళలే మూడు నెలల్లో 40,000 శానిటరీ నాప్కిన్లను తయారు చేసి విక్రయించిన విషయాన్ని మోదీ గుర్తు చేశారు. భారత జనాభాలో 64 శాతం కన్నా ఎక్కువ మంది దాదాపు 95 కోట్లమంది ఏదో ఒక సామాజిక రక్షణ పథకంతో లబ్ధి పొందుతున్నట్లు అంతర్జాతీయ కార్మికసంస్థ తెలిపిందని ప్రధాని మోదీ వివరించారు. 2015లో సామాజిక రక్షణ ఫలాలు కేవలం 25 కోట్ల మందికి అందేవని గుర్తుచేశారు. శాశ్వత అంధత్వానికి దారితీసే ట్రాకోమా వ్యాధి నుంచి భారత్ పూర్తిగా విముక్తి పొందినట్లు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ-%ఔనూ% నిర్ధరించిందని 123వ మన్‌కీబాత్ ఎపిసోడ్‌లో మోదీ తెలిపారు.చాలాకాలం తర్వాత అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైందన్న ప్రధాని మోదీ, యాత్రికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తవడాన్ని మన్‌కీ బాత్‌లో ప్రస్తావించిన ప్రధాని, ఎమర్జెన్సీపై పోరాడిన బాబూ జగ్జీవన్ రామ్ వంటి వారిని మనం స్మరించుకోవాలనీ అది రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి మనల్ని ప్రేరేపిస్తుందన్నారు. భారతదేశ సామాజిక పురోగతి, ఆరోగ్య రంగంలో విజయాలు, మహిళా సాధికారతతో పాటు చారిత్రక మైలురాళ్ల గురించి ప్రస్తావించారు. ఇటీవల అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన విషయాలను, స్ఫూర్తిదాయకమైన స్థానిక అంశాలు, దేశవ్యాప్తంగా జరుగుతున్న మార్పులను ప్రధాని మోదీ పేర్కొన్నారు.భారతదేశంలో సామాజిక సంక్షేమం పెరిగిందని హైలైట్ చేశారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ: "అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రకారం దేశ జనాభాలో 64 శాతానికి పైగా, అంటే దాదాపు 95 కోట్ల మంది ఏదో ఒక సామాజిక భద్రతా పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు.

# అసత్య ఆరోపణలు మానుకో..

**-మా అక్క పేరా భూమి ఉంటే చూపించు**
**-మా నాయకులు అవినీతి చేస్తే నిరూపించు**
**-క్రిటికల్ కేర్ యూనిట్కు ఎమ్మెల్యే మరో రెండు ఎకరాలు ఇప్పించాలి**
**-నా రాజకీయ జీవితం లో అవినీతి చేయలేదు**
**-జడ్చర్ల లో ప్రెస్ మీట్ లో మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి**

జడ్చర్ల, జూన్ 29 (ప్రజా జ్యోతి): జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సూచించారు. తమ మీద బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని, బాధ్యత గల వ్యక్తులు తప్పుడు ఆరోపణలు చేయొద్దన్నారు. జడ్చర్ల రాజకీయాల్లో కుటుంబ సభ్యులను లాగడం ఎప్పుడు లేదన్నారు. జడ్చర్ల లోని ప్రేమ్ రంగా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్న జడ్చర్ల లో జరిగిన లైన్స్ క్లబ్ సమావేశంలో ఎమ్మెల్యే తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మా అక్క మీద రెండు ఎకరాల భూమి



ఎక్కడుందో నిరూపిస్తే ఇచ్చేస్తామన్నారు. వంద పడకల హాస్పిటల్ నిర్మాణం కోసం రెండు ఎకరాలు కొని నిర్మాణం చేస్తే మా మీద ఆరోపణలు చేయడమేంటన్నారు. ఎమ్మెల్యే గారు పక్కనే ఉన్న మరో రెండు ఎకరాలు కూడా హాస్పిటల్ కి ఇప్పించాలన్నారు. జడ్చర్ల నియోజకవర్గం లో చాలా చోట్ల అసైన్మెంట్ ల్యాండ్ తీసుకొని వారికి డబ్బులు ఇచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. ఎమ్మెల్యే సొంత గ్రామం లో కూడా ఇదే విధంగా చేశామని తెలిపారు. హాస్పిటల్ రోడ్డు నిర్మాణం కోసం అయ్యే ఖర్చు భరిస్తానని తెలిపారు. పాత బజారు కి భారీ వాహనాలు వెళ్లాడానికి ఎటువంటి ఇబ్బంది లేదని..అంబేద్కర్ చౌరస్తా వద్ద డివైడర్ ఓపెన్ ఉంటుందని తెలిపారు. స్లో అయ్యి రైట్ తీసుకొని వెళ్లొచ్చన్నారు. ఎర్రగుట్ట లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్దిదారులకు దక్కాలన్నారు. అర్హులైన వారికి కేటాయించి మిగతా వారిని ఖాళీ చేయిస్తే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఎన్నికల తరువాత ఇండ్లను కొంతమంది ఆక్రమించుకుంటే మాకేం సంబంధం అన్నారు. అయినా అధికారులు విచారణ చేపట్టి నిజమైన లబ్దిదారులకు ఇండ్లు కేటాయించాలన్నారు. ఉద్దండపూర్ పరిహారం విషయం లో ఎలాంటి అవకతవకలు జరగలేదని...కెసిఆర్ ని ఒప్పించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ముప్పై శాతం పెంచామని గుర్తు చేశారు. మీరు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల పరిహారం ఇప్పించాలని కోరారు. జడ్చర్ల నియోజకవర్గం లో రాసరిక పాలన కొనసాగుతుందని ఓవైపు ఎమ్మెల్యే సోదరుడు మరోవైపు ఆమె తల్లి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎస్కార్ట్ వాహనాల్లో తిరగడం ఎంతవరకు సమంజసమన్నారు. టిఆర్ఎస్ నాయకులపై అవినీతి జరిగి ఉంటే నిరూపించాలని పార్టీ పరంగా తాను చర్యలు తీసుకున్నందుకు సిద్ధంగా ఉన్నానన్నారు.

ప్రెస్ మీట్ లో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడగల్ యాదయ్య బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పిట్టల మురళి రఘుపతి రెడ్డి ప్రనిల్ చందర్ కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి నందకిషోర్ గౌడ్ సతీష్ దేవా జ్యోతి చైతన్య బిఆర్ఎస్ నాయకులు రామ్మోహన్ నరసింహ యాదవ్ శ్రీకాంత్ ఇంతియాజ్ నాగిరెడ్డి మహమూద్ ప్రకాష్ శ్రీనివాస్ యాదవ్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## పాలమూరు పాత్రికేయుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన తప్పదు: మామిడి సోమయ్య

మహబూబ్ నగర్ జూన్ 29 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )
మహబూబ్ నగర్ లో జర్నలిస్టుల ఇండ్లు, ఇండ్ల స్థలాల సమస్య పై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్ నుంచి వచ్చిన ఫెడరేషన్ రాష్ట్ర నాయకుల బృందం పట్టణంలోని టీటీడి కళ్యాణమండపం ఎదురుగా నిర్వహిస్తున్న జర్నలిస్టుల రిలే దీక్షా శిబిరాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుత, జిల్లాలో గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన డబుల్ బెడ్ రూం ఇళ్ళను లబ్ధిదారులకు స్వాధీనపర్చక పోవడం సరైందికాదని అన్నారు. పట్టాలిచ్చిన ఇండ్లను జర్నలిస్టులకు స్వాధీనపర్చకుండా ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం, స్థానిక జిల్లా అధికార యంత్రాంగం వివక్ష చూపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే సమస్యను పరిష్కరించి జర్నలిస్టుల దీక్షలను విరమింప జేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.

**విలేకరి దాసరి నరసింహ సంస్మరణ సభ :** సోమవారం 30వ తేదీన మహబూబ్ నగర్ పట్టణంలోని ఆర్ %డ% బి ఈ




ఈ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల రిలే దీక్షా శిబిరం వద్ద ఉదయం 11గంటలకు జర్నలిస్ట్ దాసరి నరసింహ సంస్మరణ సభ కార్యక్రమాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మహబూబ్ అధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అధ్యక్షుడు వాకిటి అశోక్ తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని, కావున జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ప్రజాసంఘాల ప్రతినిధులు రాజకీయ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా పాలమూరు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చావేదిక ఉంటుందని పేర్కొన్నారు.దీక్ష శిభిరాన్ని సందర్శించిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు వున్నారు. వీరితో పాటుగా జిల్లా అధ్యక్షకార్యదర్శులు వాకిట అశోక్ కుమార్, మొలకల పల్లి గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, ఐఫ్ డబ్ల్యూ జె ఎఫ్ జాతీయ కమిటీ సభ్యులు ఉ మామహేశ్వర రావు,ఎక్ట్రానిక్ బాధ్యులు పసుపుల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం డి రఫీ,అనిల్, రవి కుమార్ లు తదితరులున్నారు.

## రాజ్ గోండ్, బిరుదు గోండ్ ఉద్యోగులకు కోమురం భీమ్ కాలనీవాసుల ఆత్మీయ సన్మానం

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 29, (ప్రజా జ్యోతి):**
ఆదివాసీ హక్కుల పోరాట స మితి



(తుడుం దెబ్బ) మావల మండల కమిటీ, కోమురం భీ మ్ కాలనీ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో రాజ్ గోండ్ ఉద్యో గుల సంఘం, బిరుదు గోండ్ తోటి సేవా సంఘాల నేతలకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. ఆదివారం మావల మం డలం కొమురం భీం కాలనీలో ఆత్మీయ సన్మాన సభ కార్యక్ర మంలో కమిటీ సభ్యులకు పూ ల బొకే, శాలువాతో ఘనంగా సత్కరించి శ్రీ రాజా రావణ ప్ర తి మ బహుకరించారు. ఈ కా ర్యక్రమంలో రాజ్ గోండ్ ఉద్యో గ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధా న కార్యదర్శులు అనక దేవేంద ర్, మేస్రం గంగారాం, జాతీయ కమిటీ సభ్యులు సెడ్మకి గోద్రు, అదిలాబాద్ జిల్లా అద్యక్షులు మేస్రంశేఖర్, కనక రామారా వు, కోవనాగోరావు, నిర్మల్ జి ల్లా అధ్యక్షులు తోడసం గోవర్ధ న్, రాష్ట్ర, జిల్లా, మండల కమి టీ సభ్యులు పాల్గొన్నారు. బిరు దు గోండ్, తోటి సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మర్సకోలా తిరుపతి, తోడసం శ్రీనివాస్, నైత్రం రమేష్, మర్సు కోలా అశోక్, కాత్లే పృథ్విరాజ్, బిరుదు గోండ్ తో టి సంఘం రాష్ట్ర, జిల్లా మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వీరిని కూడా అదేవిధంగా శాలువా, పూల బోకెలతో సత్కరించి రాజా రావణ్ ప్రతిమని బహు కరించి సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉ ద్దేశించి తు డుందెబ్బ రాష్ట్ర కార్యనిర్వా హణ అధ్యక్షులు గోడం గణేశ్, ఈ కార్యక్రమాన్ని ఉ ద్దేశించి మాట్లాడుతూ జాతి సమస్యల కొరకు జల్ జంగల్, జమీన్ సా దన కోరకు సంస్కృతి సాంప్ర దాయాలకొరకు ఆదివాసుల హక్కులకై ప్రతి ఒక్కరూ ముం దుండి పోరాడాలని,పోరాటాల ద్వారానే, హక్కులు దక్కుతా యని, ప్రతి ఒక్కరూ సంఘటి తమై ఐక్యంగా పోరాడాలని పి లుపునిచ్చారు. హక్కులు అం టే 1/70 , పేసాఛట్టం, అడవి హక్కుల చట్టం పోరాటాల ద్వా రానే వచ్చాయని, దానిని కా పాడే బాధ్యత ప్రతి ఒక్కసంఘ బాధ్యులపై ఉ ంటుందని గుర్తు చేశారు. ఆనాడు కొమరం భీ మ్ జల్, జంగల్, జమీన్ కొర కు పోరాడి అసువులు బాసినా ప్రభుత్వాలు ఆదివాసులకు కొ న్ని చట్టాలు నిర్మించాయని, భా రత రాజ్యాంగంలో పొందు పరి చారు కానీ అమలు కావడం లే దని, ఆదివాసి చట్టాల ని భార త రాజ్యాంగంలో పొందు పరి చి ఉన్నా అమలు కావాలంటే ప్రతి ఒక్క సంఘ బాధ్యుడు ఆ దివాసులతో ఆదివాసి ప్రజల తో సమన్వయమై పోరాటాలు చేస్తేనే ఆ చట్టాలు మనకు ద క్కుతాయని, ఆదివాసీలు చ దువులకు ఆమడ దూరంలో ఉన్నారని, ఆదివాసి పిల్లలంద రూ చక్కగా ఉన్నత చదువులు చదువుతేనే రేపటి రోజుమంచి భవిష్యత్తు ఉంటుందని, చదు వు అనేది ఒక పులి పాలు లాం టిదని, ప్రతి ఒక్కరూ చదువు పై దృష్టి పెట్టి ఉన్నత చదువు చదవడానికి సంఘ బాధ్యులు, సంఘ నాయకులు, మేధావు లు, విద్యావంతులు, నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు సహ కరించాలని ఈ సందర్భంగా వి జ్ఞప్తి చేశారు. ఆది వాసులపై జ రుగుతున్న దాడులను పసిగ ట్టి నిర్మాణాత్మక ఉ ద్యమాలు ఉండాలని పిలుపు నిచ్చారు. ఒకవైపు ప్రభుత్వాల దాడి, ఒక వైపు గిరిజనేతరుల దాడి,మన రిజర్వేషన్ దోపిడీ హక్కుల కా ల బంధం జరుగుతున్నా ప్రభు త్వం, అధికారులు చోద్యం చూ స్తున్నారని విమర్శించారు. ప్రతి ఒక్క సంఘ బాధ్యుడు తొమ్మి ది తెగల ఆదివాసి సంఘాల బాధ్యులందరూ కూడా ఐక్య మత్యంతో ఆదివాసులకు రక్ష ణ కవచంగా నిలబడి ఆదివాసి హక్కులను ప్రభుత్వాల మెడ లు వంచైనా సాధిం చుకుందా మని పిలుపు నిచ్చారు. ఈ కా ర్యక్రమంలో వేట్టి మనోజ్, తు డుందెబ్బ జిల్లా ప్రదాన కార్య దర్శి, ఉ యిక సుదర్శన్ పర్ధాన్ సంఘం జిల్లా అ ధ్యక్షుడు గో డం రేణుకా ఆదివాసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు, ఉ యిక ఇంద్ర మహిళా సంఘం ఉ పాధ్యక్షురాలు, ఆత్రం గణప తి డివిజన్ అధ్యక్షులు,వేడ్మ ముకుంద్, మండల అధ్యక్షులు మావల, సోయం లలిత బా యి డివిజన్ మహిళా అధ్యక్షు రాలు, సోయం సుమన్ బా యి, తోడసం ప్రకాష్, పుస్నక రమేష్, పుస్నక నాగోరావు, కుంర గోవింద్ రావు, మేశ్రం తు లసిరాం పటేల్, కుడిమేత జం గు, చిత్రం సోము, ఉయిక చం ద్రకాంత్, తదితరులు పాల్గొ న్నారు.

## జూలై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

**జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిరి ఘనంగా నిర్వహిద్దామని పి లుపు**
**30 ఏళ్ల పోరాటానికి అండగా ఉన్న సమాజంలోని పెద్దలకు, ప్రతినిధులకు సన్మానం**
**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరేల్లి మల్లేష్ మాదిగ**

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 29, (ప్రజా జ్యోతి):
జులై 7 న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం ఘణం గా నిర్వహించాలని జిల్లా అ ధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ పిలుపు నిచ్చారు.అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గడి యార్ గ ర్, ఇంద్ర నగర్, మావల మండ ల కేంద్రంలో జెండా గద్దెల ఏ ర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి జూలై 7 తేదీన 31 సంవత్సరా లు గడు స్తున్నాయని, ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగనేతృత్వం లో 1994 జులై 7 న మాది గ ల హక్కుల కోసం ఉద్భవించి న దండోరా ఉద్యమం, ఎస్సీల వర్గీకరణ సమాజం అందించి న సంఘీభావం మద్దతుతో వి జయాన్ని సాధించడం జరిగిం దని, అదే సందర్భంలో కులం కోసం ఏర్పడ్డ సంఘ మైన ప్ప టికీ సమాజం పట్ల బాధ్యతతో మాన వీయకోణంతో ప్రభు త్వాలతో విరోచి తమైన పోరా టాన్ని కొనసాగించి, ఆరోగ్యశ్రీ , వృద్ధులు, వికలాంగులు, వితం తువులు, పెన్షన్ల పెంపుతో పా టు, 6 కిలోల బియ్యం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను య థావిధిగా కాపాడడం కోసం, మహిళలపై రక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 33 ఫాస్ట్ ట్రాక్ కోర్టు లు ఏర్పాటుకై, ఇలా చెప్పుకుం టూ పోతే సమాజం పట్ల బా ధ్యతతో అనేకమైనటువంటి మానవీయ కోణంతో ఉద్య మాలు చేసిన ఘనత ఎమ్మా ర్పీఎస్ ఉద్యమానికి దక్కిందని అన్నారు. అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ ఉ ద్యమకారులు శ్రేణులు అన్ని మండలాల ఇన్చార్జీలు ఇక ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా గ్రామ గ్రామాన మండలాలలో జిల్లా కేంద్రంతో సహ జూలై 7న ప్రతి మాదిగ వాడల్లో పండగ వాతావరణాన్ని తలపించే వి ధంగా ఏర్పాట్లు ఘనంగా చేసు కో వాల్సిందిగా పిలుపు నిచ్చా రు. మనకు అండగా నిలిచిన అన్ని వర్గాలను సన్మానం చె య్యాలని పిలుపు నిస్తూ, 30 ఏళ్ల పోరాటంలో సమాజానికి అందించిన ఫలితాలను వివ రించాలని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టౌ న్ నాయకులు రాచర్ల శరత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మావల మండల అధ్యక్షులు రోడ్డ గంగ న్న మాదిగ, బొల్లారపు విట్టల్ మాదిగ, కృష్ణపల్లి రాజేశ్వర్ మాదిగ, చిన్నయ మాదిగ, రో డ్డ ప్రదీప్ మాదిగ, తారే రాజే శ్వర్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, నాని మాదిగ తదితరులు పా ల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై నుండి జారిపడి మహిళా మృతి

చిట్యాల ( ప్రజా జ్యోతి ) జూన్ 29
మండల కేంద్రానికి చెందిన చింతకింది రాజమణి (57) ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి జారిపడి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండల కేంద్రానికి చెందిన చింతకింది రాజమణి (57) ఈనెల 27న తన వ్యక్తిగత పనుల నిమిత్తం రేగొండ మండలంలోని కాకర్లపల్లెకు వెళుతుండగా మార్గమధ్యలో చిట్యాల మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చేరుకోగానే ద్విచక్ర వాహనానికి పంది అడ్డు రావడంతో ఆమె కింద పడిపోయింది. దీంతో ఆమె తలకు తీవ్ర గాయాలు కావడంతో గమనించిన చుట్టూ ప్రక్కల వారు ఆమెను చిట్యాల సివిల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగానే ఆమె పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు ఆమెను హన్మకొండ సమీపంలోని ఎస్ఎస్ఆర్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్య అవసర నిమిత్తం ఆదివారం ఉదయం హైద్రాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మృతురాలి కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. మృతురాలికి భర్త రవీందర్ ఉన్నారు.



## భూ తగాదాల్లో ఒకరి హత్య, మరొకరికి సీరియస్

**సిర్గాపూర్ జూన్ 29(ప్రజాజ్యోతి):**



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఖాజాపూర్ గ్రామంలో భూ తగాదాల్లో ఒకరు హత్యకు గురైన ఘటన ఖాజాపూర్ గ్రామ శివారులో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రమేశ్ అతని అన్నదమ్ముల మధ్య భూమి విషయంలో గొడవ జరిగింది. ఈ క్రమంలో గ్రామానికి చెందిన జైపాల్ 30 సం" తన మిత్రుడు రమేశ్ వెంట చేనుకు వెళ్లగా రమేష్ చిన్నాన్న కుమారులైన హన్మంతు, హన్మంతు వర్గీయులు ఇరువురి పై దాడి చేయడంతో జైపాల్ మృతి చెందగా, రమేశ్ కు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడు జైపాల్ కు ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతుడి భార్య కవిత, తల్లి సాయవ్వ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967